అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 8-2-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



డెన్మార్క్ : డిఫెన్స్ బడ్జెట్ కోసం ఒక పబ్లిక్ హాలిడే రద్దుకు వ్యతిరేకంగా జరిగిన కార్మిక ప్రదర్శన

సంపుటి : 8 సంచిక : 354 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

మోడీ-అదానీ బంధమేంటీ..!

వారి సంబంధాలను బయటపెట్టాలి

- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఫోటో ప్రదర్శన
- రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్



న్యూఢిల్లీ: పారిశ్రామికవేత్త అదానీతో మోడీకి ఉన్న సంబంధాలను బయటపెట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. తాను నిర్వహించిన భారత్ జోడో యాత్రలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఒకే ఒక్క వ్యాపారవేత్త పేరు వినిపించిందనీ, అది అదానీదేనని అన్నారు. మోడీ-అదానీ కలిసి ఉన్న ఓ ఫొటోను లోక్‌సభలో ప్రదర్శించటంతో లోక్‌సభ వేడెక్కింది. మంగళవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాహుల్ గాంధీ మాట్లాడుతూ తమిళనాడు, కేరళ నుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు ఎక్కడ చూసినా అదానీ, అదానీ, అదానీ గురించే అడిగారని వివరించారు. "అదానీ ఏ వ్యాపారంలోకి అయినా ప్రవేశిస్తారు. ఆయన ఎన్నడూ విఫలమవరు" అని ప్రజలు తనతో చెప్పారన్నారు. ప్రతి వ్యాపారంలోనూ ఆయన ఏ విధంగా విజయం ...9లో

అదానీపై చర్చంటే భయమెందుకు?

మోడీ సర్కారుకు రాఘవులు ప్రశ్న

వివరాలు 2లో..



మాట్లాడుతున్న రాఘవులు

ఇదేం పద్ధతి

కేంద్రంపై రాష్ట్రాలు గరం గరం

ప్రతిదానిపై పన్నులు వేస్తున్న మోడీ సర్కార్

- రాష్ట్రాలకు ఇచ్చే దగ్గర కఠిన నియంత్రణలంటూ కేరళ, తెలంగాణ, తమిళనాడు ఆర్థికమంత్రుల నిలదీత





కేరళ ఆర్థిక మంత్రి బాలగోపాల్



తెలంగాణమంత్రి హరీశ్‌రావు



తమిళనాడు మంత్రి పలన్వేల్ త్యాగరాజన్

న్యూఢిల్లీ : మార్కెట్ నుంచి రుణాల సేకరణ, పన్నుల్లో కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో మోడీ సర్కార్‌కు, వివిధ రాష్ట్రాలకు మధ్య వివాదం తీవ్రస్థాయికి చేరింది. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకులు..ఇలా అన్నింటిపైనా పన్నులు వేస్తున్న కేంద్రం, రాష్ట్రాలకు ఇచ్చే దగ్గర అనేక ఆటంకాలు కల్పిస్తోందని రాష్ట్రాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అభివృద్ధి కార్యక్రమాల కోసం రుణాలు సేకరించకుండా కేంద్రం అడ్డుపడుతోందని బడ్జెట్ ప్రసంగాల్లో కేరళ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆయా రాష్ట్రాల ఆర్థికమంత్రులు ఆర్‌బీఐకి లేఖలు కూడా రాశారు.

"అభివృద్ధి ప్రాజెక్టుల పనులు ముందుకు కదలాలంటే రాష్ట్రాలు అప్పులు చేయాల్సిన పరిస్థితి. దీనిని దృష్టిలో పెట్టుకొని మరిన్ని రుణాలు సేకరించేలా వెసులుబాటు కల్పించాలని రాష్ట్రాలు కోరుతున్నాయి. ఈ విన్నపాన్ని కేంద్రం పట్టించుకోకపోగా, అనేక అడ్డంకులు సృష్టిస్తోంది. వీటిని ఎదుర్కొంటూ సమస్యల్ని అధిగమిస్తూ కేరళ ముందుకు వెళ్తోంది" అని కేరళ ఆర్థిక మంత్రి బాలగోపాల్ కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతవారం కేరళ బడ్జెట్ సందర్భంగా తన ప్రసంగంలో పై వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రాలకు పెద్దమొత్తంలో నిధులు అందుబాటులో ఉంచరాదన్న విధానాన్ని మోడీ సర్కార్ గతకొన్నేండ్లుగా అనుసరిస్తోంది. అత్యవసరమైతే తప్ప రుణాలు దక్కకూడదనినే విధానంతో అనుమతులు నిరాకరిస్తోంది. దీనిపై ముఖ్యంగా దక్షిణాది నుంచి కేరళ, తమిళనాడు, తెలంగాణ నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. రాష్ట్రాల హక్కుల్ని కాలరాస్తోందని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కల్పిస్తోందని బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు కేంద్రంపై విరుచుకుపడ్డారు. మార్కెట్ రుణాలు రూ.53,970 కోట్లు సేకరించే అవకాశమున్నా, కేంద్రం తీరువల్ల రూ.15వేల కోట్ల రుణాలు రాకుండా పోయాయని ఆయన వాపోయారు.




రాష్ట్రాలకు ఆహార కష్టాలు!



ఆహార సబ్సిడీకి మోడీ సర్కార్ భారీగా కోతలు

- కేటాయింపులు రూ.72వేల కోట్ల నుంచి రూ.59వేల కోట్లకు తగ్గింపు
- రేషన్ బియ్యం, మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కేంద్రాలకు ఆహార పంపిణీపై ప్రభావం
- రాష్ట్రాల సంక్షేమ కార్యక్రమాలపై తీవ్ర ప్రభావం : రాజకీయ విశ్లేషకులు



న్యూఢిల్లీ : రాష్ట్రాలపై కక్ష గట్టిందా? అనేట్టు కేంద్ర బడ్జెట్ 2023-24కు మోడీ సర్కార్ రూపకల్పన చేసింది. ఇందులో పేర్కొన్న గణాంకాలపై రాష్ట్ర ప్రభుత్వాలు పెదవి విరుస్తున్నాయి. సంక్షేమం, అభివృద్ధి, పన్నుల వాటా, అప్పుల సేకరణ..ఇలా ఏ విభాగం తీసుకున్నా..రాష్ట్రాల ప్రయోజనాల్ని దెబ్బతీయటమే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ సాగింది. రాష్ట్రాలు ప్రతి విషయంలో కేంద్రాన్ని వేడుకునేలా, అభ్యర్థించేలా చేయటమే మోడీ సర్కార్ వ్యూహంగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఆహార సబ్సిడీకి భారీగా కోతలు విధించి..తద్వారా రాష్ట్రాలను టార్గెట్ చేసిందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

సవరించిన అంచనాల ప్రకారం 2022-23లో ఆహార సబ్సిడీకి కేటాయింపులు రూ.72,282 కోట్లు. దీనిని మరింత పెంచుతారని ఎవరైనా ఆశిస్తారు. కానీ మోడీ సర్కార్ కొత్త బడ్జెట్‌లో ఆహార సబ్సిడీకి నిధుల్ని రూ.59వేల కోట్లకు తగ్గించింది. దీంతో రేషన్ సరుకుల పంపిణీ, ఇతర సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం ఆహార ఉత్పత్తుల సేకరణ రాష్ట్రాలకు పెను భారంగా మారుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

సేకరణ..పంపిణీ అంతా రాష్ట్రాల వద్దే

మధ్యాహ్న భోజన పథకం, రేషన్ సరుకుల పంపిణీ, అంగన్వాడీ కేంద్రాలకు ఆహార పదార్థాలు..మొదలైన సంక్షేమ కార్యక్రమాల అమలు రాష్ట్రాలపై ఉంది. ఇందుకోసం ప్రతిఏటా 'సెంట్రల్ పూల్' కింద ఆహార ఉత్పత్తుల సేకరణ చేపడుతున్నాయి. రక్తహీనత, పోషకాహార లోపాన్ని ఎదుర్కొనేందుకు కొన్ని వర్గాలకు పోషక విలువలున్న బియ్యం పంపిణీ కూడా రాష్ట్రాల ద్వారానే అమలవుతోంది. వీటి కోసం జాతీయ ఆహార ...2లో

317 జీవో టీచర్లకే బదిలీ అవకాశం

పూర్వ జిల్లా సర్వీసు పరిగణనలోకి

- 12 నుంచి 14 వరకు దరఖాస్తుల స్వీకరణ : మంత్రి సబిత



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బదిలీకి దరఖాస్తు చేయాలంటే ఒక పాఠశాలలో రెండేండ్ల కనీస సర్వీసు ఉన్న ఉపాధ్యాయులే అర్హులని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ నిబంధనను ప్రభుత్వం సడలించింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా 317 జీవో ద్వారా వేరే జిల్లాకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకుంటామని ప్రకటించింది. ముఖ్య మంత్రి కె చంద్రశేఖర్ రావు సూచనల మేరకు ఉపాధ్యాయ బదిలీలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశమివ్వనున్నట్లు విద్యాశాఖ మంత్రి పి సబిత ఇంద్రారెడ్డి వెల్లడించారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో మంగళవారం మంత్రి కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే ప్రారంభమైన ...2లో

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

మార్చి నెలలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు : కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

నవతెలంగాణ-అడిక్ మెట్

రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందించేందుకు రూపొందించిన మిషన్ భగీరథ పథకంలో దాదాపు 16 వేల మంది కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని, వారికి వెంటనే వేతనాలు పెంచాలని కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.60, జీఓ నెం.11 వర్తింపజేయడం లేదని చెప్పింది. మంగళవారం కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద వేలాది మంది మిషన్ భగీరథ కార్మికులతో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాలడుగు భాస్కర్, వంగూరు రాములు (సీఐటీయూ), నరసింహ, బి.చంద్రయ్య, పల్లా దేవేందర్ రెడ్డి (ఏటీటీయూసీ), మద్దెల రవి, జె.బాబురావు (బి.ఆర్ఎస్.కె.వి), కె.సూర్యం, కిరణ్ (ఐ.ఎఫ్.టి.యు) మాట్లాడారు. మెగా కన్‌స్ట్రక్షన్, ఎల్అండ్‌టీ లాంటి బడా సంస్థల కాంట్రాక్టర్లు కార్మికులను శ్రమ ...9లో



జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల హవా

- టాప్ -20 విద్యార్థుల జాబితాలో మనవాళ్లు..

NATIONAL TESTING AGENCY


వివరాలు 9లో..

మే 7 నుంచి ఎంసెట్

11 వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు

- 12 నుంచి 14 వరకు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం
- 20న ఈసెట్ • 26,27 తేదీల్లో ఐసెట్ : మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి
- ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

వివరాలు 2లో..



సీతారామ పూర్తయ్యేనా...?

ఈ ఏడాది పూర్తి చేస్తామని బడ్జెట్‌లో స్పష్టం

- సంవత్సరంలోపే కడతామని శంకుస్థాపన రోజున సీఎం హామీ
- ఏడేండ్లవుతున్నా పూర్తవని ఎత్తిపోతల పథకం
- ఇంకా వందలాది భూనిర్వాసితులకు అందని పరిహారం



(ఫైల్)

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి


సీతారామ ఎత్తిపోతల పథకం శరవేగంగా పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు పైగా సాగునీరందిస్తామని ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రస్తావించింది. అదీ ఈ ఏడాదిలోగానే పూర్తి చేయాలని లక్ష్యంగా పేర్కొంది. ఈ ప్రాజెక్టు ద్వారా కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడంతో పాటు ఎన్నెస్పీలో నీటి లభ్యత ఉండని సమయంలో ఆయకట్టును స్థిరీకరించాలనే ఉద్దేశంతో నిర్మాణం చేపట్టారు. దీన్ని పాలేరు జలశయానికి అనుసంధానం చేస్తామని బడ్జెట్‌లో భాగంగా ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. ఆరేండ్ల కిందట రూ.13,263 కోట్ల అంచనాతో సీతారామ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు రూ.8వేల కోట్లు వెచ్చించారు. 60శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా 40 శాతం పనులు మిగిలివున్నాయి. ఇంకా వందలాది మంది భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. కాళేశ్వరం తరహాలో రీపేమెంట్ పద్ధతిలో 45శాతం ప్రభుత్వ కార్పొరేషన్, 55శాతం బ్యాంకులు చెల్లించేలా ప్రతిపాదించారు.

ఏడేండ్లవుతున్నా ఎదురుచూపే..

2016 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ ప్రాజెక్టుకు టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద శంకుస్థాపన చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నుంచి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ వరకు 243.20 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్ ద్వారా నీరు సరఫరా చేస్తామని ప్రకటించారు. గొలుసుకట్టు చెరువులు ప్రాతిపదికగా ఈ పథకాన్ని చేపట్టారు. గోదావరి ...9లో

ఉన్నత విద్య కోసం విదేశాలకు..

30 లక్షల మందికిపైగా : లోక్‌సభలో కేంద్రం వెల్లడి



వివరాలు 2లో..

నవతెలంగాణ

ఉన్నత విద్య కోసం విదేశాలకు..

- 30 లక్షల మందికిపైగా: లోక్‌సభలో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ : 2017-2022 మధ్యకాలంలో 30లక్షల మందికిపైగా భారతీయులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారని లోక్‌సభలో కేంద్రం వెల్లడించింది. "భారతీయుల విదేశీ పర్యటన ఉద్దేశం ఆధారంగా సేకరించిన సమాచారం ఇది. కేంద్ర హోంశాఖ, విదేశాంగ శాఖ వద్ద కచ్చితమైన వివరాలు లేవు. అయినప్పటికీ మౌఖికంగా వారు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 30 లక్షలమందికిపైగా భారతీయులు విదేశాలకు వెళ్లారు" అని కేంద్ర సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. జేడీ(యూ) ఎంపీ రాజీవ్ రంజన్ సింగ్, మరికొంత మంది ఎంపీలు అడిగిన ప్రశ్నలకు రాతపూర్వక సమాధానమిచ్చారు. "విదేశాల్లో మన విద్యార్థులు ఎంత ఖర్చు చేస్తున్నారన్న వివరాలు కేంద్రం విడుదల చేయాలి. ఉన్నత విద్య కోసం భారతీయులు పెద్ద సంఖ్యలో విదేశాలకు వెళ్తున్నారు. దేశంలో విద్యా బడ్జెట్ కన్నా విదేశాల్లో మన విద్యార్థులు చేస్తున్న ఖర్చు చాలా ఎక్కువ. ఈ డబ్బును కాపాడుకోవటం కోసం దేశంలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సంస్థల్ని తీసుకురావాలి. కేంద్రం ఈ దిశగా ఏమైనా ఆలోచిస్తుందా?" అని రాజీవ్ రంజన్‌సింగ్ ప్రశ్నించారు. అయితే అలాంటి ప్రతిపాదనలేవీ తమ ముందు లేవని సర్కార్ సమాధాన మిచ్చారు.

రాష్ట్రాలకు ఆహార కష్టాలు!

(మొదటిపేజీ తరువాయి)

భద్రతా చట్టం, 2013 కింద రాష్ట్రాలకు సరిపడా నిధుల్ని కేంద్రం కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో వివిధ ఏజెన్సీలు చేపట్టే సేకరణ పద్ధతిని 'వికేంద్రీకృత సేకరణ విధానం' (డీసీపీ)గా పేర్కొంటారు. ఈ డీసీపీ విధానంలో సేకరించే వాటికే కొత్త బడ్జెట్‌లో మోడీ సర్కార్ నిధుల్ని కోతపెట్టింది.

నిధుల రాక అనుమానం!

నిధుల కేటాయింపు తగ్గిపోవటం వల్ల కేంద్రం నుంచి నిధుల రాక అంతంత మాత్రంగా ఉండబోతోంది. అప్పుడు రాష్ట్రాల ఆహార ధాన్యాల సేకరణ దెబ్బతినే ప్రమాదముంది. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) విడుదల చేసిన సమాచారం ప్రకారం, 'డీసీపీ' కేటగిరి కింద 15 రాష్ట్రాలున్నాయి. తెలంగాణ, బీహార్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్నాటక, గుజరాత్..తదితర రాష్ట్రాలున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో బియ్యం సేకరణ లక్ష్యం 434 లక్షల మెట్రిక్ టన్నులు. ఇందులో 43శాతం (189 లక్షల మెట్రిక్ టన్నులు) సేకరణ ఈ 15 రాష్ట్రాల నుంచి (జనవరి 23నాటికి) జరిగింది. ఇలా సేకరించిన ఆహార ఉత్పత్తుల్ని రాష్ట్రాలు రేషన్ సరుకుల పంపిణీ, అంగన్వాడీ కేంద్రాలకు పంపుతాయి. ఇతర సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తాయి. మిగిలిన ఆహార నిల్వల్ని 'సెంట్రల్ పూల్' కింద ఎఫ్‌సీఐ స్వాధీనం చేసుకుంటుంది.

అవసరం చూసి ఇస్తాం : కేంద్రం

రాష్ట్రాల అవసరం మేరకు నిధుల కేటాయింపు పెంచుతామని సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలోని అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. నిధుల కేటాయింపుపై సమీక్ష జరిపి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అవసరం మేరకు నిధుల కేటాయింపు చేపడుతుందని చెప్పారు. డీసీపీ-గోధుమ సేకరణ కేటగిరిలో మొత్తం 8 రాష్ట్రాలున్నాయి. కొత్త బడ్జెట్‌లో నిధుల కోత ప్రభావం మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలపై పడనున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 187 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమ సేకరణ నమోదుకాగా, డీసీపీ రాష్ట్రాల వాటా 75 శాతం (142 లక్షల మెట్రిక్ టన్నులు)గా ఉంది. డీసీపీ కేటగిరిలో ఉన్న రాష్ట్రాలకు ఇచ్చే ఆహార సబ్సిడీలో కేంద్రం కోతలు పెట్టడాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. రేషన్ పంపిణీ, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రభావం పడుతుందని ఇప్పటికే లేఖలు కూడా పంపాయి.

ఢిల్లీ మేయర్ ఎన్నికపై సుప్రీం ముందుకు ఆప్ అధినేత కేజ్రీవాల్

- నేడు ధర్మాసనం విచారణ

న్యూఢిల్లీ. ఢిల్లీ మేయర్ ఎన్నికల వాయిదాల పర్వంపై ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరపనున్నది. ప్రతిపక్ష బీజేపీ సభ్యులు, ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యుల మధ్య సభలో మళ్లీ గందరగోళం చెలరేగడంతో మేయర్, డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకోకుండానే మూడుసార్లు సభ వాయిదా పడింది. మునిసిపల్ హౌస్ సమావేశమైన ప్రతిసారీ బీజేపీ అడ్డుకుంటోంది. గతంలో రెండుసార్లు ఎన్నిక వాయిదా పడి మూడోసారి సభ సమావేశమైనపుడు... లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా నామినేట్ చేసిన 10 మంది ఢిల్లీ కౌన్సిలర్లు ఓటు వేసేందుకు అనుమతించడంతో ఆప్ విరుచుకుపడింది. దీంతో సభా కార్యక్రమాల్లో అంతరాయం తలెత్తింది.

కీలకమైన 18 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులలో ఆరుగురిని కూడా ఎన్నుకోవాల్సి ఉంది. మిగిలిన 12 మందిని జోనల్ ఎలక్షన్స్ ద్వారా ఎన్నుకుంటారు. కాగా, కీలకమైన ఆరుగురు సభ్యుల ఎన్నికలో మూడు సీట్లు ఆప్ గెలుచుకోనుండగా, బీజేపీ రెండు సీట్లు దక్కించుకోనుంది. కీలకమైన ఆరో సీటు విషయంలోనే సభలో గందరగోళం తలెత్తింది. నామినేట్ సభ్యులను ఓటింగ్‌కు అనుమతిస్తే బీజేపీకి ఆ సీటు దక్కే అవకాశం ఉన్నది. ఇది ఆప్‌కు ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ఆప్ నిరసనకు దిగింది.అయితే ఇప్పటికైనా ఢిల్లీ మేయర్ ఎన్నిక సజావుగా జరుగుతుందా..లేదా అని జనంలో చర్చ.

317 జీవో టీచర్లకే బదిలీ అవకాశం

(మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 317 జీవో కింద బదిలీ అయిన ఉపాధ్యాయులు తాజాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులందరికీ సమన్యాయం చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికే వచ్చిన 59 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తిచేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన సవరణ షెడ్యూల్‌ను శ్రీదేవసేన విడుదల చేశారు.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి : ఎస్టీయూటీఎస్

317 జీవో బాధిత ఉపాధ్యాయులకు సర్వీసు పాయింట్లను ఇస్తూ హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఎస్టీయూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి సదానందంగౌడ్, ఎం పర్వత్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి బి భుజంగరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యామంత్రి, అధికారులను ఈ అంశంపై విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. అలాంటి ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయగమని ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అందరికీ బదిలీ అవకాశం కల్పించాలి : పీఆర్టీయూ తెలంగాణ

హైకోర్టు ఆదేశం ప్రకారం 317 జీవో ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులకు పాత స్టేషన్ సీనియార్టీని లెక్కిస్తూ కోర్టుకు పోయిన వారికే కాకుండా అందరికీ బదిలీ అవకాశం కల్పించాలని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం చెన్నయ్య, ఎం అంజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జీరో సర్వీసు కల్పించి 317 ఉపాధ్యాయులకు పాత స్టేషన్ సీనియార్టీ లెక్కించే విధంగా నిబంధనలు రూపొందించాలని గతంలో ప్రాతినిధ్యం చేసినా పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బదిలీలు, పదోన్నతులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

దాడి తర్వాత తొలిసారి ఫొటో షేర్ చేసిన సల్మాన్ రష్దీ

న్యూఢిల్లీ : ప్రఖ్యాత నవలా రచయిత సల్మాన్ రష్దీపై ఐదు నెలల క్రితం న్యూయార్క్‌లో ఓ బహిరంగ సభలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఆయన కుడి కన్ను కోల్పోయారు. కాగా, తన ఫొటోను తొలి సారి సోషల్‌మీడియాలో ఆయన పోస్టు చేశారు. ఫొటోతోపాటు 'దాడి జరిగిన తర్వాత ఇలా ఉన్నాను' అంటూ ట్వీట్ చేశారు. ఇక ఈ దాడి తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నేను చాలా అదృష్టవంతుడిని. ప్రాణాలతో బయటపడ్డాను. కానీ ఈ దాడిలో నాకు తగిలిన కత్తిపోట్ల వల్ల చేతివేళ్లలో పట్టు కోల్పోయాను. అంతకుముందులా.. ఇప్పుడు నేను బాగా టైప్ చేయ లేకపోతున్నాను' అని అన్నారు. అతను తాజాగా రాసిన కొత్త నవల 'విక్టరీ సిటీ'. ఇది విజయనగర సామ్రాజ్య నేపథ్యంలో రాసిన నవల. ఇది మంగళ వారం విడుదలైంది.

అదానీ అక్రమాలపై చర్చంటే భయమెందుకు?

మోడీ సర్కారుకు రాఘవులు ప్రశ్న

- కుట్రలు బట్టబయలు కావాల్సిందే
- కేంద్రం దిగొచ్చి జేపీసీ వేయాలి
- న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలి
- కులవ్యవస్థకు మనుధర్మం కారణం కాదా?
- దళితులు, వెనుకబడిన తరగతులను మోసం చేసేలా మోహన్ భగవత్ వ్యాఖ్యలు
- కులవ్యవస్థను నిర్మూలిస్తేనే శ్రమకు గౌరవం
- త్రిపురలో ఈసీ స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్
- మోడీ పాలనలో ఉపాధి హామీ నిర్వీర్యం : విజయరాఘవన్
- ప్రజాస్వామ్యం, లౌకికత్వ రక్షణకు ప్రజాపోరాటం
- త్వరలో పొత్తులపై నిర్ణయం : తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

అదానీ పెట్టుబడులు, షేర్ల పతనానికి సంబంధించిన అక్రమాల గురించి ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయనీ, చర్చ చేపట్టాల్సిందేనంటూ రెండు రోజులుగా పార్లమెంటును స్తంభింపజేశాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. కానీ కేంద్రం మొండిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. చర్చ చేపట్టేందుకు భయమెందుకని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజల సొమ్మును అదానీ సంస్థ కాజేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అదానీపై కుట్ర జరుగుతున్నదనీ, అక్రమాల్లేవంటూ ప్రభుత్వ ప్రతినిధులు చెప్తున్నారని అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా విదేశీ శక్తులు చేస్తున్న కుట్ర అంటూ ఆర్‌ఎస్‌ఎస్ నాయకులంటున్నారని చెప్పారు. అది కుట్రా, కాదా?అన్నది పార్లమెంటులో చర్చించాలన్నారు. ఆ కుట్రలను ప్రభుత్వమే బట్టబయలు చేయాలనీ, కానీ చర్చించకుండా పార్లమెంటును ఎందుకు నిరోధిస్తున్నదనీ ప్రశ్నించారు. అదానీ వ్యవహారంపై ప్రతిపక్షాలు పట్టుబడుతున్నట్టుగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాల్సిందేనని కోరారు. న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో రెండురోజులపాటు జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో రాఘవులుతోపాటు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పాల్గొన్నారు. ముందుగా రాఘవులు మీడియాతో మాట్లాడుతూ అదానీకి రూ.80 వేల కోట్లు ఎల్‌ఐసీ, రూ.25 వేల కోట్లు ఎస్‌బీఐ రుణం ఇచ్చిందన్నారు. అవి మునిగిపోయినా, చెల్లించకపోయినా పర్వాలేదంటూ కేంద్రం భావిస్తున్నదని చెప్పారు. ప్రజల సొమ్ముకు గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై వెంటనే చర్చించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. చర్చకు, విచారణకు, సమాధానానికి కేంద్రం సిద్ధంగా లేకపోవడం అన్యాయం, అప్రజాస్వామికమని విమర్శించారు. కేంద్రం దిగొచ్చి తగు చర్యలు చేపట్టాలని కోరారు. కులవ్యవస్థ, అంటరానితనానికి కారణం పండితులు (పూజారులు) అంటూ ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. శ్రమ గౌరవాన్ని పెంచాలనీ, అది లేకుండా పోతున్నదంటూ ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. దేశంలో కులవ్యవస్థ మూలంగా శ్రమకు గౌరవం లేదని తామూ అంగీకరిస్తామన్నారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలను వక్రీకరించారనీ, కులవ్యవస్థకు కారణం పూజారులు కాదనీ, మేధావులంటూ ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన మరో ప్రతినిధి వ్యాఖ్యానించారనీ వివరించారు. మోహన్ భగవత్, హేడ్గేవార్, గోల్వాల్కర్ వంటి మేధావులు కారణమా?అని ప్రశ్నించారు. కులవ్యవస్థను కాపాడాలని చెప్పే మనుధర్మం రాసిన వారు కారణమా?అని అడిగారు. ఇవన్నీ వదిలేసి కొందరు వ్యక్తులపై నెట్టివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది కుల వ్యవస్థను కాపాడుకోవాలనే పద్ధతి తప్ప మరొకటి కాదన్నారు. దళితులు, ఇతర వెనుకబడిన కులాలను మోసం చేసే ప్రయత్నం ఇందులో ఉందని చెప్పారు. కులవ్యవస్థ పోతేనే శ్రమకు గౌరవం వస్తుందన్నారు. దాన్ని నిర్మూలించకుండా మభ్యపెట్టే మాటలను విరమించుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ నేతలను కోరారు. ఈనెల 16న త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయనీ, అయితే అక్కడ శాంతియుత పరిస్థితుల్లేవని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) కార్యాలయాలు, ఇండ్లు, దుకాణాలు, చేపల చెరువులపై బీజేపీ గూండాలు దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక ఈ దాడులు మరింత ఎక్కువయ్యాయని అన్నారు. స్వేచ్ఛగా ఎన్నికలు జరిపేందుకు ఈసీ చర్యలు చేపట్టాలని కోరారు.

కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం : విజయ రాఘవన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్ విమర్శించారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం పరిరక్షణకు ప్రజాపోరాటాలను నిర్మిస్తామని చెప్పారు. మోడీ పాలనలో సామాన్యుల జీవన స్థితిగతులు దుర్భరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిందనీ, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని వివరించారు. ధరల తగ్గింపునకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. నిరుద్యోగం తీవ్రంగా ఉందన్నారు. ఉద్యోగాల కల్పన కోసం ఎలాంటి చర్యల్లేవని అన్నారు. దేశంలో 23 కోట్ల మంది పేదరికంలో ఉన్నారని వివరించారు. అసమానతలు పెరిగిపోతున్నా యని చెప్పారు. ఉపాధి హామీ పథకానికి గతేడాది కంటే నిధులు తగ్గించిందని అన్నారు. ఎక్కువ నిధులు కేటా యించి ఉపాధి హామీని పటిష్టం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంకోవైపు మతతత్వ విధానాలతో ప్రజలను విభజిస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తున్నదని చెప్పారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

బీజేపీ మతోన్మాద కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్తాం : తమ్మినేని

రాష్ట్ర ప్రభుత్వం రూ.2.90 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. కేటాయింపులు చేస్తున్నా వాటిని పూర్తి స్థాయిలో ఖర్చు చేయకపోవడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, వృత్తిదారులు, పేదల సంక్షేమానికి మరిన్ని నిధులు అవసరమని సూచించారు. అందుకనుగుణంగా బడ్జెట్ తుదిరూపం ఇచ్చేటపుడు మార్చాలని కోరారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాస్తామన్నారు. ఎన్నికలప్పుడే పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కానీ బీఆర్‌ఎస్ నాయకులు సీపీఐ, సీపీఐ(ఎం) తమతోనే ఉంటాయనీ, ఎమ్మెల్యే సీట్లు ఇచ్చేది లేదు, ఒకటి లేదా రెండు ఎమ్మెల్సీలు కేటాయిస్తామంటూ ప్రకటిస్తున్నారని గుర్తు చేశారు. కొందరు మంత్రులు కూడా మాట్లాడుతున్నారని చెప్పారు. ఇది బీఆర్‌ఎస్ అధిష్టానానికి తెలిసే జరుగుతుందని తాము అనుకోవడం లేదన్నారు. గతంలో పొత్తులు ఖరారైనపుడు ఎమ్మెల్యే సీట్లు ఇవ్వని దాఖలాలు ఎప్పుడూ లేదని వివరించారు. త్వరలోనే సీపీఐతో పొత్తులపై చర్చిస్తామన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తామనీ, ఆ పార్టీని ఓడిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్‌తో కలిసి పని చేస్తామన్నారు. అంతమాత్రాన బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉంటుందని ఇప్పుడే చెప్పలేమని అన్నారు. సమస్యల మీద పోరాడతామని చెప్పారు. పొత్తులపై త్వరలోనే నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీ కార్యక్రమాలు జుగుప్సాకరంగా ఉన్నాయని విమర్శించారు. చేరికల కోసం ఓ విభాగం ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఎమ్మెల్యేలు, నాయకులను లొంగదీసు కునేందుకు ఈడీ, సీబీఐని కేంద్రం వాడుకుంటున్నదని అన్నారు. బీజేపీ ఎదుగుదలను రాష్ట్రంలో అడ్డుకుంటామన్నారు. మతోన్మాద కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. మార్చిలో రాష్ట్రస్థాయిలో ప్రతి మండలం, జిల్లాలోని ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణను ప్రకటిస్తామని వివరించారు. బీజేపీ బూచి అని అన్నారు. దేశవ్యాప్తంగా బీఆర్‌ఎస్‌తో కలిసి పోటీ చేస్తారా?అన్న ప్రశ్నకు 'ముందు రాష్ట్రస్థాయిలో చూద్దాం. ఆ తర్వాత దేశం గురించి ఆలోచిద్దాం'అంటూ రాఘవులు ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మే 7 నుంచి ఎంసెట్

- 11 వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు
- 12 నుంచి 14 వరకు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం
- 20న ఈసెట్
- 26,27 తేదీల్లో ఐసెట్ : మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి
- ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్‌తోపాటు వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం విడుదల చేశారు. వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించి మంత్రి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎంసెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో మే ఏడు నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు అదేనెల ఏడు నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తామని వివరించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం విద్యార్థులకు మే 12 నుంచి 14వ తేదీ వరకు పరీక్షలుంటాయని పేర్కొన్నారు. అదేనెల 18న ఎడ్‌సెట్, 20న ఈసెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. మే 25న లాసెట్, 26,27 తేదీల్లో ఐసెట్, 29 నుంచి 31 వరకు పీజీఈసెట్ పరీక్షలుంటాయని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాలతో కూడిన వివరణాత్మక నోటిఫికేషన్ సంబంధిత సెట్ కన్వీనర్లు ప్రకటిస్తారని పేర్కొన్నారు.

ప్రవేశ పరీక్షల తేదీల వివరాలు

పరీక్ష తేదీ	సెట్	విశ్వవిద్యాలయం
మే 7 నుంచి 14 వరకు	ఎంసెట్	జేఎన్టీయూహెచ్
18	ఎడ్‌సెట్	మహాత్మాగాంధీ
20	ఈసెట్	ఉస్మానియా
25	లాసెట్	ఉస్మానియా
26,27	ఐసెట్	కాకతీయ
29 నుంచి 31 వరకు	పీజీఈసెట్	ఉస్మానియా

వామపక్ష అభ్యర్థులను ఎన్నుకోండి

ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించండి

- త్రిపురలో ఎన్నికల బహిరంగ సభల్లో మాణిక్ సర్కార్ పిలుపు



అగర్తలా : త్రిపురలో ప్రజాస్వామ్యాన్నీ, ప్రజానుకూల ప్రభుత్వాన్నీ పునరుద్ధరించేందుకుగానూ వామపక్ష అభ్యర్థులను ఎన్నుకోవాల్సిందిగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రజలను కోరారు. అంబాసా, సుర్మా కమలాపూర్‌లలో జరిగిన ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగించారు. గత ఐదేండ్ల పాలనలో బీజేపీ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఓటమి అనివార్యమని ఆయన వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసపుచ్చడం ద్వారా బీజేపీ గెలుపొందిందన్నారు. ఈ ఐదేండ్లలో బీజేపీ పాలనలో 25 మంది సీపీఐ(ఎం) కార్యకర్తలు, నేతలు హత్యకు గురయ్యారని అన్నారు. బీజేపీ కిరాయి మూకల చేతిలో వందలాది పార్టీ కార్యాలయాలు దగ్ధమయ్యాయన్నారు. భయాందోళనలతో వేలాదిమంది వామపక్ష కార్యకర్తలు ఇండ్లు విడిచి వెళ్ళిపోయారని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు ఓటు వేయడం ద్వారా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలనీ, తద్వారా ప్రజానుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వీలు కల్పించాలని మాణిక్ సర్కార్ కోరారు. రాష్ట్రంలో వామపక్షాలకు, కాంగ్రెస్‌కు మధ్య ఏర్పడిన ఎన్నికల అవగాహన చూసి బీజేపీ భయపడుతోందని అన్నారు. 'ఫాసిస్ట్ పాలకులను గద్దె దింపేందుకు ప్రధాన ప్రతిపక్షాలు అవగాహన కుదుర్చుకోవడంతో బీజేపీ వెన్నులో వణుకు మొదలైందన్నారు.

టర్కీ, సిరియాల్లో ఐదువేలు దాటిన మృతుల సంఖ్య



అంకారా : భూకంప మృతుల సంఖ్య భారీగా పెరుగుతున్నది. గంటగంటకు మృతుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. వరుస భూకంపాల ధాటికి ఇప్పటి వరకు టర్కీ, సిరియాల్లో 5,100 మందికి పైగా మరణించినట్టు అధికారులు తెలిపారు. సోమవారం ఆగేయ టర్కీ, ఉత్తర సిరియాలలో 7.8, 7.6 తీవ్రతతో ప్రకంపనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఏడోరోజుల పాటు జాతీయ సంతాప దినాలను ప్రకటించారు. టర్కీలో భూకంప మతుల సంఖ్య 3,500కు చేరుకుందని టర్కీ ఉపాధ్యక్షుడు ఓక్టే మంగళవారం తెలిపారు. 20,426 మంది గాయాలపాలవగా, 5,700 భవనాలు నేలమట్టమయ్యాయని టర్కీ డిజాస్టర్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏఎఫ్‌ఏడీ) పేర్కొంది. 10 ప్రావిన్స్‌లలో సుమారు 7,800 మందికి పైగా ప్రజలను రక్షించామనీ, గాయపడిన వారితో ఆస్పత్రులు నిండిపోయాయని తెలిపింది. 12 ఏళ్ల పాటు అంతర్యుద్ధంతో అతలాకుతలమైన సిరియాను భూకంపం మరింత వణికిస్తోంది. సిరియాలో అధికారిక లెక్కల ప్రకారం 1,602 మంది మరణించగా, సుమారు 3,500 మంది గాయపడ్డారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) ఎంబిఎన్ఆర్ టెండరు నోటీసు నెం.డిబి/పిపి టు ఇఇ/17/టెండర్/ఆర్&బి/ఎంబిఎన్ఆర్/2022-23, తేది: 06.02.2023 ఆధారంగా నారాయణపేట్ జిల్లాలో తొమ్మిది (09) పనుల కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండరుదారులు https://tender.telanagana.gov.inలో 08.02.2023 నుండి టెండరు షెడ్యూల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణ చివరి తేది: 13.02.2023న మ.3.30గం.ల వరకు. తదుపరి వివరాలను https://tender.telanagana.gov.inలో చూడవచ్చును.
సం/- జిల్లా ఆర్&బి ఆఫీసర్, మహబూబ్‌నగర్
DIPR R.O.No. 3436-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) ఎంబిఎన్ఆర్ టెండరు నోటీసు నెం.డిబి/పిపి టు ఇఇ/17/టెండర్/ఆర్&బి/ఎంబిఎన్ఆర్/2022-23, తేది: 06.02.2023 ఆధారంగా నారాయణ్‌పేట్ జిల్లాలో తొమ్మిది (09) పనుల కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండరుదారులు https://tender.telanagana.gov.inలో 08.02.2023 నుండి టెండరు షెడ్యూల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణ చివరి తేది: 13.02.2023న మ.3.30గం.ల వరకు. తదుపరి వివరాలను https://tender.telanagana.gov.inలో చూడవచ్చును.
సం/- జిల్లా ఆర్&బి ఆఫీసర్, మహబూబ్‌నగర్
DIPR R.O.No.3443-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము-జమ్మికుంట
నెం.వ్య.మా.క./జ/370/2022-23/, బహిరంగ వేలము ప్రకటన తేది:30-01-2023
వ్యవసాయ మార్కెట్ కమిటీ, జమ్మికుంటనందు పాత ఇనుము / ప్లాస్టిక్ విక్రయించుటకు ఆసక్తి గల వారి నుండి టెండరు / బహిరంగా వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు ఆహ్వానించనైనది.
టెండరు షెడ్యూలు జారీ చేయుట : తేది 09.02.2023 రోజు ఉ॥ 11.00 గం॥ల నుండి తేది 15.02.2023 రోజు మ॥ 1.00 గం॥ల వరకు కార్యాలయము పనివేళలో షెడ్యూల్లు అమ్మబడును. టెండరు షెడ్యూలు సమర్పించుట : తేది 09.02.2023 రోజు ఉ॥ 11.00 గం॥ల నుండి తేది 15.02.2023 రోజు మ॥ 1.00 గం॥ల వరకు టెండరు షెడ్యూలు తెరుచుట : తేది 15.02.2023 రోజు మ॥ 3.00 గంటలకు టెండరు షెడ్యూలు ఫారం ధర : రూ.500/- (అక్షరాల అయిదు వందల రూపాయలు మాత్రమే)
పైన తెలిపిన పనులు పూర్తి వివరముల గురించి వ్యవసాయ మార్కెట్ కమిటీ, జమ్మికుంట కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరు. ఆసక్తి గల వారు పై వాటిని ముందుగా చూసుకొని ఆ తరువాత మాత్రమే రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే) సెక్యూరిటీ డిపాజిట్ డి.డి. రూపములో " సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ, ఏఎంసి, జమ్మికుంట" పేరున సమర్పించవలెను. ఏదేని ఒక గుర్తింపు కార్డు మరియు డి.డి. ముందుగా సమర్పించిన వారికి మాత్రమే షెడ్యూల్ ఫారము ఇవ్వబడును. వారు మాత్రమే వేలములో పాల్గొనుటకు అర్హులు. పై వేలంపాటలను ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు లేదా వాయిదా వేయుటకు లేదా మార్పు చేయుటకు లేదా టెండరు / బహిరంగవేలము ప్రక్రియను రద్దు చేయుటకు పూర్తి అధికారము ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, జమ్మికుంటనకు కలదు.
సం/- ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ, జమ్మికుంట.
DIPR R.O.No.12294-PP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ భూ సేకరణ శాఖ
ఫారం-7
(డిక్లరేషన్/రూఢి ప్రకటన)
(భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం -2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ నం. 25(1) అనుసరించి)
కలెక్టర్ ఫైల్ సం.ఇ1/3140/2021 తేది:01-02-2023
ప్రత్యేక ఉప-కలెక్టర్ గారి ఫైల్ నం.బి/31/2021, తేది:28-01-2023
గెజిట్ నెంబర్: 33/2023 తేది:01-02-2023

తెలంగాణ ప్రభుత్వము /జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరచిన సిద్దిపేట జిల్లా, చిన్న కోడూర్ మండలములోని సికింద్లాపూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 8.171/2 గుంటల ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయక సాగర్ రిజర్వాయర్ LMC యొక్క RD3-RM2-LSM14 సబ్ మైనర్ కాలువ నిర్మాణ నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 19(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

కావున సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలములోని సికింద్లాపూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణము ఎ. 8.171/2 గుం.లు గల భూమి ఈ క్రింది అనుబంధములో చూపిన వానిని పైన చూపబడిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూసేకరణ నిమిత్తము ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూలు
గ్రామము: సికింద్లాపూర్ మండలము: చిన్నకోడూర్ జిల్లా: సిద్దిపేట

వరుస సంఖ్య	నోటిఫికేషన్ క్ర.సం	సర్వే నెం.	భూమి రకము	భూమి స్వభావము	సేకరించే విస్తీర్ణం	భూమి పట్టాదారు / తండ్రి / భర్త అనుభవ దారు/ తండ్రి / భర్త ఆసక్తిదారు పేరు మరియు చిరునామా	సరిహద్దులు తూ	ప	ఉ	ద	నిర్మాణాలు (చెట్లు,బోర్లు, బావులు, కట్టడములు మరియు ఇతరములు)
1	1	48	పట్టా	మెట్ట	0.02	కొరాకుల విజయ్ కుమార్ తండ్రి నర్సింహా	35	47, 49	39	93	-
	మొత్తం విస్తీర్ణం :				0.02						
2	2	77	పట్టా	మెట్ట	0.02	బొర్ర తిరుపతి తండ్రి బాలయ్య	93	76	93	78	-
3	3	77	పట్టా	మెట్ట	0.03	[illegible]	93	76	93	78	-
	మొత్తం విస్తీర్ణం :				0.05						
4	4	78	పట్టా	మెట్ట	0.29	ఉడిపిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి నర్సారెడ్డి	93	79	77	93	పైప్ లైన్-1, వేప-10
	మొత్తం విస్తీర్ణం :				0.29						
5	5	79	పట్టా	మెట్ట	0.04	జాలిగాం వెంకటేష్ తండ్రి నర్సయ్య	78	80	76	93	-
6	6	79	పట్టా	మెట్ట	0.00 1/2	పర్సుల భిక్షపతి తండ్రి ముత్తయ్య	78	80	76	93	-
7	7	79	పట్టా	మెట్ట	0.15 1/2	కురుగు ధూది భర్త మహేష్	78	80	76	93	-
8	8	79	పట్టా	మెట్ట	0.08	లొట్టెల పోచయ్య తండ్రి నర్సయ్య	78	80	76	93	-
	మొత్తం విస్తీర్ణం :				0.28						
9	9	80	పట్టా	మెట్ట	0.04	జాలిగాం హరికృష్ణ తండ్రి లక్ష్మణ్	79	81	76	93	-
10	10	80	పట్టా	మెట్ట	0.01	పర్సుల భిక్షపతి తండ్రి ముత్తయ్య	79	81	76	93	-
11	11	80	పట్టా	మెట్ట	0.02	గడప మొండయ్య తండ్రి మల్లయ్య	79	81	76	93	-
	మొత్తం విస్తీర్ణం :				0.07						
12	12	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.20	ఉడిపిరెడ్డి లచ్చవ్వ భర్త జగ్గారెడ్డి	VB	94, 96	48	VB	వేప-20, సీతాఫల్-10
13	13	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.04	కొట్టె లక్ష్మీ భర్త నారాయణరెడ్డి	VB	94, 96	48	VB	-
14	14	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.01 1/4	చింతకింది మల్లయ్య తండ్రి బాలయ్య	VB	94, 96	48	VB	వేప-1
15	14	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.01 1/4	చింతకింది కనకయ్య తండ్రి బాలయ్య	VB	94, 96	48	VB	వేప-1
16	15	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.04 1/4	దాసంపల్లి యాదయ్య తండ్రి మల్లయ్య	VB	94, 96	48	VB	వేప-1
17	16	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.05 1/2	చిలుముల కనకయ్య తండ్రి బాలయ్య	VB	94, 96	48	VB	పైప్ లైన్-1
18	17	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.02	మాతంగి లక్ష్మయ్య తండ్రి బొందయ్య	VB	94, 96	48	VB	పైప్ లైన్-1
19	18	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.01 1/4	(అనుభవదారు) పిట్టె చంద్రయ్య తండ్రి రాజయ్య	VB	94, 96	48	VB	-
20	19	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.05 1/2	మాతంగి తుకారాం తండ్రి మైసయ్య	VB	94, 96	48	VB	-
21	20	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.04 1/2	(అనుభవదారు) సాగ కనకయ్య తండ్రి మల్లయ్య	VB	94, 96	48	VB	-
22	21	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.06	చింతకింద ఎల్లయ్య తండ్రి మైసయ్య	VB	94, 96	48	VB	-
23	22	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.11 3/4	(అనుభవదారు) చింతకింది మైసయ్య తండ్రి రాజయ్య	VB	94, 96	48	VB	-
24	23	93	సీలింగ్ పట్టా	మెట్ట	0.02	(అనుభవదారు) దరిపల్లి లోకేష్ తండ్రి అంజయ్య	VB	94, 96	48	VB	-
	మొత్తం విస్తీర్ణం :				1.29						
25	24	113	పట్టా	మెట్ట	0.05 1/2	పర్సుల లచ్చవ్వ భర్త ఎల్లయ్య	93	115	93	112, 114	-
26	25	113	పట్టా	మెట్ట	0.08 1/4	పర్సుల లచ్చవ్వ భర్త ముత్తయ్య	93	115	93	112, 114	-
27	26	113	పట్టా	మెట్ట	0.10 1/4	పర్సుల భిక్షపతి తండ్రి ముత్తయ్య	93	115	93	112, 114	-
28	27	113	పట్టా	మెట్ట	0.07	జాలిగాం బొందయ్య తండ్రి మొండయ్య	93	115	93	112, 114	-
	మొత్తం విస్తీర్ణం :				0.31						
29	28	115	పట్టా	మెట్ట	0.06 1/4	పర్సుల రాజయ్య తండ్రి ఎల్లయ్య	113	119, 120	93	114, 116	పైప్ లైన్-2
30	29	115	పట్టా	మెట్ట	0.04 1/4	పర్సుల కోటయ్య తండ్రి ఎల్లయ్య	113	119, 120	93	114, 116	-
31	30	115	పట్టా	మెట్ట	0.04 1/4	పర్సుల అశోక్ తండ్రి ఎల్లయ్య	113	119, 120	93	114, 116	-
32	31	115	పట్టా	మెట్ట	0.00 1/4	పర్సుల రాజమల్లు తండ్రి రామయ్య	113	119, 120	93	114, 116	-
	మొత్తం విస్తీర్ణం :				0.15						
33	32	116	పట్టా	మెట్ట	0.03	కస్తూరి బాల్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	106	129, 117	115	130	పైప్ లైన్-1, అల్లనేరేడు-1 వేప-3
	మొత్తం విస్తీర్ణం :				0.03						
34	33	117	పట్టా	మెట్ట	0.22	కస్తూరి అశోక్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి	116, 115	118, 125	119	128, 129	పైప్ లైన్-2, [illegible]-2
35	34	117	పట్టా	మెట్ట	0.08	కస్తూరి సత్తి రెడ్డి తండ్రి రాజి రెడ్డి	116, 115	118, 125	119	128, 129	పైప్ లైన్-1
36	35	117	పట్టా	మెట్ట	0.01 1/2	బి.టి. రోడ్డు	-	-	-	-	-
	మొత్తం విస్తీర్ణం :				0.31 1/2						
37	36	127	పట్టా	మెట్ట	0.01	గుర్రం రాజి రెడ్డి తండ్రి రాం రెడ్డి	128	126	125	133	-
38	36	127	పట్టా	మెట్ట	0.01	గుర్రం యాదగిరి తండ్రి రాం రెడ్డి	128	126	125	133	-
	మొత్తం విస్తీర్ణం :				0.02						
39	37	128	పట్టా	మెట్ట	0.07	గొడుగు కొండయ్య తండ్రి చంద్రయ్య	129	127, 125	125, 117	132, 133	వేప-2
40	38	128	పట్టా	మెట్ట	0.12	గొడుగు ఎల్లవ్వ భర్త ఐలయ్య	129	127, 125	125, 117	132, 133	-
41	39	128	పట్టా	మెట్ట	0.13	ఇట్టిరెడ్డి బాల్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి	129	127, 125	125, 117	132, 133	పైప్ లైన్-1
	మొత్తం విస్తీర్ణం :				0.32						
42	40	132	పట్టా	మెట్ట	1.06	ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి తండ్రి ఓటిరెడ్డి	131	133	128, 129	134, 136	చింత-1, పైప్‌లైన్-2, టేకు-4
	మొత్తం విస్తీర్ణం :				1.06						
43	41	133	పట్టా	మెట్ట	0.08	ఇట్టిరెడ్డి నర్సింహారెడ్డి తండ్రి బాలమల్లారెడ్డి	132, 128	రోడ్డు	126, 127	172, 134	-
44	42	133	పట్టా	మెట్ట	0.03	పల్లపు వెంకవ్వ భర్త కోమయ్య	132, 128	రోడ్డు	126, 127	172, 134	వేప-3
45	43	133	పట్టా	మెట్ట	0.02	పల్లపు అజిత్ కుమార్ (సంరక్షకులు [illegible])	132, 128	రోడ్డు	126, 127	172, 134	-
	మొత్తం విస్తీర్ణం :				0.13						
46	44	136	పట్టా	మెట్ట	0.12	బొమ్మ ఎల్లయ్య తండ్రి మల్లయ్య	137	132	131, 132	135	-
47	45	136	పట్టా		0.08	ఇట్టిరెడ్డి ఓటిరెడ్డి తండ్రి మల్లారెడ్డి	137	132	131, 132	135	పైప్ లైన్-1
	మొత్తం విస్తీర్ణం :				0.20						
48	46	144	పట్టా	మెట్ట	0.04	పోలబోయిన వెంకవ్వ భర్త నర్సయ్య, మర్కంటి కనకవ్వ భర్త అబ్బయ్య	VB	147, 145	145, 143	VB	వేప-2, పైప్‌లైన్-1
	మొత్తం విస్తీర్ణం :				8.17 1/2						

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై ఎలాంటి అభ్యంతరములు రానందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ LMC యొక్క RD3-RM2-LSM14 సబ్ మైనర్ కాలువ నిర్మాణము కొరకు సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలములోని సికింద్లాపూర్ గ్రామ పరిధిలోని ఇట్టి భూసేకరణ వారి వారి కమతాలలో అతి స్వల్ప విస్తీర్ణమునకు పరిమితమైనందున మరియు ఇట్టి కాలువ నిర్మాణము వలన వారి వారి మిగిలిన భూములకు నీటి సరఫరా పెరిగి, జీవనోపాధులు మెరుగు అవుతున్నందు వలన మరియు ఇట్టి భూసేకరణ వలన ఎలాంటి ఇతర కుటుంబాల జీవనోపాధులు గాను, ఆవాసాలు గాని ఎలాంటి ప్రభావితంల కానందున, పునరావాస మరియు పునరుపాధి వర్తించదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడదు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ భూసేకరణ యొక్క ప్రత్యేక ఉప-కలెక్టర్, భూసేకరణ విభాగము-1, సిద్దిపేట గారి కార్యాలయము పనివేళలో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- తహశీల్దార్, చిన్నకోడూర్ మండలము | సం/-ప్రత్యేక ఉప-కలెక్టర్ (భూసేకరణ) కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట | సం/- అదనపు కలెక్టర్ సిద్దిపేట జిల్లా | సం/- జిల్లా కలెక్టర్ సిద్దిపేట

DIPR Ro.No.1202/LA-PP/Advt/Pub/2022-23

పోడు రైతులకు అన్యాయం

- అటవీ హక్కులను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు
- ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



నవతెలంగాణ-ఖానాపూర్

పోడు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని, అటవీ హక్కులను నిర్వీర్యం చేసేందుకు పెద్దఎత్తున కుట్రలు చేస్తున్నాయని ఏఐపీకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నందిరామయ్య అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ ఫారూక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం పోడు భూములను కార్పొరేటర్లకు ధారాదత్తం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. అటవీ హక్కుల చట్టం -2006కు కేంద్రం తెచ్చిన నూతన సవరణ నియమాల వల్ల ఆదివాసుల హక్కులకు సంబంధించిన పీసా తదితర చట్టాలు ఉల్లంఘించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పోరాడిన ఫలితంగా 2006 చట్టం వచ్చిందని, ఈ చట్టాన్ని కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తానని అసెంబ్లీ సాక్షిగా అనేక మార్లు హామీలు ఇచ్చిందన్నారు. కానీ సాటిలైట్ సర్వే పేరుతో గిరిజనులకు అన్యాయం చేయడానికి పూనుకుందని చెప్పారు. హక్కుపత్రాలు ఇస్తామని వాయిదాల మీద వాయిదాలు పెడుతూ పోడు రైతులను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు, ఇతర పేదలందరికీ హక్కు పత్రాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూరి తిరుపతి, ఏఐపీకేఎస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల సత్తన్న, జిల్లా ఉపాధ్యక్షులు మాడవి అంకుష్‌రావు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తపై బాబుమోహన్ దుర్భాషలు

- 'నువ్వెంత నీ బతికెంత అంటూ' ఘాటు వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో ఆడియో హల్‌చల్



నవతెలంగాణ-జోగిపేట

బీజేపీ కార్యకర్తపై మాజీమంత్రి బాబు మోహన్ దుర్భాషలాడిన ఆడియో సోషల్ మీడియాలో మంగళవారం హల్‌చల్ సృష్టిస్తోంది. ఆడియోలో ఉన్నదాని ప్రకారం.. సంగారెడ్డి పట్టణానికి చెందిన బీజేపీ కార్యకర్త వెంకట రమణ.. బాబుమోహన్‌కు ఫోన్ చేసి 'సార్ మీతో ఇకనుంచి కలిసి పనిచేస్తామని తెలిపాడు. దాంతో 'నువ్వెంత నీ బతుకెంత' అంటూ కార్యకర్తపై బాబుమోహన్ విరుచుకుపడ్డాడు. తాను ప్రపంచస్థాయి నాయకుడినని, బాబూమోహన్ డౌన్‌డౌన్ అంటావా అంటూ అతడిపై ధ్వజమెత్తాడు. రికార్డు చేసుకో రా.. పార్టీ ఆఫీస్‌కు పంపించుకో.. అంటూ కామెంట్స్ సైతం చేశారు. మీకు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ అన్నకు క్షమాపణలు కోరుతాను అనగానే బండి సంజయ్ ఎవడ్రా.. నా తమ్ముడంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని గుర్తుపెట్టుకో అంటూ వ్యాఖ్యలు చేశారు. మరోసారి తనకు ఫోన్ చేయొద్దని.. చేస్తే చెప్పుతో కొడతానని హెచ్చరించారు. ఈ ఆడియో రికార్డు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, బాబుమోహన్ ఆడియో వ్యాఖ్యలపై స్థానిక జిల్లా బీజేపీ నాయకులు కొత్త శ్రీనివాస్, జగన్నాథం, పట్టణ బీజేపీ అధ్యక్షుడు సయ్య సాయిలు ఖండించారు. మాజీ జెడ్పీ చైర్మెన్ బాలయ్య వర్గంలో చేరిన వెంకట రమణ సోమవారం రాత్రి బాబూమోహన్‌కు ఉద్దేశపూర్వకంగానే ఫోన్ చేసి రెచ్చగొట్టాడని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసిన కొందరు నాయకులు కుట్రలు పన్ని బాబూమోహన్‌కు వెంకటరమణతో రాత్రిపూట ఫోన్ చేయించారని వారు ఆరోపించారు.

పెంబర్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు వ్యక్తులు, చిన్నారి మృతి



నవతెలంగాణ-జనగామ

వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పెంబర్తి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు, ఒక చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని పెంబర్తి వద్ద జరిగింది. పోలీసులు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి నుంచి గజ్వేల్‌కి వెళుతున్న డీసీఎం జాతీయ రహదారి పెంబర్తి వద్ద పంచర్ అయింది. డీసీఎంను రోడ్డు పక్కకు ఆపి పంచర్ వేస్తుండగా హైదరాబాద్‌కు చెందిన భార్యాభర్తలు దేవేందర్, శ్రావణి, కూతురు చిన్నారి శ్రీనికతో హైవేపై హైదరాబాద్‌కు కారులో వస్తున్నారు. కాగా, వేగంగా వస్తున్న కారు.. డీసీఎంకు పంక్చర్ వేస్తున్న ఇద్దరిని ఢీకొట్టి బోల్తాకొట్టి కొంత దూరంలో పడిపోయింది. ఈ క్రమంలో కారుపై భాగం ఎగిరిపోవడంతో చిన్నారి కారులో నుంచి బయటపడి మృతి చెందింది. అలాగే, డీసీఎం యజమాని రాజశేఖర్, డ్రైవర్ మున్నా అక్కడికక్కడే మృతిచెందారు. ఈ సంఘటనా స్థలాన్ని డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

ఏడుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

నవ తెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఏడుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఇద్దరు అధికారులకు ఇది వరకు ఇచ్చిన పోస్టింగ్‌లను రద్దు చేస్తు కొత్త పోస్టింగ్‌లు ఇచ్చారు. వివారాల్లోకి వెళితే... పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఎస్.రంగారెడ్డికి పీసీఎస్ అండ్ ఎస్ఎస్‌పీగా బాధ్యతలు అప్పగించారు. గ్రేహౌండ్స్ ఏఎస్‌పీ యోగేష్ గౌతమ్‌ను సైబరాబాద్ అడ్మిన్ డీసీపీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఎస్‌పి ఆర్. వెంకటేశ్వర్లుకు సీఐడీలో పోస్టింగ్ ఇచ్చారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న మరో ఎస్పీ రాఘవేంద్రరెడ్డిని రైల్వే పాలనా విభాగం ఎస్పీగా నియమించారు. ఎస్పీ పూజాకు రాష్ట్ర పోలీసు అకాడమిలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఇది వరకు ఇచ్చిన బదిలీ ఉత్తర్వులను రద్దు చేసి తిరిగి ఆమెను వరంగల్ పీటీసీ ప్రిన్సిపల్‌గా నియమించారు. వరంగల్ పీటీసీ ప్రిన్సిపల్‌గా ఎస్పీ సతీష్‌కు ఇచ్చిన పోస్టింగ్‌ను రద్దు చేసి ఆయనను డీజీపీ కార్యాలయంలో లీగల్ ఎస్పీగా నియమించారు. లీగల్ ఎస్పీగా డి.మురళీధర్‌కు ఇది వరకు ఇచ్చిన పోస్టింగ్ ఉత్తర్వులను రద్దు చేసి వరంగల్ డిప్యూటీ కమిషనర్ (క్రైమ్స్)గా నియమించారు.

కమ్యూనిస్టులతో కలిసి సుడిగాలి సృష్టిస్తాం

- ఉమ్మడి జిల్లాలో 10 స్థానాలు బీఆర్ఎస్‌కు పదిలం
- పార్టీకి, కేసీఆర్‌కు విధేయులమై పని చేద్దాం
- వారిని బహిష్కరించడం సబబే..
- వైరా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



నవతెలంగాణ-వైరా

ఖమ్మం జిల్లాలో వ్యక్తుల ఆధారంగా పార్టీలు ఉండవని, పార్టీల వల్లనే నాయకులు ఎదిగి పదవులు అనుభవించారని, అందుకు ఎంతో సహనం, విశ్వసనీయత ఉండాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో, జిల్లాలో గాలి మారిందని కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో బీఆర్ఎస్ సుడిగాలి సృష్టించనున్నదని స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని ఆర్య వైశ్య కళ్యాణ మంటపంలో ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ సమావేశంలో మంత్రి మాట్లాడారు. జిల్లాలో సుదీర్ఘ కాలం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు హెూరా హెూరీగా పోరాడుకున్న చరిత్ర ఉందని, అటువంటి చైతన్యం కలిగిన జిల్లాలో వ్యక్తుల ఆధారంగా రాజకీయాలు నడవవని పరోక్షంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై విమర్శలు గుర్తించారు. ఎంతో మంది రాజకీయ ఉద్దండులు, విద్యావేత్తలు వైరా గడపై నుంచి వచ్చారని, ఇక్కడ రైతాంగం కూడా ఎంతో చైతన్యవంతులని తెలిపారు. రాష్ట్ర సాధనలో మన పాత్ర లేకపోయినా, రాజకీయ పునరేకీకరణ కోసం ఎవరు ఎప్పుడు వచ్చినా పార్టీలో చేర్చుకున్నారని, ఎన్ని కుట్రలు జరిగినా ఎదిరించి రాష్ట్రాన్ని సాధించి నిలబెట్టిన దమ్ము కేసీఆర్‌దేనని అన్నారు. దేశంలో పుట్టిన ప్రాంతీయ పార్టీల్లో సుదీర్ఘ కాలం టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు మాత్రమే ఉన్నాయని అందుకు అవి అనుసరించిన విధానాలు కారణమన్నారు. ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు బీఆర్ఎస్‌కు పదిలమని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెప్పే వచ్చానని, వైరా నియోజక వర్గాన్ని గెలిపించే బాధ్యత తీసుకున్నానని అన్నారు. తన అనుచరులను బహిష్కరించటం, పదవులను వదిలి వేయాలని డిమాండ్ చేస్తున్నారని ఒక పెద్ద మనిషి వాపోతున్నాడని విమర్శించారు. జనవరి 18న ఖమ్మంలో జరిగిన సభలో వైరా నియోజకవర్గానికి రూ.30 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందేనన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. నీవి ధన రాజకీయాలని, కుట్ర రాజకీయాలని, వెన్ను పోటు రాజకీయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా విమర్శించారు. డీసీసీబీ చైర్మెన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ.. వేదికపై ఉన్నవారిలో సగం మంది కాగితాలపై సంతకం చేసి మోసపోయిన వారిమేనన్నారు. సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ కొండ బాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్ రాజు ప్రసంగించారు. సమావేశంలో సూడా చైర్మెన్ బచ్చు రమణ, డీసీఎంఎస్ చైర్మెన్ రాయల శేషగిరిరావు, నియోజక వర్గంలోని జడ్‌పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, దిశా జిల్లా కమిటీ సభ్యులు, మునిసిపల్ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి



టీఏవీఎస్ రాష్ట్ర మహాసభలో 22అంశాలపై తీర్మానాలు

- రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పూసం సచిన్, ఆత్రం తనూష్

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం(టీఏవీఎస్) డిమాండ్ చేసింది. రెండ్రోజులపాటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర రెండో మహాసభ విజయవంతంగా ముగిసింది. వివిధ అంశాలపై మహాసభలో 22 తీర్మానాలను ఆమోదించారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో మంగళవారం మహాసభ తీర్మానాలు, రాష్ట్ర నూతన కమిటీని వెల్లడించారు. గిరిజన యూనివర్సిటీతోపాటు విద్యారంగ సమస్యలు, సంస్కృతి పరిరక్షణ, ఆదివాసీ చట్టాల అమలు, మెరుగైన వైద్య సేవలు, గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, వాటి అమలు కోసం భవిష్యత్తులో చేయాల్సిన పోరాటాలపై తీర్మానాలు చేసినట్టు నాయకులు వివరించారు.

టీఏవీఎస్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం(టీఏవీఎస్) రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పూసం సచిన్, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం తనూష్ (హైదరాబాద్ ఓయూ), ఉపాధ్యక్షులుగా మెస్రం రాజు (తెలుగు యూనివర్సిటీ), కోరెంగ మాలశ్రీ(ఆసిఫాబాద్), బైరి సోమేష్(ఆదిలాబాద్), ఆడ అర్జున్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా తుంరం ఈశ్వర్, కొట్నాక్ పుష్పలత, కుంరం దీపక్, కమిటీ సభ్యులుగా మెస్రం సుమిత్ర, ఆత్రం వనిత(నిర్మల్), భీమిని ఆనంద్, సూదుల శ్రవణ్(భూపాలపల్లి), మడకం సురేష్, దిగిడే ప్రకాష్, మాడపాటి కిరణ్ (ఆసిఫాబాద్), ఉయిక విష్ణు, నల్లి రాజ్‌కుమార్(మంచిర్యాల), జుగ్నాక సంతోష్ తదితర 21 మందితో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.

ఛత్తీస్‌గఢ్ ఆదివాసులపై దాడులు ఆపాలి

- ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఛత్తీస్‌గఢ్ ఆదివాసులపై వైమానిక దాడులను ఉపసంహరించుకుని, హక్కుల సంఘాల నిజనిర్ధారణపై నిర్బంధాన్ని నిలిపివేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తెలంగాణ పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. దేశంలోని ప్రజల మౌలిక హక్కులను కాపాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం పాలన చేయాలని సూచించారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రజల జీవితాలు మారకపోగా దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కొంతమంది పెట్టుబడిదారులు ప్రపంచ కుబేరులతో పోటీపడుతున్నారని.. కానీ సామాన్యులకు న్యాయం జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసమే పరిపాలన చేస్తున్నట్టుగా అదానీ, అంబానీల కోసం స్వతహాగా ఆదివాసులపై యుద్ధాన్ని ప్రకటించిందన్నారు. ఆదివాసుల కాళ్ల కింద ఉన్న కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపదను దోచుకోవడం కోసం సల్వా జూడుం నుంచి ప్రారంభమైన వేట ప్రత్యేకంగా 2023 జనవరి 11న జరిగిన వైమానిక దాడుల వరకు కొనసాగుతూనే ఉందన్నారు. సల్వా జూడుం హత్యాకాండలో లక్ష 50 వేల మంది ఆదివాసులను నిర్వాసితులను చేయడమే కాక.. 644 గ్రామాలను దగ్ధం చేశారని, 50,000 మంది ఆదివాసులను సల్వా జూడుం క్యాంపులలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని వివరించారు. ప్రముఖ గాంధేయవాది హిమాంశు కుమార్ ఈ హత్యాకాండపై సుప్రీం కోర్టులో న్యాయపోరాటానికి సిద్ధమవ్వగా.. పిటిషనదారులు ఐదు లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ ఆదివాసులపై వైమానిక దాడులను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రజాగాయకులు విమలక్క, మానవ హక్కుల సంఘం నాయకులు జీవన్ కుమార్, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, తెలంగాణ ప్రజాఫ్రంట్ కార్యదర్శి కడమంచి రాంబాబు, విరసం నాయకులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం కావాలంటే.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలే..

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతోనే ప్రజల సమస్యలు అధికం
- టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ అనుముల రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- ములుగు

కేంద్రంలో, రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం రావాలంటే ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, అప్పుడే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ అనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో యాత్రకు సూచికగా రాష్ట్రంలో ప్రారంభించిన 'హత్ సే హత్' అభియాన్ యాత్ర రెండో రోజు మంగళవారం ములుగు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అధ్యక్షతన జరిగిన కార్నర్ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ నిర్బంధ విద్య, ఇంటికో ఓ ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పంట రుణమాఫీ.. లాంటి హామీల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. వైఫల్యం చెందిన ప్రభుత్వాన్ని దించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు, ప్రజలు కృషిచేయాలని కోరారు. 2004లో ఏ రకంగా సంక్షేమ రాజ్యాన్ని తీసుకొచ్చి అభివృద్ధి రాష్ట్రంగా ముందుకు తీసుకెళ్లామో, అదే విధంగా 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తే.. రాష్ట్రాన్ని ఒక సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీఇచ్చారు. పంటకు మద్దతు లేక రైతులకు పెట్టుబడి రాని పరిస్థితి ఉందని, ఉద్యోగావకాశాలు లేక నిరుద్యోగులు పెరుగుతున్నారని, మహిళలకు రక్షణ లేదని, గిరిజనులు, ఆదివాసీలకు సముచితమైన స్థానం లేదని, మాదిగలను గుర్తించింది లేదనీ, ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం లేదని విమర్శించారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు జిల్లాను సమ్మక్క సారలమ్మ జిల్లాగా పేరు మారుస్తామని, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, మల్లంపల్లి మండలంగా మార్చి జీవో ఇస్తామని హామీ ఇచ్చారు. సమ్మక్క సారలమ్మ అనుగ్రహంతో ఈ పాదయాత్ర 60 నియోజకవర్గాల్లో కొనసాగుతుందని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెళ్ల కుమారస్వామిని రేవంత్ రెడ్డి పరామర్శించారు. మున్నూరు కాపులు రేవంత్ రెడ్డికి నాగలి బహుకరించి శాలువాతో సత్కరించారు. పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాం నాయక్, వేం నరేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కూచిన రవళి రెడ్డి, పైడాకుల అశోక్, మల్లాడి రాంరెడ్డి, గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, ఎండీ చాంద్ పా, ఆకుతోట చంద్రమౌళి, చింతలపూడి బిక్షపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో మాకు అన్యాయం..

- వడ్డెర వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి విఘ్నేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు వేల కోట్లు మాత్రమే కేటాయించటమనేది ఇంటికో ఈక ఊరికో కోడి అనే చందంగా ఉందని విమర్శిం చారు. రాష్ట్రంలో సుమారు 48 లక్షల వడ్డెర వృత్తిదారుల జనాభా ఉంటే.. దీనికనుగుణంగా నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. వీరంతా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన వారని తెలిపారు. వీరి అభివృద్ధికి దోహదం చేసేవిధంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పట్టణ ప్రాంతాల్లో 'ఉపాధి' విస్తరణ ప్రస్తావనేదీ?

- ఇంటిజాగా ఉన్నవారికి రూ.3.5 లక్షల నిధుల కేటాయింపేది?: వ్యకాస

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం పనుల విస్తరణ కోసం కేంద్రానికి లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం..తన బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయకపోవడం, కనీసం ప్రస్తావించకపోవడం బాధాకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పేర్కొంది. మంగళవారం ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటి స్థలమున్నవారికి రూ.3.5 లక్షల సహాయం అందజేస్తామన్న ప్రభుత్వం దానికి అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణమని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బ్యాంకులిచ్చే అప్పులపైన ఆధారపడి కడతామని చెప్పడం ఆందోళనకరమని తెలిపారు. ఆసరా పింఛన్ల వయస్సు 57 ఏండ్లకు తగ్గించిన ప్రభుత్వం దానికి అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారుల సంఖ్య పది లక్షలకు పెరిగిందని చెబుతున్న సర్కారు దానికి అదనంగా ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం మోసం చేయడమేనని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతంపై దృష్టిసారించకపోవడం అన్యాయమని తెలిపారు.

బహుజన రాజ్యాధికారంలో రాజులం మనమే..

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-వెల్గటూర్

బహుజన రాజ్యాధికారంలో రాజులం మనమే అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. రెండో విడత బహుజన రాజ్యాధికార యాత్రను మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గోవింద్‌పల్లె గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో చాలా మందికి సొంత ఇండ్లు లేవని, కూలి చేసుకుంటూ అద్దె ఇంట్లో బతుకుతున్నారని చెప్పారు. దళితులకు మూడెకరాల భూమి అని మభ్యపెట్టి ప్రభుత్వం గుంట భూమి ఇయ్యకపోగా ఉన్న భూముల్ని లాక్కొని రైతులను కూలీలుగా మార్చిందన్నారు. బహుజనుల్లో అధిక భాగం కూలి చేసుకుని ఒక పూట తింటూ మరొక పూట పస్తులు ఉంటారన్నారు. మన ఓటును డబ్బుకి, మద్యానికి అమ్ముకోకుండా అందరూ ఏకమై మన ఓట్లతో మనమే అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. మన ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుంటే.. మన బతుకులు మాత్రం ఇంకా అధ్వానంగా మారాయన్నారు. మన బతుకులను మనమే మార్చుకోవాలని, మన ఓట్లతో కుర్చీలో మనమే కూర్చోవాలని చెప్పారు.

టోఫెల్ పరీక్షలో మంచి స్కోర్ ఇప్పిస్తామంటూ మోసం

- నలుగురు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

టోఫెల్ పరీక్షలో మంచి స్కోర్ ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రెండు ల్యాప్‌టాప్స్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సీపీ కార్యాలయంలో ఏసీపీ కెవిఎం.ప్రసాద్‌తో కలిసి జాయింట్ సీపీ స్నేహామెహ్రా మంగళవారం వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి చెందిన శ్రవణ్ కుమార్, ఆదిత్య రాయ్‌పూర్ ఎన్ఐటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. వీరికి జీఆర్ఈ, టోఫెల్‌లో మంచి పట్టుంది. జీఆర్ఈ, టోఫెల్ పరీక్షల్లో స్నేహితులకు సహాయం చేస్తుండేవారు. ఈ క్రమంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. మిగతా స్నేహితులు సాయి సంతోష్, కిషోర్, కిరణ్ కుమార్, గుణశేఖర్‌తో కలిసి ఒక గ్రూపుగా ఏర్పడ్డారు. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించటానికి అవసరమైన జీఆర్ఈ, టోఫెల్ పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా చేస్తామంటూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నారు. రూ.20వేలకే మంచి స్కోర్ వచ్చేలా ఇంట్లోనే పరీక్షలు నిర్వహిస్తామంటూ విద్యార్థులకు చెప్పేవారు. డబ్బులు చెల్లించిన వారితో హస్తినాపురంలోని నందు ఇంట్లో పరీక్షలు రాయించేవారు. ఎగ్జామ్ పేపర్స్‌ను రహస్యంగా ఫొటోలు తీసి జవాబులను పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అందజేస్తారు. ఈ వ్యవహారంపై కొందరు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఏసీపీ ప్రసాద్ ఆదేశాలతో సీఐ నవీన్, ఎస్ఐ వెంకటాద్రి విచారణ చేపట్టి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ఆదిత్య, గుణశేఖర్ కోసం గాలిస్తున్నారు.

వర్గీకరణ బిల్లుపై మోడీ మోసం..

- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటమనేది పగటి కల
- 13న జాతీయ రహదారి దిగ్బంధనం
- విలేకర్ల సమావేశంలో మంద కృష్ణమాదిగ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ చేస్తామంటూ నమ్మబలికి..ప్రధాని నరేంద్రమోడీ మోసం చేశారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 13న హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని తెలిపారు. ఆ రోజు ప్రధాని పర్యటనతో సంబంధం లేకుండానే నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. అధికారంలోకొచ్చి తొమ్మిదేండ్లయినా ఈ విషయాన్ని ఇప్పటికీ పార్లమెంట్‌లో ప్రస్తావించకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, దత్తాత్రేయ, కిషన్‌రెడ్డిల సమక్షంలో వర్గీకరణపై మోడీ హామీనిచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు పడుతున్నాయనీ, వర్గీకరణ చట్టబద్ధం కాకపోవటం వల్ల మాదిగ విద్యార్థి, నిరుద్యోగులు నష్టపోతున్నారని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవటం..పండిట్ దీన్‌దయాళ్ స్ఫూర్తికి భిన్నమైందని గుర్తుచేశారు. వర్గీకరణ సమస్యపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలపై రాష్ట్రంలో బీజేపీ దాడులు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టొద్దని హెచ్చరించారు. దాడికి ప్రతి దాడులు తప్పవని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ బీజేపీ పగటి కల కంటోందనీ, దీంతో సోయిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మాదిగ పల్లెల్లోకి బీజేపీ నాయకులను రానీయొద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్‌మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మున్నూరు కాపు సూరి, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ పాల్గొన్నారు.

అడవుల్లో వన్యప్రాణుల సంఖ్య పెంచేందుకు కృషి

- మార్చినాటికి కవ్వాల్, అమ్రాబాద్ పులుల అభయారణ్యాలకు 400 జింకలు
- ఇప్పటికే జూపార్కుల నుంచి 58 శాకాహార జంతువుల తరలింపు
- జీవవైవిధ్యం పెంపునకు అటవీశాఖ కసరత్తు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అడవుల్లో జీవవైవిధ్యాన్ని మరింత పెంచేందుకు వీలుగా పులుల అభయారణ్యాలకు, రక్షిత అటవీ ప్రాంతాలకు శాకాహార జంతువులను తరలించే అంశంపై అటవీశాఖ కసరత్తు చేస్తున్నది. మార్చి నాటికి రాష్ట్రంలోని జూపార్కుల నుంచి కనీసం 400 జింకలను కవ్వాల్, అమ్రాబాద్ పులుల అభయారణ్యాలకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నది. అందులో భాగంగానే ఇటీవల వరంగల్ కాకతీయ జూ పార్క్ నుంచి 20 చుక్కల దుప్పిలు, 13 సాంబార్ జింకలు (ఖనుజు), 6 నెమళ్లను ఏటూరు నాగారం అభయారణ్యానికి, నెహ్రూ జూ పార్కు నుంచి 19 చుక్కల దుప్పిలను అమ్రాబాద్ పులుల టైగర్ రిజర్వుకు తరలించారు. రాష్ట్రంలోని అభయారణ్యాల్లో ఆహార కొరతతో వన్యప్రాణుల



సంపద క్రమంగా తగ్గుతున్నది. దీంతో అడవుల్లో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న అటవీ శాఖ అడవుల్లో వన్యప్రాణుల సంఖ్య పెంచేందుకు చర్యలకు పూనుకున్నది. జూ పార్కుల్లో పెద్ద సంఖ్యలో ఉన్న శాకాహార జంతువులను అటవీ తరలింపునకు పూనుకున్నది. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్‌లలోనిజూ పార్కులు, షామీర్‌పేట, కిన్నెరసాని, హయత్‌నగర్, కరీంనగర్‌లలో జింకల పార్కులున్నాయి. వాటిల్లో పెద్దసంఖ్యలో జింకల సంతతి పెరుగుతున్నది. ఇలా పెరిగిన జంతువులను అటవీ ప్రాంతాలకు తరలించటం ద్వారా మాంసాహార జంతువులకు అవసరమైన వేట జంతువుల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. మార్చి కల్లా దాదాపు 400 జింకలను (చుక్కల దుప్పి, ఖనుజు, కృష్ణ జింక, మనబోతు) నెహ్రూ పార్క్, మహావీర్ హరిణ వనస్థలి నుంచి రాష్ట్రంలో ఉన్న పులుల ఆవాసాలకు తరలించనున్నారు. జంతువులను తరలించే క్రమంలో అడవుల్లోని జంతువులకు అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలను అటవీ శాఖ తీసుకోనున్నది. అందులో భాగంగా ఆయా జంతువులకు టీకాలను వేయనున్నారు.

వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్టు-1972కు లోబడే తరలింపు
అటవీ సంరక్షణ ప్రధాన అధికారి, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆర్.ఎం. డోబ్రియాల్

వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్టు-1972 ప్రకారం అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ అభయారణ్యాలకు శాకాహార జంతువులను తరలించబోతున్నాం. కవ్వాల్, అమ్రాబాద్ పులుల సంరక్షణ కేంద్రాలతో పాటు కిన్నెరసాని, ఏటూరు నాగారం, పాకాల అభయారణ్యాల్లోనూ జంతు సమతుల్యత పెంపునకు ఈ తరలింపు దోహదపడుతుంది. జంతువులను తరలించే ముందు వాటికి ఆరోగ్య పరీక్షలు చేస్తాం. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటాం. అడవుల్లో శాకాహార జంతువులను వదిలే చోట్లను మా శాఖ జాగ్రత్తగా ఎంపికచేస్తోంది. అవసరమైన గడ్డి మైదానాలు, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకుంటున్నది.

సంపాదకీయం


సిసిఐ 'కృష్ణా'ర్పణం

మూసేముందు జిమ్మిక్కులెన్నో! కొన్నింటిని కడుపుమాడ్చి! మరికొన్నింటిని గొంతు నులిమి! ఇంకెన్నింటినో బకాసురుల నోటికందించి! ఇలా ప్రభుత్వ రంగ సంస్థలు ఒకటొకటిగా "కృష్ణా"ర్పణమవుతున్నాయి. మోడీ సింహాసనాధీశుడవడంతో ఊపందుకున్న ప్రక్రియలో తాజాగా బలవబోతున్నది సిసిఐ. ఇప్పటి వరకు పత్తి రైతులకు కాస్తోకూస్తో అండగా ఉన్న భారత పత్తి సంస్థ (సిసిఐ)ను కూడా ఇప్పుడు మూసివేత బాట

> 75ఏండ్ల స్వాతంత్ర దేశంలో ఆర్థిక రంగంలో ఇన్ని జిమిక్కులు బహుశా ఎవరూ చూసి ఉండరు. దేశానికి వెన్నుదన్నుగా నిలిచిన నవరత్నాలను పూర్తిగా నిర్వీర్యం చేసి... డబ్బున్నోళ్ల కబంధహస్తాల్లోకి నెట్టేసి... దేశ ఆర్థిక వ్యవస్థ ధ్వంసరచనకు పూనుకున్నది మోడీ ప్రభుత్వం. తోపుడుబండిపై 'హరేక్‌మాల్' అన్న చందాన ప్రభుత్వ ఆస్తుల్నీ, సంస్థల్నీ ఎంత వీలైతే అంత మేరకు అమ్మేయడమే లక్ష్యంగా పెట్టుకొన్నది.

పట్టించారు. తాజా బడ్జెట్ కేటాయింపులు దానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. పత్తి కొనుగోలుకు ఈ ఏడాది కేవలం లక్షంటే లక్ష రూపాయిలు కేటాయించి చేతులు దులుపుకుంది మోడీ సర్కార్. 'లోగుట్టు పెరుమాళ్ళకెరుక' అన్నట్టు ఈ కేటాయింపులు సిసిఐకి దేనికి సరిపోతాయో ఆర్థిక మంత్రికే తెలియాలి. కేంద్రం ఇచ్చే లక్ష రూపాయిలు వాటి కార్యాలయాల వెలిసి పోయిన బోర్డులకు కొత్త రంగులు వేయడానికి కూడా సరిపోవు అనేది స్పష్టం.

2021-22 బడ్జెట్‌లో రూ.8,331 కోట్లు ఖర్చు చేస్తే... గతేడాది రూ.9,232 కోట్లు... ఈ ఏడాది ఆ కేటాయింపులు పెంచాల్సింది పోయి మొండిచేయి చూపించింది. ఒకప్పుడు తెల్లబంగారంగా విరాజిల్లిన పత్తి నేడు రైతుల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నది. ప్రకృతికి కోపం వచ్చినా, సర్కారు చిన్న చూపు చూసినా నష్టపోయేది రైతులే. దీనికి తోడు బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు ఇలా సవాలక్ష అడ్డంకులను దాటి పంట పండించినా కొనే దిక్కు లేకపోతే.. ఆ రైతు పరిస్థితేంటి? దేశవ్యాప్తంగా 226.65 లక్షల ఎకరాలల్లో పత్తి సాగుచేస్తున్న రైతుల బతుకులేమికావాలి?



సంపన్నవర్గాలకు కొమ్ముకాసే బడ్జెట్ ప్రతిపాదిస్తూ... వేతనజీవులకు ఊరటనిస్తున్నాం అంటూ ఆర్భాటాలు చేయడం కమల దళ ద్వంద్వ నీతిని తెలియజేస్తోంది. పేద రైతులు, కూలీలకు అండగా ఉండే ఉపాధి హామీ నిధుల్లో 33శాతం కోత విధించడం, ఎరువుల సబ్సిడీలో రూ.50 వేల కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.97 వేల కోట్లు, పెట్రోల్ సబ్సిడీలో రూ.6,900 కోట్లు కోత విధించడం ఊరట నివ్వడం ఎలా అవుతుందో వారే చెప్పాలి?

75ఏండ్ల స్వాతంత్ర దేశంలో ఆర్థిక రంగంలో ఇన్ని జిమిక్కులు బహుశా ఎవరూ చూసి ఉండరు. దేశానికి వెన్నుదన్నుగా నిలిచిన నవరత్నాలను పూర్తిగా నిర్వీర్యం చేసి... డబ్బున్నోళ్ల కబంధహస్తాల్లోకి నెట్టేసి... దేశ ఆర్థిక వ్యవస్థ ధ్వంసరచనకు పూనుకున్నది మోడీ ప్రభుత్వం. తోపుడుబండిపై 'హరేక్‌మాల్' అన్న చందాన ప్రభుత్వ ఆస్తుల్నీ, సంస్థల్నీ ఎంత వీలైతే అంత మేరకు అమ్మేయడమే లక్ష్యంగా పెట్టుకొన్నది. ప్రజల ఆస్తులన్నీ కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ 'అభివృద్ధిలో దూసుకు పోతున్నాం... అగ్రరాజ్యాలతో పోటీ పడుతున్నాం' అని చెబుతున్న పాలకుల వాగాడంబరం చూస్తోంటే 'ఊపర్ షేర్వాణీ... అందర్ పరేషానీ' అన్న సామెత గుర్తుకు రాక మానదు. ఈ తొమ్మిదేండ్ల మోడీ పాలనలో ఏకంగా 23సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహరించారు. రైల్వేశాఖను ముక్కలు చెక్కలు చేసి ప్రయివేటు సేట్లకు అమ్ముకోవడానికి ఎందుకు సిద్ధపడినట్టు? ప్రపంచంలోనే అతి పెద్ద బీమా సంస్థ ఎల్ఐసీని సైతం ప్రయివేటు పరం చేయాలని ఎందుకు కంకణం కట్టుకున్నట్టు? బంగారు బాతులను కోసుకొని తినే పనిలో నిమగ్నమైన మోడీ ప్రభుత్వానికి ఈ ప్రశ్నలు సహించడం లేదు.

ప్రభుత్వరంగంలో పలు సంస్థలు దేశ స్వావలంబనకు వెన్నెముకగా నిలిచాయి. అద్భుతమైన ప్రగతిని సాధించాయి. అలాంటి ఈ సంస్థలను ఇప్పుడు మోడీ ప్రభుత్వం అంగట్లో వేలానికి పెడుతోంది. రోజూ ఏదో ఒక రంగాన్ని ఎవరో ఒకరికి ధారాదత్తం చేస్తోంది. తాజాగా ఆ జాబితాలోకి సిసిఐ చేరుతోంది.

పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐది ప్రత్యేక పాత్ర. 2022-23ఏడాదిలోనూ పత్తి కొనుగోళ్లు చేపట్టక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోళ్లలో ప్రయివేటు వ్యాపారులదే పైచేయి కావడం... వారి ఇష్టం వచ్చినట్టు ధరలో కోత విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ తరుణంలో సిసిఐ వాణిజ్య పరంగా కొనుగోళ్లు చేపట్టాలని రైతులు, వివిధ రైతుల సంఘాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తడంతో దిగొచ్చిన సదరు సంస్థ 2022-23 ఏడాదిలో వాణిజ్య కొనుగోళ్లలో దిగింది. కానీ ప్రయివేటు వ్యాపారుల కంటే తక్కువ ధర నిర్ణయించడంతో రైతులెవరూ ఈ సంస్థకు పత్తిని విక్రయించలేదు. దీంతో ఈ వార్షిక ఏడాదిలో సిసిఐ కనీసం కిలో పత్తి కూడా కొనుగోలు చేయలేదు. ఇది మోడీ సర్కార్ ఎత్తుగడలో భాగమే. ఇలాంటివి బూచిగా చూపి రైతుల చెవిలో కమలాన్ని తురమాలని చూస్తోంది. ఇది రద్దు చేసిన రైతుచట్టాలను పరోక్షంగా అమలుచేయడమే.

చైనా బెలూన్ కూల్చివేత ఉదంతం : నీవు నేర్పిన విద్యయే అమెరికా!

తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్‌ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. స్థానిక కాలమానం ప్రకారం ఫిబ్రవరి 4 శనివారం మధ్యాహ్నం రెండు గంటల 39 నిమిషాలకు తీరానికి ఆరు నాటికల్ మైళ్ల దూరంలోని సముద్రం మీద పేల్చివేసింది. పరిసరాలలో కొద్ది గంటల పాటు విమానాల రాకపోకలను నిలిపివేసి అనేక ఫైటర్ జెట్ విమానాలను రంగంలోకి దింపినప్పటికీ ఒక్క విమానం నుంచి మాత్రమే బెలూన్‌పై కాల్పులు జరిపారు. సముద్రం మీద కొన్ని చదరపు కిలోమీటర్ల పరిధిలో పడిన శకలాలను సేకరించేందుకు పూనుకున్నారు. సముద్రంలో మునిగిన వాటిని తీసేందుకు కొన్ని రోజులు పట్టవచ్చు. వాటిలో దొరికినదేమిటి? ఎలాంటి సమాచారాన్ని అవి నిక్షిప్తం చేసిందీ వెల్లడి కావాల్సి ఉంది.



ఎం. కోటేశ్వరరావు

ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి 6న జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్ని ఒక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలంలోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. దీన్ని గమనంలో ఉంచుకొని తాము కూడా చేయాల్సింది చేస్తామన్నట్లుగా హెచ్చరిక కూడా చేసింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే

> ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కండ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీచేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే.

పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. అది మూడు బస్సులు లేదా లారీలకు సమానమైన పరిమాణంలో ఉన్న మానవరహిత బెలూన్, సముద్రం మీద కూల్చివేసినందున ఆస్తినష్టం కూడా జరగలేదు గనుక సుఖాంతంగా ముగిసిందని కొందరు చెప్పారు. నిజానికి ఈ ఉదంతం అమెరికా-చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది. దానిలో ఎవరేమి రాస్తారో చూద్దాం!

ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరుశాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగకళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగనతలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్‌ప్రదేశ్‌లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాసలేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికా పాలకులు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు. దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్ధంగా చెప్పలేం.

ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కండ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీచేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సినపని లేదు. ప్రతిదేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది.

అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్థించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది. సరే తరువాత స్టాలిన్ కూడా అణుబాంబును తయారు చేయించి, అంతరిక్ష విజయాలను చూపి అమెరికాను అదుపులో ఉంచాడనుకోండి. స్టాలిన్ తరువాత కృశ్చేవ్ అధికారానికి వచ్చాడు. అణుబాంబు తరువాత ఆందోళన చెందిన అమెరికా ఇంకా సోవియట్ వద్ద ఉన్న అస్త్రాలేమిటో తెలుసుకొనేందుకు నిఘా విమానాలను దాని గగనతలం మీద తిప్పింది. అవి భూమికి 70వేల అడుగుల ఎత్తున ఎగురుతున్నట్లు సోవియట్ పసిగట్టింది. 1956 నుంచి అలాంటి విమానాలను తిప్పుతున్నట్లు గమనించినప్పటికీ మౌనంగా ఉంది. వాటిని కూల్చగల క్షిపణి తయారు చేసి పైన పేర్కొన్న విమానాన్ని కూల్చివేసి తమ సత్తాను లోకానికి చాటింది. అమెరికా బండారాన్ని వెల్లడించింది. ఇప్పుడు అమెరికాను ఢీ కొంటున్న చైనా నాటి సోవియట్ కంటే ఎంతో బలమైనది, కొన్ని రంగాల్లో అమెరికాకు ధీటుగా లేదా కాస్త పైచేయిగా ఉంది. అందువలన పాతబడిన బెలూన్ ప్రయోగాలతో అమెరికా మీద నిఘా పెట్టాల్సిన స్థితిలో లేదు. హీలియం వాయువుతో నింపిన బెలూన్లను గగనతలంలో 24 నుంచి 37 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగురవేయవచ్చు. యుద్ధ విమానాలు 20, వాణిజ్య విమానాలు 12 కిలోమీటర్ల ఎత్తువరకు ఎగురుతాయి. వాటికి అవసరమైన ఇంధనాన్ని అందించేదుకు సూర్యరశ్మిని విద్యుత్‌గా మార్చే పరికరాలను అమర్చుతారు. వాటితో పాటు నిఘాకెమేరాలను కూడా పెడతారని చెబుతారు.

పరస్పర విశ్వాసంలేని కారణంగా 1983లో దక్షిణ కొరియా విమానం గూఢచర్యానికి పాల్పడుతున్నదనే అనుమానంతో సోవియట్ మిలిటరీ దాన్ని కూల్చివేసింది. తరువాత అది పౌర విమానం అని తేలింది. 2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి మన ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు. ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్‌ను అనుమతి లేకుండా



అమెరికా గగనతలం మీద నిఘాకోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు. 1962లో భారత్-చైనా యుద్ధం తరువాత కోపంతో చైనా మీద నిఘావేసేందుకు అమెరికా సిఐఏ-భారత గూఢచార సంస్థ ప్రతినిధులు హిమాలయాల్లోని నందాదేవి శిఖరం మీద ప్లుటోనియం ఇంధనంతో పని చేసే నిఘాపరికరాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా ఏర్పాటు చేసిన ఆ పరికరాలతో అటు చైనా ఇటు మనదేశం మీద కూడా నిఘావేసేందుకు అవకాశం ఉన్నప్పటికీ అమెరికాను గుడ్డిగా నమ్మి నాటి మన పాలకులు అంగీకరించారు. తరువాత ఆ ప్లూటోనియం కారణంగా ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాల్లో వరదలు వచ్చినట్లు కొందరు చెప్పారు. అదేమైందో ఇప్పటికీ రహస్యమే. నిఘా అంశంలో ఎవరూ తక్కువ తినటం లేదు.

సూదికోసం సోదికి పోతే పాత గుట్టులన్నీ బయటపడినట్లుగా బెలూన్ ఉదంతం మీద అమెరికా చేసిన రచ్చ ఒక విధంగా దానికే ఎదురుతన్నింది. డోనాల్డ్ ట్రంప్ హయాంలో కూడా అమెరికా గగన తలం మీద చైనా బెలూన్లు కనిపించినా కూల్చివేత వంటి పనులకు పాల్పడలేదని వెల్లడైంది. అప్పుడెందుకు ఉపేక్షించారు, ఇప్పుడెందుకు రచ్చ చేసి కూల్చివేశారు అంటే అంతర్గత రాజకీయాల ప్రభావంతో పాటు చైనాతో వైరాన్ని కొనసాగించేందుకు ఒక సాకుగా దీన్ని తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. కూల్చివేత గురించి జో బైడెన్ తాత్సారం చేయటం చైనా పట్ల మెతకవైఖరే కారణమని ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ దాడికి దిగింది. అంతే కాదు తమకు

> 2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి మన ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు.

మెజారిటీ ఉన్న ప్రజాప్రతినిధుల సభలో ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదిస్తామని బెదరింపులకు దిగింది. ప్రతిపక్షం చేసిన దాడిని ఎదుర్కొనేందుకు ట్రంప్ ఏలుబడిలో కూడా చైనా బెలూన్లు ఎగిరినప్పటికీ ఎందుకు మౌనంగా ఉన్నారని అధికారపక్షానికి చెందిన వారు ఎదురుదాడికి దిగారు. అంతేకాదు అది నిజమే అని అప్పుడు పెంటగన్ నివేదించినా గుట్టుగా ఉంచారని, ఎందుకు అలా చేశారో చెప్పాలని అనేక మంది ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. చైనా పట్ల తమ నేత ట్రంప్ గట్టిగా ఉన్నారని రిపబ్లికన్లు చెబుతుంటే కాదు తమ నేత తక్కువేమీ కాదని బెలూన్ కూల్చివేత, మంత్రి బ్లింకన్ పర్యటన రద్దును అధికార డెమోక్రాట్లు చూపుతున్నారు. చైనాను ఎవరు గట్టిగా ప్రతిఘటిస్తే వారు అంత పెద్ద దేశభక్తులని అమెరికన్ల ముందు ప్రదర్శించుకొనే పోటీలో ఆ రెండు పార్టీలు ఉన్నాయి.

చైనా బెలూన్ ఎగిరిందని చెబుతున్న మోంటానా ప్రాంతంలో అమెరికా అణ్వస్త్రాలను నిలువ చేసే సిలోస్ (పురులు లేదా పాతర్ల వంటివి) ఉన్నట్లు జనం భావిస్తున్నందున నిఘావేసినట్లు చెబుతున్నారు. అమెరికా వద్ద పెద్ద సంఖ్యలో అణుబాంబులు, క్షిపణులు ఉన్నది బహిరంగ రహస్యం. వాటిని దాచిన సిలోస్ ఎవరికైనా కనిపించేట్లు ఎవరూ పెట్టరు. వ్యూహాత్మక ప్రాంతాల్లోనే మోహరిస్తారన్నది అందరికీ తెలిసిందే. అంతరిక్షంలోని నిఘా ఉపగ్రహాలు అనేక అంశాలను పసిగట్టినప్పటికీ కొన్నింటిని తెలుసుకోవాలంటే బెలూన్లే అవసరమన్నది కొందరి వాదన. రేడియో, సెల్యులర్, ఇతర సంకేతాలను బెలూన్లకు అమర్చిన శక్తివంతమైన సెన్సర్లు మాత్రమే గ్రహిస్తాయని చెబుతున్నారు. చైనా పంపిన బెలూన్ దారి తప్పి వచ్చింది కాదని, వారి నియంత్రణ మేరకు అమెరికా మీద తిరిగిందని అంటున్నారు. అదేగనుక నిజమైతే, దానిలో నిఘాపరికరాలే ఉండి ఉంటే అమెరికాలో రచ్చ మొదలు కాగానే చైనా వారే దాన్ని పేల్చి ఆధారాలు దొరకకుండా చేసి ఉండేవారు కదా? లేదూ నిజంగానే చైనా నిఘాపరికరాలను అమర్చిందని అనుకున్నా అలాంటి పని చేస్తున్నది చైనా ఒక్కటే కాదు కదా! అమెరికా సిఐఏ వద్ద కాంట్రాక్టరుగా పని చేసి దాని గుప్త పత్రాలను భారీ సంఖ్యలో ఎడ్వర్డ్ స్నోడెన్ వెల్లడి చేసిన వివరాల ప్రకారం నాసా ఇతర సంస్థలు నిరంతం చైనా మీద నిఘా పెడుతున్నాయి. చైనా టెలికమ్యూనికేషన్స్ సంస్థ హువెయిలో అమెరికా చొరబడి చైనా నేతలు, సైనికుల కదలికలు, అణ్వస్త్రాల సమాచారాన్ని తెలుసుకున్నదని స్నోడెన్ పత్రాల్లో ఉన్నది. అందువలన ప్రతి దేశం నిరంతరం తనను కాపాడుకోవటంతో పాటు ఎదుటి వారి బలం, బలహీనతలను పసిగట్టేందుకు నిరంతరం చూస్తూనే ఉంటాయి. అది వాటికి ఉన్న హక్కు, బాధ్యత.

సెల్: 8331013288



గ్రామీణ 'ఉపాధి' చట్టానికి మంగళం?

ఎన్నో ఏండ్లుగా వామపక్షాల పోరాటాలతో నాటి యూపీఏ ప్రభుత్వం 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చింది. యూపీఏలోని నయా ఉదారవాద లాబీ తీవ్రంగా వ్యతిరేకించింది. అయిన ప్పటికీ ప్రభుత్వం మనుగడ వామపక్షాల మద్దతు మీద ఆధారపడి ఉంది గనుక వామపక్షాలు గట్టిగా పట్టుపట్టడంతో చట్టాన్ని ప్రవేశపెట్టక తప్పలేదు. ఈ చట్టాన్ని 2006 ఫిబ్రవరి నుంచి 200జిల్లాలలో క్షేత్రస్థాయిలో అమలు చేయడం ప్రారంభించింది. 2007లో మరో 170 జిల్లాలలో అమలు చేసింది. 2008 ఏప్రిల్‌లో పూర్తిగా పట్టణ జనాభా కలిగిన జిల్లాలు తప్పించి దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయడం ప్రారంభమైంది. మొదట్లో ఆ చట్టాన్ని కూలీల కడుపు నింపే ఈ చట్టంపై కేంద్రం కక్ష సాధింపునకు దిగింది. 2023-24 బడ్జెట్‌లో చట్టానికి అత్యంత తక్కువగా రూ.60 వేల కోట్ల నిధులు విదిల్చింది. గడిచిన ఐదేండ్లలో ఇదే అత్యల్పం. దేశం లోని అర్హులైన వారికి చట్టబద్ధంగా 100 రోజుల పాటు పని కల్పించాలంటే, వచ్చే ఆర్థిక సంవత్సరం కనీసం రూ.2.72 లక్షల కోట్ల నిధులు అవసర మవుతాయని పీపుల్స్ యాక్షన్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ (పీఏఈజీ) చెబుతున్నది. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలే దాదాపుగా రూ.25 వేల కోట్ల వరకు ఉంటాయని అంచనా. ఇది పోను వచ్చే సంవత్స రానికి నికరంగా అందుబాటులో ఉండే నిధులు కేవలం రూ.35 వేల కోట్లు మాత్రమే. ఇవి మొదటి క్వార్టర్‌కే సరిపోవని తెలుస్తోంది. అయితే అవసరమైన నిధుల్లో 22శాతం నిధులను మాత్రమే కేంద్రం కేటాయించడం గమనార్హం.

చట్టాన్ని నీరుగార్చేందుకు బీజేపీ యత్నం


మొదటి నుంచీ అమలులో ఈ పథకాన్ని చిన్న చూపు చూస్తూ వచ్చారు. ఒక ఏడాది కాలంలో కేవలం 100 రోజుల పని కల్పించడానికి మాత్రమే గ్యారంటీ ఇచ్చారు. అది కూడా కుటుంబంలోని ఒక వ్యక్తికి మాత్రమే కల్పిస్తామన్నారు. ఈ పరిమితులు ఉన్నప్పటికీ, చట్టం ప్రజలకు ఒక ఆర్థిక హక్కును కల్పించింది. ఉపాధి కల్పించడాన్ని ప్రభుత్వం నిరాకరించడం కుదరదు. ఒక నిర్ణీత కాలంలోపు గనుక ఉపాధిని కల్పించకపోతే ఆ ఉపాధి కోరుకున్న వ్యక్తికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. నేడు మందబలంతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధిని నిరుగార్చేందుకు ప్రయత్నిస్తోంది. భవిష్యత్తులో దీని మనుగడే ప్రశ్నార్థకం గా కనిపి స్తోంది. ఈ చట్టం కింద దేశవ్యాప్తంగా 613 జిల్లాలలోని 6349 బ్లాక్‌లు, మండలాల్లోని 2.38 లక్షల గ్రామ పంచాయతీల్లో అమలు చేస్తున్నారు. దీనికింద 28.49 కోట్ల మంది కూలీల వద్ద 13.19 కోట్ల జాబ్ కార్డులున్నాయి. ఉపాధి పొందుతున్న వారిలో 19.18శాతం మంది ఎస్సీలు, 14.96శాతం మంది ఎస్టీలు ఉన్నారు. కానీ ఉపాధిని నీరుగార్చేందుకే బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని రాజకీయనేతలు, మేధావులు ఆరోపిస్తు న్నారు. యేడాది కేడాది పెరుగుదల ఉండాల్సిన నిధుల్లో తగ్గిస్తూ రావడం చూస్తుంటే దీనిపై పట్టింపు లేదనే అర్థమవుతోంది. ఏండ్ల కిందటి నుంచే ఉపాధి చట్టానికి కేటాయింపు రూ.60,000 కోట్ల దగ్గరే ఉండిపోయింది. అంటే పెరిగే ధరలకు అనుగుణంగా నైనా కేటాయింపులను పెంచ లేదన్నమాట.

ప్రతి ఒక్కరికీ ఉపాధి అందుతుందా?

వాస్తవానికి ఉపాధి కోరిన ప్రతీ ఒక్కరికీ ఈ చట్టంలో పని కల్పించాలి. ఎంత మంది ఉపాధి కోరితే అంతమందికీ పని కల్పించేలా కేటాయింపులు కూడా ఉండాలి. కానీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నల్ని కేంద్రం దాటవేత ధోరణి అనుసరిస్తూ వస్తున్నది. 2019-20లో ఆ చట్టం కింద అయిన వాస్తవ ఖర్చు రూ.71,687 కోట్లు. కానీ 2020-21లో కేటాయించింది రూ. 61,500 కోట్లు మాత్రమే. నిజానికి ఆ సంవత్సరంలో కరోనా లాక్‌డౌన్ కారణంగా పట్టణాలలో ఉపాధి కోల్పోయి గ్రామాల బాట పట్టినవారి సంఖ్య చాలా ఎక్కు వగా ఉంది. కొంతమేరకు దీంతో ఉపశమనం పొందారు. 2021-22లో మళ్ళీ బడ్జెట్ కేటాయింపు కోత పెట్టి రూ.73,000 కోట్లకే పరిమితం చేశారు. ఇది ఆ ముందటి ఏడాది చేసిన వాస్తవ ఖర్చు కన్నా రూ.38,500 కోట్లు తక్కువ. అయితే నవంబరు 25న ప్రభుత్వం మరో రూ.10,000 కోట్లను కేటాయిస్తామని ప్రకటించింది. కానీ ఇది ఏ మూలకూ చాలదు. నవంబరు 25 నాటికే కూలీలకు రూ.9,888 కోట్లు బకాయి పడింది. ఇప్పుడు అదనంగా కేటాయించినది ఆ బకాయిలకే సరిపోతుంది. మరి ఏడాది పొడవునా చట్టాన్ని ఎలా కొనసాగిస్తారో కేంద్రమే చెప్పాలి. ప్రభుత్వం ఈ చట్టం కింద ఖర్చుపెట్టే నిధుల్లో చాలా వరకు ప్రజల కొనుగోళ్ల ద్వారా జీఎస్టీ రూపంలో చాలావరకు తిరిగి ప్రభుత్వానికే చేరుతున్నదనే సంగతిని గుర్తించాలి. ఈసారి బడ్జెట్లో చట్టానికి సంబంధించి 25శాతం క్షీణత ఉంది. బడ్జెట్ కేటాయింపుల్లో గత సంవత్సరంతో పోలిస్తే 34శాతం తగ్గింపు చేశారు. ఉపాధి ప్రతి సంవత్సరం పెరుగుతూ పోవాలి కానీ అందుకు భిన్నంగా కేటా యింపులలో తగ్గింపు జరుగుతున్నది. చట్టాన్ని నీరు కార్చడం, రాబోయే రోజుల్లో క్రమేణా రద్దు చేసే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశంలో ఎంతోమంది ఉపాధి చట్టంపై ఆధారపడి జీవిస్తున్నవారు ఉన్నారు. చట్టాన్ని రద్దు చేసే ఆలోచన వస్తుందనే క్రమంలోనే ప్రజలంతా సంఘటితం కావాల్సిన అవసరమున్నది.

- డాక్టర్ ముచ్చుకోట

ఆదానీ, బీబీసీపై మోడీ మౌనమేల?



పాతూరివెంకటేశ్వరరావు
8949081889

అదానీ కంపెనీ షేర్లు ఆకాశం నుండి పాతాళానికి, అదానీ రెండోస్థానం నుండి పదోస్థానం దిశగా పతనమార్గం పట్టాడు. తద్వారా భారత బ్యాంకులతో సహా ఆర్థిక వ్యవస్థ కూడా సంక్షోభానికి గురతామన్న ఆందోళనకు గురయ్యారు భారతీయులు. మెకన్జీ నివేదికకు కౌంటరుగా 'ఇది నామీద కాదు, భారతదేశ ఆర్థిక వ్యవస్థ మీదనే దాడి' అని, ఇది మెకన్జీవారి బూటకపు నివేదికనీ, ఈ సంస్థను అంతర్జాతీయ న్యాయస్థానం బోనులో నిలుపుతామంటూ ఎదురుదాడికి దిగాడు అదానీ! అయినా సరే ఆయన స్థానం, కంపెనీల షేర్లు పతనమార్గాన జారుతూనే ఉన్నాయి. అతనేమైతే ఎవరికేం గాని, అతని షేర్లు గొన్న కొన్న ప్రజలు, అప్పులిచ్చిన బ్యాంకులు, ఎల్ఐసీ, తద్వారా భారత ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు మునుగుతాయోనన్న భయ ప్రకంపనలు చెలరేగుతున్నాయి! అయినా ప్రధాని నోరు విప్పటం లేదెందుకని? ఈ విషయంలోనే కాదు, నాటి గుజరాత్ మారణకాండకు మోడీ, అమిత్‌షాలనే ప్రధాన కారకులుగా చూపుతున్న బిబిసి వీడియోను గూర్చికూడా నోరు విప్పటం లేదు మోడీ, షాలు!బీజేపీ మాత్రం ఇది మోడీ మీద చేస్తున్న దాడికాదు, భారతదేశం మీద దాడి అని చెబుతోంది. మోడీ షాలకు క్లీన్‌చిట్ ఇచ్చిన భారత సుప్రీంకోర్టు మీద బిబిసి చేస్తున్న దాడి పేర్కొంటోంది. అసలు బిబిసి విశ్వసనీయ సంస్థే కాదు, ఆ వీడియోను పట్టించుకోవాల్సిన పనేలేదు, రానున్న ఎన్నికల్లో మోడీని ఓడించటానికి జరుగుతున్న అంతర్జాతీయ కుట్రలో భాగమిది అంటూ ఎదురు దాడికి దిగుతోంది. కానీ బిబిసి వారి మంచి కౌంటర్‌నే ఇచ్చింది.' ఇది ఇప్పుడు తీసిన వీడియో కాదు. నాడు మీరు తొక్కిపెట్టిన వీడియో క్లిప్పింగులను వెలికి తీసి యథాతథంగా రూపొందించిన వీడియోనే ఇది.' చెప్పింది. సాక్షులను, సాక్ష్యాధారాలను



కోర్టుముందుకు రాకుండా నిర్బంధించినప్పుడు, సుప్రీం కోర్టు అయినా ఏం చేయలేకనే క్లీన్‌చిట్ ఇచ్చిందని,అంత మాత్రాన నేరం ఎలా మాసిపోతుంది? అని గట్టిగానే ప్రశ్నించింది. భారతదేశ మంటే తమకు సదాగౌరవమే. అలాంటి ప్రజాస్వామ్య దేశంలో కూడా గుజరాత్ మారణకాండ వంటి దారుణాలు ఎలా కప్పెట్టబడతాయో, ప్రజలకు, ప్రపం చానికి తెలియజెప్పడం కోసమే ఈ వీడియోను విడుదల చేసినట్టు చెప్పింది.

గుజరాత్ మారణకాండ..బీబీసీ నిజాలు

ఈ నేపథ్యంలో భారతీయులు కూడా గతాన్ని మననం చేసుకుంటున్నారు. గుజరాత్ మారణకాండ నేపథ్యంలో, తన పక్కనే ఉన్న మోడీ సమక్షంలోనే, "గుజరాత్ దుస్సంఘటన విషయంలో మోడీ రాజధర్మాన్ని పాటించలేదని" మీడియా ముందే అన్న నాటి ప్రధాని వాజ్‌పేయి మాటలు. గత గుజరాత్ ఎన్నికల సభలో "రాష్ట్రంలో అల్లర్లకు కారకులైనవారికి గతంలో మనం గుణపాఠాన్ని చెప్పాం. దాన్ని మర్చిపోయి ప్రవర్తిస్తే అదే గుణపాఠం మరోసారి పునరావృతమవుతుంది" అన్న అమిత్‌షా మాటలూ సదరు మారణకాండకు బాధ్యులు, మోడీ అమిత్‌షాలేనని తెలియజేస్తున్నయి గదా! బ్రిటిష్ ప్రభుత్వ నిధులతో నడుస్తున్నదైనా, పారదర్శకంగా వ్యవహరిస్తూ, ప్రపంచ విశ్వస నీయ ఛానెళ్ళలో బిబిసి ఒకటని మేధావులు వక్కాణిస్తున్నారు! అందుకు నిదర్శనాలెన్నో ఉన్నాయి. బ్రిటిష్ వలస పాలనలో భారత్‌లో ముఖ్యంగా బెంగాల్లో సంభవించిన కరువుకు లక్షలాది భారతీయుల మరణ దృశ్యాలను చిత్రించి అందుకు నాటి బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌నే ప్రధాన బాధ్యుడని నిర్భయంగా చెప్పింది బిబిసి! ఇందిరాగాంధీ హయాంలో నిర్బంధానికి గురై, భారతీయ మీడియా మౌనం వహించిన - ఎమర్జెన్సీ దురాగతాలను, భారతీయులతో సహా ప్రపంచ మంతా తెలుసుకోగలిగింది బిబిసి ద్వారానే. నాడు ఇందిర వ్యతిరేక పార్టీల కూటమిలో చేరిన బీజేపీ, ఆరెస్సెస్ నేతలు బిబిసిని ఆకాశానికెత్తారు. సాక్షాత్తూ నరేంద్ర మోడీనే ఒక ఎన్నికల సభలో "భారతీయ

> బ్రిటిష్ వలస పాలనలో భారత్‌లో ముఖ్యంగా బెంగాల్లో సంభవించిన కరువుకు లక్షలాది భారతీయుల మరణ దృశ్యాలను చిత్రించి అందుకు నాటి బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌నే ప్రధాన బాధ్యుడని నిర్భయంగా చెప్పింది బిబిసి! ఇందిరాగాంధీ హయాంలో నిర్బంధానికి గురై, భారతీయ మీడియా మౌనం వహించిన - ఎమర్జెన్సీ దురాగతాలను, భారతీయులతో సహా ప్రపంచ మంతా తెలుసుకోగలిగింది బిబిసి ద్వారానే. నాడు ఇందిర వ్యతిరేక పార్టీల కూటమిలో చేరిన బీజేపీ, ఆరెస్సెస్ నేతలు బిబిసిని ఆకాశానికెత్తారు. సాక్షాత్తూ నరేంద్ర మోడీనే ఒక ఎన్నికల సభలో "భారతీయ దూరదర్శన్ కన్నా బిబిసి ఎన్నోరెట్లు విశ్వసనీయ మైంద"ని ప్రశంసించాడు.

దూరదర్శన్ కన్నా బిబిసి ఎన్నోరెట్లు విశ్వసనీయ మైంద"ని ప్రశంసించాడు. మరి నాడు 'ఇందిరయా'గా నేడు 'మోడియా'గా మారిన భారతీయ మీడియా చెప్పలేని నిజాలను బిబిసి ద్వారా తెలుసుకోవటం జాతి విద్రోహమా మోడీ "అవినీతి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదికారి అన్నదే మోడీ ప్రభుత్వ భావన!" అని రాష్ట్రపతి పార్లమెంట్‌లో చేసిన ప్రసంగం!..."అవినీతిని ఎంతమాత్రం సహించకండి! ఆత్మరక్షణలో పడక, నిర్భయంగా దాడులు చేయండి!" అంటూ దర్యాప్తు సంస్థల్ని మీరు ఆదేశిస్తున్న మీడియో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి గదా! మరి అదానీ వ్యాపారాలపై దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించి, మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి. లేదా "మెకన్జీసంస్థ వారి నివేదిక" అబద్ధమనీ, అదానీవి డొల్లకంపెనీలు కావు, వాటివల్ల బ్యాంకులకు, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమేలేదని" మీడియా ముఖంగా ప్రకటించైనా ప్రజలకు భరోసా కలిగించండి!.మరి ఎందుకు మౌనంగా ఉంటున్నారు?దాని మర్మమెంటో దేశ ప్రజలకు తెలుసులే మోడీజీ.

గ్యాస్ లీక్ వృద్ధురాలికి గాయాలు

నవతెలంగాణ-వేంసూరు

గ్యాస్ లీకై వృద్ధురాలకు తీవ్ర గాయాలు చికిత్స పొందుతున్న సంఘటన మండల పరిధిలోని శంభుని గూడెంలో మంగళవారం సాయంత్రం జరిగింది. నల్లమోతు సీతమ్మ(80) తన గదిలోకి సాయంత్రం సమయంలో వెళ్లి లైట్ ఆన్ చేయడంతో ఒక్కసారిగా మంటలు చెల రేగి ఒంటికి అంటుకోనటంతో చుట్టుపక్కల వాళ్ళు గమనించి వచ్చే లోపల సగానికి పైగా చర్మం కాలిపోయింది. వెంటనే ఎన్టీఆర్ జిల్లా తిరువూరు హాస్పిటల్‌కి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. సంఘటన ప్రదేశానికి సత్తుపల్లి నుండి ఫైర్ ఇంజన్ సిబ్బంది హుటా హుటీన చేరుకున్నారు. ప్రమాదానికి కారణం గ్యాస్ లీక్ అవటం గదిలో తలుపులు మూసి ఉండటం వలన ప్రమాదం జరిగినట్లుగా గుర్తించారు.

ఐ మిస్ యూ బావ

భర్తకు మెసెజ్ చేసి వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-కొణిజర్ల

పిల్లలు లేరనే మనస్థాపంతో భర్త ఇంట్లో లేని సమయంలో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తనికెళ్ళ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ జక్కుల శంకర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... కల్లూరు గ్రామానికి చెందిన కావ్య(21)కి గత రెండు సంవత్సరాల క్రితం తనికెళ్ళ గ్రామానికి చెందిన కోళ్లూరి కిరణ్‌తో వివాహం జరిగింది. పెళ్లై పిల్లలు పుట్టకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని కావ్య తండ్రి గుమ్మిడిదల కృష్ణయ్య స్థానిక పోలీసు స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. లారీ డ్రైవర్ గా పనిచేస్తూ డ్యూటీలో ఉన్న భర్త కిరణ్ కు సోమవారం రాత్రి ఐ మిస్ యు బావ అంటూ తన సెల్ నుండి భర్త సెల్ కు మెసేజ్ పంపింది. అ మెసేజ్ చూసిన కిరణ్ చుట్టుపక్కల ఉన్న వారికి సమాచారం ఇవ్వడంతో ఇంటికి వెళ్లి తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే ఫ్యాన్ కు ఉరేసుకొని విగతజీవిగా వేలాడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శంకర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పొలం బాట పట్టిన వ్యవసాయ శాఖ అధికారులు

పంట పొలాలపై క్షేత్ర ప్రదర్శన చేసిన వ్యవసాయ శాఖ

నవతెలంగాణ-కామేపల్లి

ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు మండల పరిధిలోని కొత్త లింగాల రెవెన్యూ పరిధిలో పంటలను వరి, మొక్కజొన్న, మిర్చి పంటల క్షేత్రాలను సందర్శించి రైతులకు సస్యరక్షణ, యాజమాన్య పద్ధతుల గురించి పలు సూచనలు చేసినారు. యాసంగి పంట కాలంలో దఫ్ఫాలుగా ఎరువుల వాడకం మీద రైతులకు అవగాహన కల్పించారు. నత్రజని ఎరువును విడతలవారీగా వేయడం పోషక యాజమాన్యంలో ఒక కీలకపాత్ర వహిస్తుందని, దఫదఫాలుగా పంట పెరిగే దశలను అనుసరించి వేయడం ఉత్పత్తిదాయకమని, లాభదాయకమని, అంతేకాకుండా పర్యావరణరహితంగా ఉంటుందని తెలియపరిచినారు. సిఫారసు చేసిన నత్రజని మోతాదును రెండు లేక అంతకన్నా ఎక్కువ దఫాలుగా పంటకు అందించడం వలన మొక్కకు మెరుగైన పోషణ లభిస్తుందని వివరించినారు. ఈ రకంగా నత్రజని ఎరువు వేయడం వల్ల పోషకాలు నష్టపోకుండా ఉండడమే కాకుండా మంచి దిగుబడులు రావడానికి దోహదం అవుతుందని తెలియపరిచినారు. నేల స్వభావం, శీతోష్ణస్థితి, సాగు పద్ధతులను బట్టి నత్రజని ఎరువులు నష్టానికి గురవుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి, కొత్త లింగాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కె. ప్రతిభ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంసెట్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ఎంసెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు కోచింగ్ మెటీరియల్‌ను మంగళవారం ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అందజేశారు. కోచింగ్‌కు అవసరమైన మెటీరియల్ కోసం దాతలు డాక్టర్ పర్సా పట్టాభిరామారావు – డాక్టర్ విజయలక్ష్మి దంపతులు రూ.15వేలు, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు రూ.4వేలు, కళాశాల టైపిస్ట్ పద్మావతి రూ.5వేలు వితరణ చేయటంతో వారి సహకారంతో ఎంసెట్ మెటీరియల్ తెప్పించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. దాతల ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థులు అత్యుత్తమ్మ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జయప్రకాశ్, దుర్గాప్రసాద్, మల్లిక, ప్రార్థసారధి, వనిత, లక్ష్మినారాయణ, రాంబాబు, విజేందర్, యాకయ్య, బాబురావు, కవిత, కృష్ణవేణి, రజిని పాషా, సుధీర్, సతీష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కారేపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న కారేపల్లికి చెందిన మత్యకారుడు పెద్దమ్మ పుల్లయ్యకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కారేపల్లి మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పెద్దమ్మ పుల్లయ్య ఇటీవల అస్వస్థతకు గురై కాలు చేతులు స్పందన లేకుండా అయ్యాయి. అతనికి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. పుల్లయ్య ఆర్థిక పరిస్థితి సరిగ లేక అవస్థలు పడుతుండటంతో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేదరి వీరప్రతాప్ (టోనీ) స్పందించి రూ. 5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, గడ్డమీది రామారావు, కసగాని రామారావు, షేక్ అజాం తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు క్లినిక్ తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం చీమలపాడులో నిర్వహిస్తున్న ప్రయివేటు క్లినిక్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాంబాబు మంగళవారం తనిఖీ చేశారు. డీఎంహెచ్‌వో ఆదేశాలతో అధికారులు క్లినిక్‌లో పరిశీలించారు. అనుమతులు లేకుండా క్లినిక్‌ను నడపటంపై ఆరా తీశారు. క్లినిక్‌లోని మందులను సీజ్ చేసి శాంపిల్స్‌ను డీఎంహెచ్‌వో కార్యాలయానికి పంపించారు. తనిఖీ చేసిన వారిలో మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్, హరి, ఉపేందర్, సూపర్‌వైజర్ సూర్యం, ఏఎన్ఎం నాగమణి లు ఉన్నారు.

హమాలీ వర్కర్లకు చట్టబద్ధత హక్కులు కల్పించాలి

నవతెలంగాణ-కల్లూరు

రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ వర్కర్లకు చట్టబద్ధత కల్పించాలని హమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు కే.పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ రైస్ మిల్, సివిల్ సప్లై, ఎఫ్‌సిఐ ప్రభుత్వ, ప్రైవేటు గోదాం, ఎయిర్ హౌస్ ,ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్, వివిధ ఎగుమతి దిగుమతి రంగాలలో పనిచేసే హమాలీ కార్మికులకు పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు రూపొందించకపోవడం కార్మికుల పైన పాలకవర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉన్నదో మనకు అర్థం అవుతున్నది. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర కోసం పోరాటంలో వీరు ముందున్నారు. తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పడింది. ఆనాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి హమాలీల కార్మికుల సమస్యలు అనేకసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వద్దకు తీసుకెళ్లిన, నేటికీ ఏమాత్రం చట్టాలను చేయడంలో ప్రభుత్వాలు చొరవ చూపడం లేదు. కనుక తెలంగాణ ప్రగతి శీల అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు ఏడుకొండలు, వెంకట్రావు, నాగరాజు, జనార్ధన్, మోహన్ రావు, ఉపేంద్ర, నరసింహారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



దేవాదాయ శాఖలో ఆర్ఐగా పని చేస్తున్న సమత అనే ఉద్యోగి బీఆర్ఎస్ నాయకుల వేధింపుల వల్ల మంగళవారం ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఖమ్మం రూరల్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూషిస్తున్నాడని మనస్థాపానికి గురై నిద్ర మాత్రలు మింగినట్లు ఆమె తెలిపారు. దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించిన వేణుని అరెస్టు చేయాలని కోరుతూ దేవస్థానం ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ విషయమై వేణును వివరణ కోరగా... మారెమ్మ గుడి కమిటీ విషయంలో కనీసం ఎంపీపీకి సమాచారం ఇవ్వలేదని అడిగానని ఎటువంటి వేధింపులకు, దూషణలకు దిగలేదని తెలిపారు.

'గ్రీన్ ఫీల్డ్'లో వేంసూరు, కల్లూరుకు ఎగ్జిట్ పాయింట్లు కావాలి

- సత్తుపల్లి నియోజకవర్గంలో రహదారులు విస్తరించాలి
- తమ్మిలేరు వద్ద నూతన బ్రిడ్జి నిర్మించాలి
- కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీలు నామా, బండి, వద్దిరాజులతో ఎమ్మెల్యే సండ్ర వినతి

నవతెలంగాణ-సత్తుపల్లి

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు, వేంసూరు మండలాల వద్ద ఎగ్జిట్ పాయింట్లు లేకపోవడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, కచ్చితంగా ఎగ్జిట్ పాయింట్లు కల్పించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రలతో కలిసి కేంద్ర రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీని వినతిపత్రం అందించారు. మంగళవారం దేశరాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీని ఆయన కార్యాలయంలో ఎంపీలతో కలిసి సండ్ర కలుసుకుని నియోజకవర్గంలోని పలు రహదారుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని తల్లాడ మండలం పినపాక స్టేజీ నుంచి తల్లాడ మండల కేంద్రం వరకూ, వీఎం బంజర నుంచి మండాలపాడు(లంకపల్లి) వరకూ, కిష్టారం నుంచి సత్తుపల్లి, సత్తుపల్లి నుంచి బేతుపల్లి మీదుగా గంగారం వరకూ ఫోర్‌లేన్, అదే విధంగా కల్లూరు పట్టణంలో ఫోర్‌లేన్‌ను సిక్స్ లేన్‌గా విస్తరించాలని కోరారు. సత్తుపల్లి శివారులోని తాళ్లమడ గ్రామ సమీపాన ఉన్న తమ్మిలేరు వాగు బ్రిడ్జిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని, వాటిని నివారించేందుకు అలైన్‌మెంట్‌ను మార్చి స్ట్రయిట్ ఫోర్‌లేన్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. ఎంపీలు మాట్లాడుతూ ఇటీవల ఖమ్మం పట్టణంలో నూతనంగా నిర్మించుకున్న సమీకృత కలెక్టరేట్ భవనం పక్క నుంచే నాగ్‌పూర్ టు అమరావతి హైవే వెళు తుందని, ఇది ఖమ్మం నగరాన్ని రెండుగా చీల్చడంతో పాటు ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, వీటిని అధిగమించేందుకు ప్రస్తుత అలైన్‌మెంట్‌ను మార్చాల్సిందిగా కోరారు.



అప్పటికప్పుడే మంత్రి ఆదేశం....

నాయకుల విన్నపాలకు సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రీన్‌ఫీల్డ్‌కు వేంసూరు, కల్లూరు వద్ద ఎగ్జిట్ పాయింట్లు కల్పించాల్సిందిగా అప్పటికప్పుడే సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం మంత్రి గడ్కరీని నాయకుల బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు.

మా టీచర్లు మాకే కావాలి.. బదిలీలు ఆపండి

- సత్తుపల్లి ఓల్డ్ యూపీఎస్‌లో తల్లిదండ్రుల ధర్నా

నవతెలంగాణ-సత్తుపల్లి

తమ పిల్లల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నపళంగా బదిలీపై వెళ్లిపోవడాన్ని జీర్ణించుకోలేకపోయిన తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమై బదిలీలు ఆపాలంటూ ధర్నా నిర్వహించిన అరుదైన ఘటన మంగళవారం సత్తుపల్లి పాత సెంటర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. ఉపాధ్యాయులు తోటచర్ల జయశ్రీ, పెద్దిబోయిన పవన్, పంతంగి నరసింహారావులు గత 8 ఏండ్లుగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 8 ఏండ్లు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు బదిలీలకు ముందుకు రావాలని కోరడంతో వీరంతా బదిలీల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులు సమర్పించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం పాఠశాలకు చేరకుని సమావేశమయ్యారు. కరోనా విపత్కర పరిస్థితుల



వలన విద్యారంగం సంక్షభంలో పడిన సమయంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తమ పిల్లలకు పైన తెలిపిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించి, ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపారని గుర్తుచేసుకున్నారు. ప్రతీ తరగతికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. విద్యపై మక్కువ ఏర్పడేలా ప్రతీ 15 రోజులకోసారి అప్పటిదాకా నేర్చుకున్న పాఠాలకు ప్రాజెక్టు వర్కులు నిర్వహించారన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు పాఠశాలను వదిలి వెళ్లడం తమకు ఎంతమాత్రం ఇష్టం లేదని వాపోయారు. బదిలీలను ఎలాగైనా ఆపాలని తీర్మానించుకున్న తల్లిదండ్రులు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో, మండల విద్యానోడల్ అధికారి కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే సండ్రకు విషయం చేరవేయవలసిందిగా సత్తుపల్లి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే రఫీ, మల్లూరు అంకమరాజు, నాయకులు నరుకుళ్ల శ్రీను, మందపాటి రవీందర్‌రెడ్డి, అమరవరపు కృష్ణారావులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్య కమిటీ వైస్ చైర్మెన్ ముబీనా, సభ్యులు నాగుల్‌మీరా, అశ్రిఫున్, అబ్దుల్లా, శిరీష, సుకూర్, ఆస్మా, షరీన్, సమలత, మణికంఠ, కవిత, స్రవంతి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆల్ మేవా జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ



నవతెలంగాణ-ఖమ్మం

ఆల్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్‌ను విడిఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందని, ఉద్యోగులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తున్న 1శాతం చందాతో కూడిన నగదు రహిత ఆరోగ్య పథకాన్ని కేసీఆర్ ఉద్యోగులపై ఉన్న అమితమైన ప్రేమతో అమలు చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఉద్యోగ వర్గం నిశ్చింతగా ఆరోగ్య సేవలు వినియోగించు కోవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మైనారిటీ సంక్షేమానికి 2200 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా జిల్లా జనరల్ సెక్రటరీ షైక్ మదర్ సాహెబ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జమీరుద్దీన్, గౌరవ అధ్యక్షులు షైక్ నయీమ్, అడ్వైసర్ ఎండి సలీం, కోశాధికారి చాంద్ పాషా, అడిషనల్ జనరల్ సెక్రటరీ షైక్ ఖాదర్ బాబా, ఒమెన్ సెక్రటరీ ఎండి ఫర్జానా, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ షైక్ మొయినుద్దీన్, ఐటి సెక్రెటరీ ఎండి ఖలీల్, ఎండి జాకీర్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సయ్యద్ అలీ, షైక్ మదర్, షైక్ యాకుబ్, షైక్ ఖలీలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టిన మిర్చి లోడు వాహనం

యువకుడు అక్కడికక్కడే మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రఘునాథపాలెం

మండల పరిధిలోని బుడిదంపాడు గ్రామపంచాయతీ స్మశాన వాటిక సమీపంలో మంగళవారం తెల్లవారుజాము జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి గ్రామానికి చెందిన, భూక్య హనుమంతు(45), గత 15 సంవత్సరాల నుండి కౌలుకు భూమిని తీసుకొని ఎక్కువగా మిర్చి పంటను సాగు చేస్తుంటాడు. ఈ సంవత్సరం ఆయన పండించిన 20 బస్తాలను, భూక్య బిచ్చు, రైతు పండించిన 20 బస్తాలను, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యందు అమ్ముకోవడానికి లచ్చగూడెం గ్రామానికి చెందిన తేజావత్ రాజు, టాటా ఏసీ వాహనాన్ని కిరాయికి మాట్లాడుకుని ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు తరలిస్తుండగా బూడిదెంపాడు గ్రామపంచాయతీ, స్మశాన వాటిక సమీపంలో పొన్నగంటి లక్ష్మీనారాయణ తోట సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, పక్కనే ఉన్న రావి చెట్టుని బలంగా ఢీకొట్టింది. ఈ వాహనంలో ఉన్న రైతు హనుమంతు, రాజు కిందికి పడిపోగా, హనుమంతు తలకు బలమైన గాయమై రక్తస్రావం కావడంతో, అక్కడికక్కడే మృతి చెందాడు. రాజుకు స్వల్పంగా గాయాలవటంతో ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయమై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రఘునాథపాలెం ఎస్సై మాచినేని రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

సాయుధ పోరాట యోధుడు మారుతి రాములు మృతి

నివాళ్లు అర్పించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కారేపల్లి

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన మారుతి రాములు(102) సోమవారం రాత్రి మృతి చెందాడు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టులు జరిపిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మారుతి రాములు ఉత్సహంగా పాల్గొన్నారు. తాను నమ్మిన సీపీఐ(ఎం) సిద్ధాంతం కోసం కడవరకు నిలిచిన ఆదర్శవాదిగా నిలిచారు. మారుతి రాములుకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయనకు మృతదేహంపై సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, సర్పంచ్ బానోత్ బన్సీలాల్ లు పార్టీ జెండాను కప్పి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదర్శభావాలు ఉన్న మారుతి రాములు తను కుటుంబ సభ్యులను సైతం అభ్యుదయ మార్గంలో నడిచేలా చేశారని కొనియాడారు. ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) వ్యాప్తి, ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. ఆయన లేని లోటు తీరనిదన్నారు. అయను అనుసరించిన మార్గంలో నడవటమే మనమిచ్చే నివాళ్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల వెంకటేశ్వర్లు, దాసరి మల్లయ్య, భానోత్ శంకర్, కొమ్ము వెంకన్న, పచ్చిపాల నర్సయ్య, మారుతి సతీష్, బుజ్జి బాబు తదితరులు ఉన్నారు.

జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలి

మండల వ్యసాయాధికారిని మందుల రాధ

నవతెలంగాణ-ముదిగొండ



రైతులు భూమిలో భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలని మండల వ్యసాయాధికారిని మందుల రాధ అన్నారు. మండల పరిధిలోని వనం వారికిష్టాపురం రైతు వేదికలో భూమిలో భాస్వరాన్ని కలిగించే జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవన ఎరువుల ద్వారా, రైతులకు రసాయన ఎరువుల ఖర్చు తగ్గడంతోపాటు భూసారం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు పంట అధిక దిగుబడి సాధించాలనే తపనతో రసాయన ఎరువులు వాడుతున్నారన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. అనంతరం భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులను రైతులకు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బత్తుల నవీన్, రైతులు దండా రామారావు, యలమద్ది సతీష్, బత్తుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ లైఫ్‌లో 'మిస్ట్' విద్యార్థులకు కొలువులు

నవతెలంగాణ-సత్తుపల్లి

ప్రతిష్టాత్మక ఎస్‌బీఐ లైఫ్ కంపెనీ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రాంగణా నియామకాల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు కొలువులు సాధించారని సత్తుపల్లి మండలం కొత్తూరులోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్ సకీనా, కె.సరణి, ఎం.వెంకటకృష్ణ, బి.గోపి, ఏ.అభిలాష్, జి.సతీష్‌లు ప్రాంగణా నియామకాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రూ.4లక్షల వార్షిక ప్యాకేజీతో కొలువులు సాధించారన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కొలువులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమ కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం నుంచి యజామాన్యం, అధ్యాపక బృందం తమపై చూపిన ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా తాము ఉద్యోగాలు సాధించగలిగామన్నారు. బోధనతో పాటు మేనేజ్‌మెంట్ యాక్టివిటీస్, నెగోషియేషన్ స్కిల్స్, సైకాలజీ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్, రెస్యూమ్ రైటింగ్ తదితర అంశాలలో మెళకువలు పెంపొందించేందుకు ఎప్పటికప్పుడు యాజమాన్యం నిర్వహించిన వర్క్‌షాపులు తమ విజయంలో కీలక భూమిక పోషించాయని వివరించారు. యాజమాన్యానికి, అధ్యాపక బృందానికి ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మెన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఎంబీఏ హెచ్‌వోడి డాక్టర్ కె.వి.రామ్మూర్తి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



జేఈఈ మెయిన్ పరీక్షలో అగ్రగామిగా నిలిచిన శ్రీచైతన్య

నవతెలంగాణ-ఖమ్మం

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష అయిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య ఖమ్మం విద్యార్థులు 10 లోపు, 100 లోపు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలిగే చైన సూపర్ 60 ప్రోగ్రామ్‌తో 99.93 వంటి అత్యుత్తమ పర్సంటైల్ స్కోర్లుతో విజయదుందుభి మ్రోగించారు. ఈ పోటీ పరీక్షల్లో వివేక్ వర్ధన్ వర్మ 99.93, హర్షిత్ చౌదరి 99.90, ఎం.ఉపేంద్ర 99.81, శివగుప్త 99.73, హర్షవర్ధన్ 99.66, యష్వంత్ 99.53 మరెందరో సాధించారు. అదే విధంగా 99కుపైగా పర్సంటైల్‌తో 16 మంది విద్యార్థులు, 98 పర్సంటైల్ పైగా 33మంది, 97 పర్సంటైల్‌పైగా 39 మంది, 96 పర్సంటైల్‌పైగా 54 మంది, 90 పర్సంటైల్‌పైగా 103 మంది విద్యార్థులు స్కోర్లును సాధించారు. తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ... మారుతున్న పరీక్ష విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్లచే విద్యా బోధనను అందిస్తున్నామన్నారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు.

రమాబాయ్ జయంతి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

డా.బీఆర్ అంబేద్కర్ జీవిత సహచరి, అమరజీవి, రమాబాయ్ అంబేద్కర్ జయంతి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో బీఎస్పీ పాలేరు డివిజన్ అధ్యక్షులు వెన్నెబోయిన రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ దేశంలో బడుగుబలహీన వర్గాల ప్రజలకు, ఆనాడు జరిగిన, వివక్షత, అణిచివేత, బానిసత్వం నుండి విముక్తి, కోసం, నిరంతరం జరిపిన పోరాటంలో అంబేద్కర్‌కి అన్ని విధాలుగా ఆమె మద్దతు నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీసి వీరస్వామి, అసెంబ్లీ ఇన్చార్జి బుర్ర ఉపేందర్ పాల్గొన్నారు.

గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ముదిగొండ

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో హత్ సే హత్ జోడో పాదయాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా మండల పరిధిలో వల్లాపురం, న్యూలక్ష్మీపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను మంగళవారం లాంచనీయంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తాటికొండ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు మేలు జరిగిందన్నారు. పేద దళిత, బడుగు బలహీన గిరిజన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజ్గర్, వల్లాపురం ఎంపీటీసీ తాటికొండ విజయ, నాయకులు గాలి చిన్ననరసింహారావు, పోతురాజు పురుషోత్తం, కోరుట్ల పద్మ, రమేష్, ఖాసిం బాబు, నల్లమోతు వెంకటరమణ, తన్నీరు వెంకటేశ్వర్లు, నాగేంద్ర బాబు, పాల్గొన్నారు.

గర్భిణీలకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని కొర్లగూడం ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 15 మంది గర్భిణీలకు బీపీ, షుగర్, రక్త శాతం పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకోవాలని, గర్భిణీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, నార్మల్ డెలివరీ వల్ల కలిగే ప్రయోజనాలు తెలియచేసి అవసరం లేని ఆపరేషన్ కాన్పుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఆర్థిక భారం గురించి వివరించారు. గర్భిణీలు అందరూ విధిగా కెసిఆర్ కిట్ లో నమోదు చేసుకొని ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేవతి, పబ్లిక్ హెల్త్ నర్స్ విజయశ్రీ, ఏఎన్ఎం అనిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-కల్లూరు

సద్గురు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు స్వాగతిస్తున్నాము. అదేవిధంగా ఈనెల 15న జరుగు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి రోజున అధికారికంగా సెలవు ప్రకటించాలని హనుమ తండా సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నీలాద్రి, దేవస్థానం బోర్డు డైరెక్టర్ బాలునాయక్, చందూలాల్, భూక్య రాము నాయక్, రాళ్ల బంజర రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గూగుల్ ప్రసాద్, గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు కేలూత్ కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

హలో అంగన్వాడి.. చలో హైదరాబాద్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల ఫిబ్రవరి 14 తారీఖున సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడి టీచర్లకు హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పిన్నింటి రమ్య పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని యం.వెంకటాయపాలెం సర్కిల్ ఆరెంపుల సర్కిల్ గోళ్ళపాడు సర్కిల్ పరిధిలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు జివి రత్నకుమారి, పుష్ప లలిత, రాధ, పద్మ, జై నాబి, అరుణ, కాంతా లక్ష్మి, యాదమ్మ, సి హెచ్ పుష్ప రేవతి, ఉమ శారద తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంపై ఫిర్యాదు

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

భూమి కొనుగోలు చేసిన వ్యక్తికి అమ్మిన వ్యక్తి డబ్బులు మొత్తం ముట్టినప్పటికి కొనుగోలు దారుడికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో కొనుగోలు దారుడు అమ్మిన వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్లు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పొన్నేకల్లు గ్రామానికి చెందిన సాదినేని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. తాను అదే గ్రామానికి చెందిన గుడవర్తి శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద నుండి గత నాలుగేండ్ల క్రితం రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశానని చెప్పారు. అట్టి భూమికి సంబంధించిన డబ్బులు మొత్తం శ్రీనివాస్‌కు చెల్లించానన్నారు. నాలుగేండ్లు గడుస్తున్నా శ్రీనివాస్ భూమిని మాత్రం రిజిస్ట్రేషన్ చేయడం లేదన్నారు. దీంతో మంగళవారం పల్లెగూడెం వద్ద తన ఫ్యాక్టరీలో ఉన్న గుడవర్తి శ్రీనివాస్ వద్దకు వెళ్లి భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరానని సతీష్ తెలిపారు. అనంతరం గుడవర్తి శ్రీనివాస్ రావుని సతీష్, అతని మనుషులు కలిసి కారులో ఎక్కించుకుని పొన్నేకల్లు గ్రామ పంచాయతీ వద్దకు తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని ఇర వర్గాల వారిని పోలీస్ స్టేషను కు తరలించారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

బీమా లోక్ అదాలత్ బాధితుల పాలిటి ధీమా కావాలి

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన లేదా కుటుంబ పెద్దను కోల్పోయిన వారిలో ధీమా నింపేదిగా భీమా లోక్ అదాలత్ ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషాతో కలిసి యునైటెడ్ ఇండియా భీమా కంపెనీకి సంబంధించిన రోడ్డు ప్రమాద కేసులను పరిష్కరించే నిమిత్తం ముందస్తు లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ ప్రక్రియ ముందుకి పది కేసులు రాగా అందులో 9 కేసులను పరిష్కరించారు. ఇందుకు సహకరించిన బీమా కంపెనీ అధికారి కంభంపాటి సంధ్యను న్యాయమూర్తి అభినందించారు. అదేవిధంగా బుధవారం న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై దాఖలైన కేసులను ముందస్తు లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జేఈఈలో రెజొనెన్స్ ప్రభంజనం

నవతెలంగాణ-ఖమ్మం

దేశ వ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2022-2023 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తమ ఆధిక్యాన్ని చాటుకొన్నారు. పరీక్షావిధానం మారినప్పటికి రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ పర్సెంటైల్ సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్ మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ, ఇంటర్‌తో పాటే ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. పీ.యువరాజ్ 99.54, ఎం.ప్రణవ్ 99.09,సచిన్ 98.96, కౌశిక్ 98.39, సాయి 98.20, లక్ష్మి సాయి 97.19, మౌక్తిక 97.14, జోషిక శివాని 95.75, రాజేష్ 95.03, వినయ్ 94.60 వంటి అత్యుత్తమ పర్సంటైల్ ల తో పాటు సుమారు 75 శాతం మంది పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ 2023 కు అర్హత సాధించారు.



జేఈఈ మెయిన్స్ ఫలితాలలో హార్వెస్ట్ విజయభేరి

నవతెలంగాణ-ఖమ్మం

మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అద్భుతంగా రాణించి, మంచి ఫలితాలను రాబట్టారని హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యం తెలియజేశారు. తమ కళాశాల నుండి ప్రస్తుత విద్యాసంవత్సరానికిగాను ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు జరిగే జెఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలకు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవగా 76 మంది అడ్వాన్స్ అర్హత సాధించారు. వీరిలో ఉదారపు మోహన్ సాయి. 99.106 పర్సంటైజ్‌తో ప్రథమస్థానంలో నిలిచాడని, తెల్లా చరణ్ తన్మయి 98,450 పర్సంటైజ్‌తో ద్వితీయ స్థానంలో, సి.హెచ్. శణ్ముఖ నిరూప్ 98,257 పర్సంటైల్ తో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ 95 శాతానికి పైగా పర్సంటైల్లు 13 పర్సంటైల్లు 26మంది విద్యార్థులు సాధించారన్నారు. మంది విద్యార్థులు, అలాగే 90 శాతానికి పైగా కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందిస్తూ జెఈఈ మెయిన్స్ రెండవ విడతలో కూడా మంచి పర్సంటైల్లు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

కంటి వెలుగు శిబిరంలో పోలీసులకు పరీక్షలు

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని అంబేద్కర్ నగర్, కొత్త వెంకటగిరి గ్రామాలలో మంగళవారం కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినట్లు రత్న మనోహర్ తెలిపారు. 256 మందికి కంటి పరీక్షలు చేసి 52 మందికి కంటి అద్దాలు అందజేశామన్నారు. బుధవారం నుండి మంగాపురం, రామచంద్రపురం గ్రామాలలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ సర్పంచ్ కిరణ్ కుమార్, కొత్త వెంకటగిరి సర్పంచ్ సంతోషం పాల్గొన్నారు.

గింజుపల్లి ఏసుదాస్ చౌదరికి నివాళులర్పించిన సర్పంచ్ బద్దం నిర్మల

తల్లాడ : మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గింజుపల్లి ఏసుదాసు చౌదరి(69) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బద్దం నిర్మల, మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి, విడిసి చైర్మన్ బద్దం కోటిరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

డీవైఎఫ్ఐ రాష్ట్ర యంగ్ ఉమెన్ కన్వెన్షన్ జయప్రదం చేయండి

డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఉష

మధిర : మధిర బోడేపూడి భవనంలో యంగ్ ఉమెన్ ముఖ్యులసమావేశం మంగళవారం జరిగింది. ఈ నెల 11న మధిర పట్టణలో యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వెన్షన్ సందర్భంగా జరిగే ర్యాలీ, సెమినార్‌ను జయప్రదంగా చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఉష పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.కె రోసినిఖాన్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించే విషయంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. నూతనంగా మధిర పట్టణ కన్వీనర్‌గా ఎన్నికైన తెల్రపోలు మానసకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులి సుజాత, మదవి కుమారి పార్వతి, దేవికి తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి :మండల కేంద్రంలోని గణపేశ్వరాలయ (శివాలయం) సన్నిధిలో మంగళవారం గణపేశ్వరాలయ నూతన పాలక వర్గ చైర్మెన్ కొక్కిరేణి వీరస్వామి, పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయ కమిటీ అభివృద్ధికు, అందరూ కృషి చేయాలని, మహా శివరాత్రి పర్వదినాన భక్తుల ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఉండాలని ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం ఈనెల 18న జరిగే మహా శివరాత్రి పండుగ విజయవంతం కోరుతూ ముద్రించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్ డిఎస్పీ ప్రతాప్ రెడ్డి, ఎంపిపి బానోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ సర్పంచ్ చెన్నా మోహన్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బిఆర్ఎస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, ఆసిఫ్ పాషా, సీతారాములు, వీరెల్లి నాగేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వల్లభనేని శ్రీనివాసరావు, నేరెళ్ల లక్ష్మణరావు మృతికి మాజీ మంత్రి సంభాని నివాళి

కల్లూరు : మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన వల్లబనేని శ్రీనివాసరావు, నేరెళ్ల లక్ష్మణరావు, మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ చుంద్రుపట్లలోని వారి వారి స్వగృహంలో పార్థివ దేహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని మనస్పూర్తిగా ప్రార్థించి, నివాళులు అర్పించారు. అనంతరం వారి తండ్రి వల్లబనేని భాస్కరరావుని కుటుంబసభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ షేమిమ్‌కు సన్మానం

మధిర : ఇటీవల రిపబ్లిక్ డే సందర్భంగా మధిర మండల పరిధిలోని కృష్ణాపురం ముస్లిం మైనార్టీ పాఠశాలల, కళాశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపల్ గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ ఎస్.కె షేమేమును మంగళవారం ఎంఈఓ. ఎం.ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇల్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జీవీఎం రాజు, సంక్రాంతి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-రఘునాథపాలెం

ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మనఊరు. మన బడి జిల్లాలో తొలి విడతలో 426 పాఠశాలలు ఎంపిక చేసి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. మంగళవారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో రూ.8.76 లక్షలు, గణేశ్వరం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.10.89 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం నూతన డెస్క్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే ధృడ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు - మన బడి (మన బస్తీ - మన బడి) ద్వారా నేడు గ్రామాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుత పథకం అని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పాఠశాలలను మూసివేసే పరిస్థితులు ఉన్న నాటి నుండి నేడు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్‌కు స్థానిక ప్రజాప్రతినిధులను సిఫారసు కోరుతున్న పరిస్థితి నేడు వచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యా విధానంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి పాఠశాలలను పటిష్ట పరచి, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు గుర్తించిన అన్ని పనులను మనఊరు మన బడి (మన బస్తీ - మన బడి) క్రింద పూర్తి చేసుకోవడంతో మంచి వాతావరణంలో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర్ శర్మ, ఎంపీపీ భుక్యా గౌరీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి వి.వీ అప్పారావు, ఆర్అండ్‌బీ ఈఈ శ్యాంప్రసాద్, తహసీల్దార్, నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి రామకష్ణ, సర్పంచ్ లు శ్యామ్ సుందర్, నీలిమ, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు, సర్వర్ మియా, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రైతు వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ రేపు బ్లాక్ డే

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి

బొంతు రాంబాబు

-అభివృద్ధి - ప్రజా సంక్షేమం విస్మరించిన కేంద్ర బడ్జెట్

- అర్థశాస్త్ర అధ్యాపకులు మోహన్ రావు

నవతెలంగాణ-ఖమ్మం

కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతు వ్యతిరేకమని గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే చర్యలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ పిలుపుమేరకు ఫిబ్రవరి 9న జరిగే బ్లాక్ డే రైతులు విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. ఖమ్మం సుందరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో కార్పొరేట్ వరం చేసేందుకు ప్రయత్నం జరిగిందని వ్యవసాయ పరిశోధన రంగానికి డబ్బులు కేటాయించకపోవడం విదేశీ పరిశోధనలపై ఆధారపడి వ్యవసాయ ఉత్పత్తిని కొనసాగించే దుస్థితికి ఈ బడ్జెట్ కారణమవుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు కోత పెట్టి గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతుందని ఎరువులు సబ్సిడీని కుదించి రైతులపై మరింత భారం పెంచి వ్యవసాయానికి రైతులను దూరం చేసే కుట్రకు వ్యతిరేకంగా రైతులందరూ ఉద్యమించాలని ఫిబ్రవరి 9న జరిగే బ్లాక్ డే కార్యక్రమంలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కేంద్ర బడ్జెట్ సంపూర్ణంగా అభివృద్ధి సంక్షేమం విస్మరించి కార్పొరేట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి.మోహన్ రావు అన్నారు. మధ్యతరగతి వర్గాలను ఊరడించేందుకు ఆదాయ పన్ను విధానంలో మార్పులు తెచ్చినట్లు ప్రకటించిన ఆచరణలో మధ్యతరగతి వర్గానికి మేలు జరగదని అన్నారు. కార్పొరేట్ టాక్స్ లు తగ్గిస్తూ పేదలపై బారాలు వేస్తున్నారని ఆహార సబ్సిడీ తగ్గించడం వల్ల దేశంలో మరింతగా ఆకలి సమస్య వస్తుందని అన్నారు. బడ్జెట్‌లో 20 శాతం వడ్డీలు చెల్లింపులకు సరిపోతాయని ఆదాయం లేకుండా ఖర్చు పెడతామని బడ్జెట్ లెక్కల్లో చూపారని దీని మూలంగా ప్రభుత్వ సంస్థలు ప్రయివేటీకరణ జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శి బిక్కసాని గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు చెరకుమల్లి కుటుంబరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, కుసుపూడి మధు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.



తీర్థాల జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మండలంలోని తీర్థాల సంఘమేశ్వరాలయంలో ఈనెల 18 నుండి జరగనున్న తీర్థాల మహాజాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని తీర్థాల ఆలయంలో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందళా మాట్లాడుతూ జాతరకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం జరుగుతుందని కావునా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతరలో తాగునీరు, స్నాన ఘట్టాలు తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వివిఐపి, విఐపిల కంటే సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడికక్కడ పార్కింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీపీ బస్వారెడ్డి, తహసీల్దార్ సుమ, తహసీల్దార్ కారుమంచి శ్రీనివాస్, ఎంపీపీ బెల్లం ఉమ, ఎంపీడీఓ అశోక్ కుమార్, సర్పంచులు బాలునాయక్, యండపల్లి రాధిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలు ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి : ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అర్హులైన 14 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజల సంక్షేమము అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. పేదల కోసం అనునిత్యం కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న కాలంలో ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న టీఆర్ఎస్ కార్యకర్త కుక్కల ఆదామును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీడీవో కే జమలారెడ్డి, తాసిల్దార్ ధార ప్రసాద్, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పున్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నంబూరు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, దండ పుల్లయ్య, వంగవీటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు రూ.5 వేల కోట్లకు పెంచాలి

ఆవాజ్ ఖమ్మం జిల్లా పధాన కార్యదర్శి మహ్మద్ గౌస్

నవతెలంగాణ-ఖమ్మం

ఆవాజ్ ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో షేక్ బాబు అధ్యక్షతన బుడిగెం కృష్ణమూర్తి భవనం యందు ఆవాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ బడ్జెట్ 5 వేల కోట్లకు పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా మైనార్టీ సంక్షేమానికి కేవలం 2,200 కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదని అన్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన 1702 కోట్లు కూడ పూర్తిగా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్‌లో కూడా పెద్దగా కేటాయించింది ఏమీ లేదన్నారు. మైనార్టీల సంక్షేమానికి కనీసం 5వేల కోట్లు కేటాయించి అందులో మైనార్టీ సంక్షేమానికి, మైనార్టీ కార్పొరేషన్‌కు 2000 కోట్లు విడుదల చేసి నిరుద్యోగులకు స్ట్రీట్ వెండార్స్‌కు చిన్న చిన్న వృత్తులు చేసుకొనేవారికి మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్.కె.మస్తాన్, మహమూడ్, ఖాదర్‌బాబా, సత్తార్, ఇజ్జార్, గౌస్, మీరా తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

తిరుమలాయపాలెం : ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పనికి కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేశారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర శ్రీనివాసరావు అన్నారు. తిరుమలాయపాలెంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. 30 కోట్ల మంది కూలీలకు ఉపయోగపడే బడ్జెట్ రెండు లక్షల కోట్లు కేటాయించ వలసి ఉన్నది కానీ కేవలం 60 వేల కోట్ల రూపాయల్ని కేటాయించి విస్మరించారన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

మధిర : ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా మధిర మండలం ఆత్కూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద దాతలు వెలగపూడి హనుమంతరావు, డాల్ కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాత వేమురి సునీల్ కుమార్, పట్టణ తెలుగుదేశం కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, హిమబిందు, రమాదేవి, ఇలాన్ ఇండస్ట్రీ అధినేత ఇరుకుల్ల బాలకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి పాఠశాలలో 10/10 సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో 2021-22 విద్యాసంవత్సరానికి 10/10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో 10/10 ఫలితాలు సాధించిన ఖమ్మం సత్తుపల్లి బ్రాంచ్ లకు సంబంధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమం పట్ల అమితా ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు కేవలం ఫలితాల్లోనే కాదు వారు ఎంచుకున్న ప్రతి రంగంలో నీతి నిజాయితీ మానవత్వం సమాజం పట్ల ప్రేమ కలిగి ప్రవర్తిస్తారని ఆ విధంగా వారు ఎదుగుతారని అన్నారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు వారి విద్య, మానసిక అభివృద్ధి మొదలైన అంశాల పట్ల యాజమాన్యం ఎల్లప్పుడూ శ్రద్ధ తీసుకుంటుందని విద్యాభిషేకమైన అంశాలే గాక విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడం కోసం విద్యార్థులతో కలిసి బోధన సిబ్బంది పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, అకాడమిక్ ఇంచార్జి ముస్తఫా, ఐఐటీ అకాడమిక్ ఇంచార్జి అశోక్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సందీప్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



జేఈఈ మెయిన్ ఫలితాలలో న్యూవిజన్‌దే అగ్రస్థానం

నవతెలంగాణ-ఖమ్మం

మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్ పరీక్ష - 2023 ఫలితాల్లో నగరంలోని న్యూ విజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు 99.9606569, 99.9405864, 99.9348762 వంటి అత్యుత్తమ పర్సంటైల్‌తో అదేవిధంగా సబ్జెక్ట్ వారిగా మ్యాథ్స్ 100/100, ఫిజిక్స్ 100/100, కెమిస్ట్రీ 100/100 పర్సంటైల్‌ను సాధించారని తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు మినహా ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని అద్భుత విజయం ఇది అని ఈ సందర్భంగా మరోసారి జిల్లా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. గత నెలలో జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జేఈఈ మెయిన్ - 1, 2023 ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు రోహిత్‌సాయి అన్వేష్ 99.9606569, రిత్విక్- 99.9405864, నీరజ్‌రెడ్డి - 99.9348762, వెంకట సాత్విక్ - 99.91482357, కే.భవ్య - 99.8259043, పీ.యూబ్యేందర్ - 99.7737518, కమలిక - 99.7567954,-ా లిఖిత్ పవన్ - 99.75368, వాాక్మఖచీ - 99.7250394, ఖ-ూాాంఔూాచీుుం - 99.6904966, చైతన్య - 99.6573747, భన్ను - 99.6299599, రోహిత్ - 99.5696626, సాయి శ్రీరామ్ - 99.4635193, శ్రావణి- 99.0314201 వంటి ఉత్తమ పర్సంటైల్ తో ఖమ్మంలోని ఏ ఇతర జూనియర్ కళాశాలలు సాధించని ఘన విజయాన్ని పొందిందని, అదేవిధంగా 99 పైగా పర్సంటైల్ 19 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. -ాబోయే జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్ మరియు నీట్ వంటి జాతీయ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్, డైరక్టర్ సి.హెచ్. గోపిచంద్ అభినంధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు మరియు అధ్యాపక బృందం పాల్గొని అభినందించారు.

'రాష్ట్రంలో వైయస్సార్ టిపి విజయం తథ్యం'

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్సార్ టీపీ అధికారంలోకి రావడం తథ్యమని వైయస్ వైయస్సార్ టిపి అధినాయకురాలు షర్మిలమ్మ వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హైదర్‌సాయిపేట, పడమటి తండ, జల్లేపల్లి, పాతర్లపాడు, చంద్రు తండ, సుబ్లేడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. షర్మిలమ్మ రాష్ట్ర పరిపాలనలో రైతులకు ప్రజలకు రాజన్న రాజ్యం తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీపీ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్, బానోత్ నాగ్య సాధు, బానోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో ఏడు గేదెలు మృతి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగిపడి ఏడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఖమ్మం రూరల్ మండలం, సీతారాంపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురం గ్రామానికి చెందిన మరికంటి ఉప్పలయ్య, నాగేశ్వరరావు, బ్రహ్మం, మహబూబా, మర్రి శ్రీను, కాంతమ్మ, కేతమ్మ తదితరులకు సంబంధించిన ఏడు గేదేలు మేతకు వెళ్లాయి. పోలాల్లో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగి వైర్ల కింద మేతమేస్తున్న గేదెలపై పడటంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల్లో రెండు సూడి గేదెలు, పాలు ఇచ్చేవి ఉన్నాయి. వాటి విలువ సుమారు ఒక్కో గేదె రూ.70 వేల నుండి లక్షవరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పశువైద్యాధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

పాతసెంటర్ ప్రాథమిక పాఠశాలకు ఎంపీ బండి రూ.50వేలు వితరణ

నవతెలంగాణ- సత్తుపల్లి

రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి సత్తుపల్లిలోని పాతసెంటర్ ప్రాథమిక పాఠశాలకు రూ.50వేలు వితరణ అందించారు. గత జూన్ నెలలో రాష్ట్ర అవతరణ సందర్భంగా సత్తుపల్లి ఓల్డ్ యూపీఎస్‌కు వచ్చిన బండి పాఠశాలకు రూ.50వేలు విరాళాన్ని ప్రకటించారు. అప్పుడు ప్రకటించిన ఆ విరాళానికి సంబంధించిన చెక్కును స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు బండి హైదరాబాద్‌లో అందించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సండ్ర ఆ నగదుకు సంబంధించిన చెక్కును పట్టణ బీఆర్ఎస్ బాధ్యులకు అప్పగించారు. మంగళవారం ఎంపీ బండి అందించిన రూ.50వేలు చెక్కును బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ ఛైర్మెన్ షేక్ ముబీనాకు అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే సండ్రకు, ఎంపీ పార్థసారధిరెడ్డికి ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం చిత్తలూరి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమరవరపు కృష్ణారావు, మందపాటి రవీంద్రరెడ్డి, నరుకుళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భక్త రామదాసు ద్వారా చింతల చెరువుకు నీరు అందించాలి

ఎమ్మెల్యే కందాళకు రైతు సంఘం నాయకులు వినతి

నవతెలంగాణ- కూసుమంచి



మండలంలోని పోచారం గ్రామంలో గల చింతలచెరువుకు భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా నీళ్ల అందించాలని రైతు సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ... భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని పోచారం గ్రామంలో చింతల చెరువుకు సాధ్యమైనంత త్వరగా నీరు అందించి చెరువు ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరు అందించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజు, మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చీరల రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, మండల నాయకులు కర్ల బాబు, పోచారం సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి ఆర్. వెంకటయ్య, రంగన్న పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సర్పంచ్

కూసుమంచి : జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి సర్పంచ్ రాయబారపు స్వాతి రమేష్ పాలాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈసారి దళిత బంధు పథకం కోసం ఏకంగా 17,700 కోట్లు బడ్జెట్ లో కేటాయించారు. దళితుల పట్ల సీఎం కేసీఆర్ కి అపారమైన ప్రేమ ఉందన్నారు.

CHANGE OF NAME

I, **PODAPATI SULOCHANA** W/o. (Late) **Vasireddy Satyanarayana Vara Prasad** (Old Name), R/o. H.No. 15-17-13,Flat No. 102 Raju Residency, Dwakara Nagar, Khanapuram Haveli, Khammam City & District. I have changed my name and hence forth Called as **VASIREDDY SULOCHANA,** W/o. Late **VASIREDDY SATYANARAYANA VARA PRASAD** (New Name) for all purposes.

మహారాజ శ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
ఖమ్మం
ఓ.యస్ నెం58 /2023

పిటీషన్
పనిత రమేష్ .....వాది
మరియు
1.పనితి రాములు
2.పనితి బాబు
3.పనితి ఏసులు
4.ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి ....ప్రతివాదులు
టు
ప్రతివాది నెం.4
ఇట్టి విషయం ఎవరికి సంబంధించినదైతే అట్టి వారికి

నోటీసు

పైన తెలిపిన వాది డిక్లరేషన్ దావా ఓ.యస్ నెం 58/2023 గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు-ఖమ్మం దావా ధాఖలు చేసియున్నారు. అట్టి దావాలో మీ హాజరు కొరకు **ది 15-2-2023 న వాయిదా ఉన్నది.**కావున అరోజు **ఉ॥గం॥10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని,న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలు తెలియజేయగల రు. లేనిచో సదరు కేసును మీకు పరోక్షంగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో //

చింతల వెంకట్
న్యాయవాది, ఖమ్మం
సెల్ 9347033904

రెవెన్యూ అధికారుల డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ

రెవిన్యూ అధికారుల డైరీని కలెక్టర్ అనుదీప్ మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించి, మాట్లాడారు. రెవెన్యూ పరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనలో నిర్వహించాల్సిన అంశాలపై చక్కటి సమాచారంతో డైరీ రూపొందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్న కల్యాణి, ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, ట్రెజరర్ రంగా ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ గన్యా, డీఆర్‌ఓ అశోక్ చక్రవర్తి, అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-టేకులపల్లి

నూతనంగా తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాలు-2022ను ఉపసంహరించుకోవాలని, పోడుభుములకు పట్టాలివ్వాలని తహసీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌ను ఏఐకేఎంఎస్ నాయకులు మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎట్టి నర్సింహారావు, గుగులోతు రామచంద్రు మాట్లాడారు. అడవి ప్రాంతంలో ఉన్న భూగర్భ వనరులను కార్పొరేట్ల పెట్టుబడిదారులకు ధారా దత్తం చేయడానికి, ఆదివాసి, అడవి ప్రాంత నివాసుల నుండి వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం అడవి సంరక్షణ నియమాలు 2022 తీసుకువచ్చిందని అన్నారు. ఇప్పటికైనా పోడు రైతుల అందరికీ పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి గుగులోతు రామచంద్రు, నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, చెంధ్యా, భద్రు, ఈర్య, రామకృష్ణ, వూకే ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అదనపు స్మశాన వాటిక ఏర్పాటు కోసం తీర్మానం

నవతెలంగాణ-అశ్వారావుపేట

మేజర్ పంచాయతీ అశ్వారావుపేట సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం సర్పంచ్ రమ్య అధ్యక్షతన నిర్వహించారు. ప్రస్తుతం నిల్వ నిధులతో పంచాయతీ బకాయిలు చెల్లించాలని, పంచాయతీ పరిధిలో ప్రస్తుతం మూడు స్మశాన వాటికలకు అదనంగా మరో వాటికకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని తీర్మాణం చేసారు. అంతే గాకుండా ఆక్రమణకు గురైన పంచాయతీ అంతర్గత వీధులను స్వాధీనం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఈఓ హరిక్రిష్ణ, ఉపసర్పంచ్ కేదార్ నాథ్, పాలకవర్గం సభ్యులు యు.ఎస్ ప్రకాశ్, లక్ష్మణ్ రావులు పాల్గొన్నారు.

అర్హులకు దళిత బంధును వర్తింపజేయాలి

నవతెలంగాణ-జూలురుపాడు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు కార్యక్రమం అర్హులైన దళిత యువతకు వర్తింపచేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లమల్ల చందర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడారు. దళిత యువత ఆర్థిక వనరులు లేక అనేక అవస్థలు పడుతున్నారని యువత ఉన్నతమైన చదువులు చదువుకొని ఉపాధి లేక ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం వలన ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సుఖమయం, సురక్షితం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

టీఎస్ ఆర్టీసి బస్సులో ప్రయాణం సుఖమయం, సురక్షితం అని తెలుపుతూ మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలో ఆర్టీసి ప్రజా రవాణా చైతన్య రథం ద్వారా కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆర్టీసి బస్సులో ప్రయాణం చేయడం ద్వారా కలిగి ప్రయోజనాలను కళారూపాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది యంవి.రావు, నభీలతో పాటు కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

దళిత బంధుకు నిధులు కేటాయింపు పట్ల హర్షణీయం

- బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రామకృష్ణ

నవతెలంగాణ-అశ్వాపురం

రాష్ట్ర బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి రూ.17 వేల 700 కోట్లు కేటాయించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దళితుల స్థితిగతులు మారాలని చేయూతనిచ్చే దళిత బంధు పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ దళిత బంధును రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం దళిత కుటుంబ లందరికీ విడతలవారీగా ఇస్తుందని అలాగే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఎక్కడా లేని విధంగా దళిత జర్నలిస్ట్ అందరికీ దళిత బంధు ఇస్తానని చెప్పడం చాలా సంతోషకరం అన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-బూర్గంపాడు

ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం బూర్గంపాడులోని సివిల్ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ నవీన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల హరీష్ యాదవ్ మాట్లాడుతూ మండల సంబధిత విద్యా హాస్టల్ సముదాయాలలోని విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. మండలంలోని పలు వసతి గృహాలు, గురుకులాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు జ్వరాలు బారిన పడుతున్నారని ఆయన అన్నారు. హాస్టల్స్, పాఠశాలలో శానిటైజేషన్ తదితర పరిశుభ్రత విషయాలలో సంబధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సంరక్షణకై మరింత చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, కిట్టు, కళ్యాణ్, సతీష్, సాయిరెడ్డి, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

- వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన మండల అధ్యక్షులు

నవతెలంగాణ-మణుగూరు

యువత అన్ని రంగాల్లో రాణించాలని టౌన్ అధ్యక్షులు అడపా అప్పారావు అన్నారు. మంగళవారం రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాలతో మున్సిపాలిటీకి పరిధిలోని కొండాపురం గ్రామంకు చెందిన యువతకి వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోశెట్టి రవి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రమేష్, విక్రమ్, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పినపాక



మండలంలోని చేగర్శల గ్రామానికి చెందిన మేడిశెట్టి సాయి ఇటీవల మృతి చెందడంతో ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాలు మేరకు మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం, బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, నరేష్, రామక్రిష్ణ రాజు, క్రిష్ణరెడ్డి, రాంబాబు, నర్సింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి నోచుకోని రాష్ట్ర బడ్జెట్

- కన్వీనర్ కొండపల్లి శ్రీధర్



నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్టణాభివృద్ధికి దోహదపడే విధంగా ఏమీ లేదని, ఇప్పటికే విద్యుత్ చార్జీల పెరుగుదల ఏసీడి విద్యుత్ చార్జీల భారంతో పట్టణ ప్రజలు తల్లడిల్లుతున్నారని పట్నం జిల్లా కన్వీనర్ కొండపల్లి శ్రీధర్ విమర్శించారు. పట్టణ ప్రగతి గత బడ్జెట్‌లో రూ.1394 కోట్లుగా, 2023-24 బడ్జెట్‌లో రూ.1474 కోట్లుగా ఉందని తెలిపారు. కేవలం రూ.80 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణానికి రూ.10,796.18 కోట్లు ఇచ్చారని, ఇప్పటి వరకు కేవలం రూ.1లక్ష ఇండ్ల నిర్మాణాం జరిగిందని ప్రభుత్వమే చెబుతుందని తెలిపారు. మిగిలినవి రూ.12 వేల కోట్లు బడ్జెట్‌తో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు ఏలాసాధ్యమవుతాయని ప్రశ్నించారు. జిల్లా కేంద్రం, కొత్తగూడెం పట్టణంతో పాటు ఇల్లందు, పాల్వంచ, మణుగూరు, మున్సిపాలిటీలలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు అందించలేదని చెప్పారు.

నిరుద్యోగ భృతి హామీని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- యువతని నిరాశపర్చిన రాష్ట్ర బడ్జెట్
- డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి పొందేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీనిచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గత బడ్జెట్‌లో నిధులు కేటాయింపులకే పరిమితమై ఖర్చు చేయలేదని సోమవారం ప్రకటించిన బడ్జెట్‌లో పూర్తిగా నిధులు కేటాయించకుండా యువతని మరోసారి మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వన్ టైం రిజిస్ట్రేషన్‌లో సుమారు రూ.28 లక్షల 40 వేల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారంతా ఉద్యోగాల కోసం ఎదురుచుస్తున్నారని ఉపాధి కల్పించేంతవరకు భృతి ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. అదేవిధంగా క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ప్రతి మండలానికి మిని స్టేడియాలను ఏర్పాటు చేస్తామని చెప్పి బడ్జెట్లో నిధులు కేటాయించలేదని అన్నారు. విద్యా, వైద్యా రంగాలకు నామమాత్రపు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ చైర్మెన్ పై తిరుగుబావుటా

విశాఖపట్నం వెళ్లిన అసమ్మతి కౌన్సిలర్లు

చల్లార్చడంలో ఎమ్మెల్యే విఫలం...?

నవతెలంగాణ-ఇల్లందు

మున్సిపాలిటీలోని పాలకవర్గంలో అసమ్మతి తీవ్ర రూపం దాల్చింది. 24 మంది కౌన్సిలర్లో 12 మంది విశాఖపట్నం వెళ్లినట్లు తెలిసింది. ఒక కౌన్సిలర్ భర్త ప్రముఖ మద్యం, రియల్ ఎస్టేట్ వ్యాపారి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలిసింది. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల అనంతరం జరిగిన సమావేశంలో కౌన్సిలర్ తమ వైపు తిప్పుకొని చైర్ పర్సన్‌గా పదవి చేపట్టేందుకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే హరిప్రియ దృష్టికి వచ్చి వారించడంతో మున్సిపల్ చైర్మన్‌గా దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక ఏడాది పాలకవర్గం సజావుగానే సాగింది. రెండేండ్లుగా చైర్మన్ వెంకటేశ్వరరావు కొందరు కౌన్సిలర్‌కు పొసగడం లేదు. అసమ్మతికి ప్రధాన కారణం మహిళా కౌన్సిలర్‌ల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వార్డుల పర్యటనల్లో కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకపోవడం, వన్ మెన్ షో గా చేయడం, అభివృద్ధి నిధుల కమిషన్లన్నీ ఒక్కడే నొక్కేయడం లాంటి ఆరోపణలు ఉన్నట్టు పట్టణంలో చర్చ సాగింది. దీంతో ఎన్నోసార్లు కౌన్సిల్లో రభస జరిగినట్లు తెలిసింది. ఎమ్మెల్యే హరిప్రియ, మార్కెట్ కమిటీ చైర్మన్ హర్సింగ్ నాయక్ కౌన్సిలర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి విభేదాలు సద్దుమనిగేటట్లు చేస్తూ వచ్చారు. ఇటీవల జరిగిన సమావేశంలో వార్డుకు అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అయినప్పటికీ పరిస్థితులలో మార్పు రాలేదు. అటు అసెంబ్లీ సమా వేశాలు నడుస్తుండడం, కౌన్సిల్ పదవి కాలం మూడేళ్ళు పూర్తి కావడంతో ముందడుగు వేశారు. మరోవైపు కౌన్సిలర్‌కు రూ.10 లక్షలు ఇస్తామంటూ ఆఫర్లు వచ్చినట్లు తెలిసింది. నివురుగప్పిననిప్పులా ఉన్న అసమ్మతి వర్గ కౌన్సిలర్లు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఇక చైర్మన్‌గా దమ్మలపాటి ఉండడానికి వీల్లేదంటూ పట్టు పడుతున్నారు. మున్సిపల్ పాలకవర్గ పరిపాలన మూడేళ్లు పూర్తయి నాలుగో సంవత్సరంలో అడుగు పెట్టడంతో అవి శ్వాస తీర్మానానికి అసమ్మతికి మంచి అవకాశం దొరికింది. సోమవారం గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఇవ్వడానికి ప్రయత్నిం చారు. కలెక్టర్ తీసుకోవడం లేదంటూ ధర్నాకు దిగారు. చివరికి కార్యాలయంలో అధికారులకు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఇచ్చారు. దీంతో తీవ్రమానస్తాపానికి గురైన అస మ్మతి వర్గం ఇల్లందు రాకుండా సోమవారం రాత్రి నేరుగా విశాఖపట్నం వెళ్లినట్లు తెలిసింది. ఎమ్మెల్యే హరిప్రియ, అధిష్టానం ఆదేశాలు పాటించకుండా అసమ్మతి వర్గం పాలకవర్గాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

చల్లార్చడంలో ఎమ్మెల్యే విఫలం...?

కౌన్సిలర్లను ఏకతాటిపై నడిపించి అసమ్మతిని చల్లార్చడంలో ఎమ్మెల్యే హరిప్రియ విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి పాలకవర్గంలో 24కు గాను 22 మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికీ అసమ్మతికుంపట్లు వెలుగుతున్నాయి. కలెక్టర్కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఇవ్వడమే రాష్ట్రంలో సంచలంగా మారింది. దీంతో ఎమ్మెల్యే హరిప్రియకున్న ఇమేజ్ తగ్గుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవైపు పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో పాటు బస్ డిపో ప్రారంభానికి సిద్ధమైంది. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లకు సిద్ధమవుతున్న వేళ అసమ్మతి రాగాలు రావడం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. హైదరాబాదులో బడ్జెట్ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే హరిప్రియ సమతే కౌన్సిలర్లతో చర్చించడానికి హైదరాబాదు రావాలని పిలుపునిచ్చినపట్టించుకోలేదనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఎమ్మెల్యే భర్త మార్కెట్ కమిటీ చైర్మన్ హరి సింగ్ నాయక్ హైదరాబాదు నుండి సోమవారం రాత్రి ఇల్లందుకు వచ్చి క్యాంపు కార్యాలయంలో చైర్మన్ దమ్మాలపాటితో మరి కొందరు కౌన్సిలర్లతో చర్చించినట్లు తెలిసింది. ఏమాత్రం రాజకీయ పరిజ్ఞానం లేని వారికి కౌన్సిలర్ టికెట్ ఇచ్చి గెలిపించినప్పటికీ ఎమ్మెల్యే హరిప్రియ, బీఆర్ఎస్ పార్టీ ఆదేశాలు పాటించకపోవడం సరికాదని అన్నట్లు తెలిసింది.



ఇల్లందు పురపాక సంఘం కార్యాలయం


ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ (ఫైల్)



డీఎండబ్ల్యూఓకు గుర్రాల చెరువు మహిళలు మొర

నవతెలంగాణ-అశ్వారావుపేట

మండలంలోని గుర్రాల చెరువు దళిత, యాదవ మహిళలు మంగళవారం అశ్వారావుపేట వచ్చిన జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి అధికారి సంజీవరావుకు తమ మొర వినిపించారు. ఈ మహిళలు వారి సమస్యలు పై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ అనుదీప్‌కు వినతి పత్రం అందించిన విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు మేరకు డీఎండబ్యుఓ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన హెచ్ఎం టి.వి అశ్వారావుపేట ప్రతినిధి సంకురాత్రి సతీష్ నేతృత్వంలో మహిళలు తమ సమస్యలు ఎవ్వరూ పట్టించుకోవడంలేదని తహశీల్దార్ కార్యాలయం సాక్షిగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరావు కలెక్టర్ ఆదేశాలు మేరకు ఇక్కడకు వచ్చానని, మరో వారం రోజుల్లో గుర్రాల చెరువు పరిధిలో ప్రభుత్వ భూములు గుర్తించి, సేకరించిన అనంతరం అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రేషన్ దుకాణం వెంటనే ఏర్పాటు చేయడానికి రెవిన్యూ శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అనంతరం స్థానిక ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తిని కలిసి వినతి పత్రం అందజేసారు. గత సంవత్సర కాలంగా ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు వేతనం రావడం లేదని ఫిర్యాదు చేసారు. ఆయన దీని పై పూర్తి విచారణ చేసి ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకొని బాధ్యులపై చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. గ్రామంలో ప్రధాన రహదారి పక్కన డ్రైన్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు, మారుతి నగర్‌లో ఒక రోడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంతమ్మ, పుష్ప, సునీతా, సంధ్య, లక్ష్మీ, శ్రీను, యారా నాగేశ్వరావు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : పీవో

నవతెలంగాణ-భద్రాచలం



గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ నిధుల ద్వారా గిరిజన గ్రామాలలో ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్మాణం చేపడుతున్న అన్ని రకాల పనులు త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణం పూర్తయిన జీపీఎస్ స్కూల్స్, పీహెచ్సీలు, గిరిజన భవనాలు, సంబంధిత అధికారులకు అప్పగించినప్పుడే పనులు పూర్తయినట్లు భావించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సంబంధిత డీఈ, ఏఈలకు సూచించారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో పనిచేయుచున్న డీఈ, ఏఈలతో గిరిజన గ్రామాలలో చేపడుతున్న ఇంజనీరింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ చర్ల మండలంలోని నారాయణపురం, వైరా, సుదిమల్ల కొమరారం, లక్ష్మీ నగర్ తండా, రోడ్లు నిర్మాణాలకు సంబంధించి పనులు సంబంధిత ఏఈలు త్వరితగతిన పనులు చేపట్టి రోడ్లు నిర్మాణం పూర్తి కావాలని, మొత్తం 78 రోడ్లు నిర్మాణం చేపట్టవలసి ఉన్నదని, ఫారెస్ట్‌కు సంబంధించి ఏమైనా అడ్డంకులు ఉంటే సంబంధిత ఎఫ్ఆర్ఓ, ఎఫ్‌డీఓ, తహసీల్దారులతో సంప్రదించి వారి సహకారం తీసుకొని క్లియరెన్స్ తీసుకొని పనులు పూర్తయ్యాలా చూడాలన్నారు. అలాగే తిరుమలాయపాలెంలో రెసిడెన్షియల్ పాఠశాల కాంపౌండ్ వాల్, వైరాలోని గిరిజం భవనం ఖమ్మంలోని ఎస్ఓఈ పాఠశాలల్లో మరమ్మతులను చేపట్టి పనులు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. కోయగూడెంలో సబ్ సెంటర్ నిర్మాణం చేపట్టి సంబంధిత వైద్యాధికారులకు అప్పగించాలని, గేట్ కారేపల్లిలో ఎల్‌టీఆర్ కేసుల్లో ఉన్న భూమిని ఆర్డీఓను సంప్రదించి పనులు ప్రారంభించాలని, గిరిజన గ్రామాల్లోని సబ్ సెంటర్లు, అంగన్వాడి భవనాలు, మామిడిపల్లి, పెద్ద మెడిసి లేరు, కూర్నపల్లి గ్రామాలలో ఉన్న మరమ్మతులో ఉన్న అన్ని సబ్ సెంటర్స్ త్వరగా పూర్తి చేయాలని, అలాగే అశ్వరావుపేట మండలంలోని పివి టీజీకి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్, పూసుకుంటలోని కమ్యూనిటీ హాల్ పనులు పూర్తయితే సంబంధిత గిరిజనులకు అప్పగించాలని, అలాగే కచనుపల్లి స్పోర్ట్స్ స్కూల్‌లో క్రీడలకు సంబంధించిన ట్రాక్, స్టేజి పనులు ఎంతవరకు పూర్తయ్యాయని సంబంధిత ఏఈని అడిగి తెలుసుకున్నారు. చిన్నపాటి పనులు ఏమన్నా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలంలోని బీఈడీ కాలేజీలో ఫ్లోరింగు, పెయింటింగు, కరెంటు సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించి తొందర్లో పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లోని జీపీఎస్ పాఠశాలలకు వేసిన పెయింటింగ్ సరిగా వేయలేదని తన దృష్టికి వచ్చిందని, పాఠశాలలకు అవసరమైన మరమ్మతులతో పాటు పెయింటింగ్ కూడా చాలా అందంగా వేయించాలని, అలాగే ప్రధానోపాధ్యాయుడి సహకారంతో ఆశ్రమ పాఠశాలలకు వచ్చే దారి బీటీ రోడ్లు ఉన్నచోట సీసీ రోడ్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, పాల్వంచ డీఈ రాములు, ఏఈ శ్రీకాంత్, భద్రాచలం డీఈ హరీష్, టి.ఏ శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలకు రోడ్ల ప్రతిపాదనలు రూపొందించాలి

ఆదివాసి మారుమూల గిరిజన గ్రామాలకు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టుటకు ఫారెస్ట్ వారి అడ్డంకి లేకుండా వారి అనుమతులతో గిరిజన గ్రామాలకు బీటీ రోడ్లు వేయవలసి ఉన్నందున, దానికి సంబంధించిన ప్రతిపాదనలు ఆర్అండ్‌బి శాఖ వారు రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఆర్అండ్‌బి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, జిల్లా ఆర్అండ్‌బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరుకున్న శ్రీ ముత్యాలమ్మ జాతర

- డప్పులు, సంబురాలతో పోతురాజుకు గంగ స్నానం
- ప్రేక్షకులను అలరించిన బాలనాగమ్మ (వైరైటీ బుర్రకథ)



నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండల కేంద్రమైన దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహెూత్సవములు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. జాతర ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఉదయం తూర్పుగోదావరి జిల్లా కూనవరం వాస్తవ్యులు ఇచ్చినటువంటి పట్టు చీరతో అమ్మవారి ఉదయం అలంకరణతో పాటు అభిషేకములు, పుష్పాలంకరణ, కుంకుమపూజలు అనంతరం అనంతరం పోతురాజుకు గోదావరి నీళ్లతో భక్తి శ్రద్దలతో గంగ స్నానం, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ తాళాలు, డప్పులతో సంబురాలు నిర్వహిస్తున్న సమయంలో గరుడ స్తంభం గంట మోగడాన్ని భక్తులు భక్తి శ్రద్దలతో వీక్షించారు. మధ్యాహ్నం అలంకరణ చర్ల మండలం గోగుబాక గ్రామ వాస్తవ్యులు సాగి వెంకటజగన్నాధరాజు, సౌదామణి, వారి కుమారుడు సిద్దార్థ రాజు ఇచ్చినటువంటి పట్టు చీరతో మద్యాహ్నం అలంకరణతో పాటు వారు అందజేసిన రూ.10,116లతో మద్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం అలంకరణ దుమ్ముగూడెం వాస్తవ్యులు బైరెడ్డి సీతారామారావు, లత వారి కుటుంబ సభ్యులు అందజేసిన పట్టు చీరతో సాయంత్రం అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ రోజు సుమారు 3 వేల మందికి అన్నదానం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి కళావేదిక వద్ద విజయనగరం జిల్లా వల్లంకి వారిచే నిర్వహించిన బాలనాగమ్మ బుర్రకథ ప్రేక్షకులను అలరించింది అనే చెప్పవచ్చు. సర్పంచ్ మడి రాజేష్, కార్యదర్శి సందీప్ ఆద్వర్యంలో గ్రామంలో ప్రత్యేక పారిశుద్య పనులు చేపడుతున్నారు. పోలీస్ శాఖ ఆద్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

11,12 తేదీల్లో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

- టీయూడబ్ల్యూ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజీ



నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫిబ్రవరి 11,12 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే జర్నలిస్టుల శిక్షణా తరగతులను విజవంతం చేయాలి టీయూడబ్ల్యూ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాసరావు కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలం, లోతువాగు పంచాయతీలోని రైతు వేదికలో టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లోజీ శ్రీనివాసరావు మాట్లాడారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఈనెల 11, 12 తేదీలలో రెండు రోజులపాటు జర్నలిస్టుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జర్నలిస్టుల శిక్షణా కార్యక్రమానికి మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రొఫెసర్ గంట చక్రపాణి, సీనియర్ ప్రొఫెసర్లు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

రెండు రోజుల శిక్షణ : కొత్తగూడెంలోని సింగరేణి మహిళా కళాశాలలో ఫిబ్రవరి 11,12 తేదీలలో రెండు రోజుల పాటు శిక్షణా తరగతులకు ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టుల యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులందరూ శిక్షణ తరగతులు హాజరయ్యేలా జిల్లా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ షఫీ, టెంజ్ జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, ప్రధాన కార్యదర్శి సిహెచ్‌వి. నరసింహారావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు చంద్ర నరసింహారావు, ఐజేయూ సభ్యులు గుర్రం రాజేష్, యూనియన్ గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ, అచ్చి ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడోయాత్రలో సున్నం నాగమణి

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



మండల కేంద్రంలో టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించారు. మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి సున్నం నాగమణి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర గురించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలు కోసం చేసే పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా సున్నం నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల్లో మాత్రమే ఆచరణలో ఉంటుందని చేతుల్లోకి వచ్చేసరికి కనపడటం లేదని, రాష్ట్రంలో ఎంతో మంది పేద ప్రజలు ఇళ్ళు లేక సంవత్సరాలు కొద్ది వేచి చూస్తున్న ఇంకా పేద వాడి ఇల్లు ఒక కల లాగే మిగిలిందన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ అని చెప్పి కనీసం 6 గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏకకాలంలో 2 లక్షలు మాఫీ చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీ సెల్ మండల అధ్యక్షులు జమలయ్య, చల్లా పుల్లయ్య, వెంకటేశ్వరావు, కృష్ణ, రాంబాబు, చెన్నారావు, శివ, మల్లేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ తెల్లం వెంకట్రావును పరామర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-భద్రాచలం

టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకట్రావును సీపీఐ(ఎం) నాయకత్వం మంగళవారం పరామర్శించారు. ఇటీవల అస్వస్థకు గురై ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చిన డాక్టర్ తెల్ల వెంకట్రావును పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎస్‌డీ ఫిరోజ్ తదితరులు పరామర్శించారు. త్వరగా కోలుకొని వైద్య సేవలు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 08 ఫిబ్రవరి 2023

ఎంపీఓను సస్పెండ్ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-పినపాక

పినపాక మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీఓ అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడటంతో పాటు మండల పంచాయతీ కార్యదర్శులను తీవ్ర వేధింపులకు గురి చేస్తుండటంతో వచ్చిన ఫిర్యాదు మేరకు సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో రెండు రోజుల క్రితమే సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి కూడా సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే.

వికలాంగులకే మొదటి ప్రాధాన్యత : డీఎస్పీ

- డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టీవీపీఎస్ సభ్యులు

నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచకు నూతనంగా విచ్చేసిన డీఎస్పి వెంకటేష్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన టీవీపీఎస్ సభ్యులు శాలువాతో సన్మానించి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, వీజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ వికలాంగులు వారికున్న అవకాశాలతో వారి ప్రతిభను అటెండర్ నుండే ఐఏఎస్ దాకా అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతున్నారన్నారు. వికలాంగులకు అనువుగా పోలీస్ స్టేషన్లో అదనపు సౌకర్యాలను కల్పించాలని అన్నారు. అనంతరం డీఎస్పి వెంకటేష్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలపడానికి విచ్చేసిన టీవీపీఎస్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగులకు మా శాఖ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు అబ్దుల్ నయిమ్, అల్తాఫ్, జురుబాబు, శీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం కొనసాగుతున్న దీక్షలు

- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్

నవతెలంగాణ-ఇల్లందు



39 నెలల పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని 35 రోజులుగా ట్రైబల్ వెల్ఫేర్ పీఎంహెచ్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల నిరవకధిక దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వజ్జ సురేష్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఆలెటి కిరణ్ కుమార్ అన్నారు. కార్మికుల శిబిరాన్ని మంగళవారం సందర్శించి, మాట్లాడారు. గత బడ్జెట్లో గిరిజన శాఖకు కేటాయించిన నిధులు ఏమైయ్యాయని ప్రశ్నించారు. వేతనాలు ఇవ్వాలని ఆకలితో అలమటిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. న్యాయంగా రావాల్సిన పెండింగ్ జీతాల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి రావడం ధనిక రాష్ట్రంలో దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ఆర్భాటంగా జనరంజక బడ్జెట్ అని బీరాలు పోతున్న వీరికి న్యాయంగా రావాల్సిన జీతం కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి రావడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నేతలు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కుంజ జయా, ఈసం కవిత, వర్సా సుధ, తాటి భారతి, ఈసం విజయ, శైలజ, బీజ్జ దీప, పాయం విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి
- కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ ఎం.కోటేశ్వరరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

అన్ని దానాలకంటే రక్తదానం మిన్న అని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ ఎం.కోటేశ్వరరావు యువతకు పిలుపు నిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ తలసెమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తదాన శిభిరం నిర్వహించడం సంతోషం అన్నారు. మీ రక్తదానంతో తలసీమియా వ్యాధిగ్రస్తుల జీవితకాలన్ని 20 రోజులు పెంచిన వారు అవుతారని చెప్పారు. ఫ్రెండ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. 9న కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ కోటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా ముందస్తుగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకుడు సిహెచ్.శ్రీకాంత్, ఎంపిటీసి సభ్యులు కొల్లు పద్మ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి. వీరన్న, పి.అశోక్ రెడ్డి, డి.విజయ్ కుమార్, బి హరికృష్ణ, బ్రహ్మానంద రెడ్డి, కె.సత్యనారాయణ, ఫౌండేషన్ సభ్యులు మహేష్, శివ, సిద్ధు, సాయి, సాయిరామ్, రోహిత్ తడినరులు పాల్గొన్నారు.







జేఈఈ మెయిన్స్ పేపర్-1 ఫలితాలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-ఇల్లందు

జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్స్ ఫస్ట్ సేషన్ పేపర్ -1 ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభజన సృష్టించారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపాల్ రామలింగేశ్వర రావు వివరాలు వెల్లడించారు. ఎంపీసీ విద్యార్థిని అనుముల నవ్య శ్రీ 83.43శాతం, పచ్చిపాల సందీప్ 73.2 33శాతం, ఎస్ శ్రావణ్ కుమార్ 52శాతం, వీరిని ఎంపీసీ అధ్యాపక బృందం అయిన మాథ్స్ సబ్జెక్ట్, అధ్యాపకులు సత్యనారాయణ, ఫిజిక్స్ సబ్జెక్ట్ అధ్యాపకులు ఏ.వీరభద్రం, కెమిస్ట్రీ అధ్యాపకురాలు కావ్యలను ప్రిన్సిపాల్ శ్రామలింగేశ్వర రావు అభినందించారు. స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ ఫలితాలతో ఐపీఈ మార్చ్ 2023 ఎగ్జామ్స్‌లో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆ సాధన కోసం స్టడీ అవర్స్ నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు.

గణిత ప్రతిభావంతులైన అక్క, తమ్ముడుకి యూత్ ఐ కన్ అవార్డు

నవతెలంగాణ-పాల్వంచ

గణితములో ప్రతిభావంతులైన అక్క, తమ్ముడు ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీకి చెందిన కోతగుండ్ల సాత్విక ముకుళ దేవి, కోతగుండ్ల హారెన్ ముకేశ్ కు ప్రతి సంవత్సరం తెలంగాణలో సుమన్ ఆర్ట్స్ థియేటర్ వారు అందిచే ప్రతిభ పురస్కారాల్లో హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో అన్ని రంగాలలోని ప్రతిభవంతులకు అందించే ప్రతిభ పురస్కరాలకు గాను గణితములో ప్రతిభావంతులైన (అక్క, తమ్ముడు) కు యూత్ ఐ కన్ అవార్డును తెలంగాణ తొలి మాజీ స్పీకర్ గౌరవ మధుసూదనాచారి, మాజీ మంత్రివర్యులు వేణు గోపాల చారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ తల్లిదండ్రులు కొత్తగుండ్ల రాములు రామకల క్రమశిక్షణతో తండ్రి కోతగుండ్ల రాములు జేఏఓ గతములో ఏపీఎస్ఈబి మోతుగూడెం స్కూల్ నందు గణిత శాస్త్ర బోధకుడిగా ఉండి చుట్టూ పక్కల గిరిజన విద్యార్థులకు గణిత బోధించి ఎంతమందిని ఉన్నత స్థాయికి తీసుకొచ్చారు. అదే విధంగా తండ్రి బాటలో వారి పిల్లలు కూడా చిన్నతనము నుండి గణితంలో బోధనలు చేస్తూ అనేక సార్లు డెమోలు (గణితంలో పాటలు) ఇస్తూ ఈ స్థాయికి చేరుకున్నందుకు పలువురు ప్రశంశించారు.



చాపకింద నీరులా ఎయిడ్స్

- మందులు వాడితే ఎక్కువ కాలం జీవించే అవకాశం
- డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జెవిల్.శిరీష

నవతెలంగాణ-కొత్తగూడెం

సమాజంలో ఏయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తుందని, ఏయిడ్స్ బారిన పడిన వారు సక్రమంగా మందులు వాడితే ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జెవిల్. శిరీష అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారి ఆద్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్, కూరగాయల మార్కెట్‌లో కళా జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాజాతను డిఎం అండ్ హెచ్ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా (హెచ్ఐవి) ఎయిడ్స్ బారిన పడిన వారు సక్రమంగా మందులు వాడితే ఎక్కువ కాలం జీవించే అవకాశముందని తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లా వివిధ ప్రాంతాలలో కళా జాతా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ ఫైజ్‌మొయిద్దీన్, డిపిఎంఓ టి.మోహన్, హెల్త్ ఎడ్యూకేటర్ టి.విజయ కుమార్, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రామ్ మేనేజర్ సత్య కుమార్, సెక్యూర్ ఎన్‌జీఓ బాధ్యులు రాజేంద్ర ప్రసాద్, స్టాఫ్ నర్స్ రాణి, సూపర్వైసర్ మధు, లింకు వర్కర్స్ పాల్గొన్నారు.

సమస్యలతో గుర్రాల చెరువు ప్రజానీకం

- తాగునీటి సరఫరా అస్తవ్యస్తం
- పారిశుధ్యం ప్రశ్నార్ధకం

నవతెలంగాణ-అశ్వారావుపేట




వేసవి సమీపించనేలేదు. కానీ మండలంలో నీటి ఎద్దడి ఛాయలు అపుడే పొడ చూపుతున్నాయి. మండలంలోని 2018లో నూతనంగా ఏర్పడ్డ గుర్రాల చెరువు పంచాయతీలో తాగునీటి సరఫరా సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ అనుదీప్‌కు పలువురు మహిళలు వినతి పత్రం అందజేసారు. మంగళవారం నవతెలంగాణ ఆ పంచాయతీ సందర్శించగా అక్కడ అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. 2017 వరకు మేజర్ పంచాయతీ అయిన అశ్వారావుపేటలో 16వ వార్డుగా గుర్రాల చెరువు, మారుతి నగర్‌లను పంచాయతీల పునర్విభజనలో భాగంగా 2018లో నూతన పంచాయతీగా ఏర్పాటు చేసారు. 2011 జనాభా గణాంకాలు ప్రకారం ఈ గుర్రాల చెరువు పంచాయతీ రెండు ఆవాసాలుగా, 234 గృహాలతో 896 మంది జనాభా ఉన్నారు. ప్రస్తుతం 8 వార్డుల పంచాయతీ. ఈ పంచాయతీ పన్నులు రూపేణా పొందే సాలు సరి ఆదాయం రూ.94 వేలు లోపు ఉంటుంది. ఎస్ఎఫ్‌సీ, టీఎఫ్‌సీ ద్వారా ప్రభుత్వం ఇచ్చే నిధులు రూ.1 లక్షా 6 వేలు మాత్రమే. ఈ పంచాయతీలో 2 బోరుబావులతో మోటార్లు ఉన్నాయి. నీటి ట్యాంక్‌లు 3 ఉన్నాయి. మిషన్ భగీరథ పథ కం ద్వారా నీటి సరఫరా ఉన్నప్పటికీ కలుషితం అయిన నీరు వస్తున్నాయని అక్కడి ప్రజానీకం ఆవేదన చెందుతున్నారు. పంచాయతీలో మొత్తం 21 వీధులు ఉన్నప్పటికీ ఒకే ఒక సిమెంట్ రోడ్డు నిర్మించారు. మురిక కాలువలకు సైతం ఒక ఒక చోట పక్కా డ్రైనేజీ మాత్రమే ఉంది. దీంతో పారిశుధ్యం నిర్వహణ మాత్రం అంతంత మాత్రమే అని చెప్పుకోవాలి. ఈ గ్రామంలో ప్రభుత్వ రేషన్ దుకాణం లేకపోవడంతో 3 కి.మీ దూరంలో ఉన్న అశ్వారావుపేటకు వెళ్ళి ఉచిత బియ్యం తెచ్చుకోవడానికి కనీసం రూ.50లు ఖర్చు అవుతుందని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ పంచాయతీలో 70 శాతం ప్రజానీకం దళితులు, వెనుకబడిన కులాలకు చెందిన వారే కావడంతో పూరి గుడిసెలలోనే అత్యధికులు జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవల అశ్వారావుపేటను నగర పంచాయతీగా రూపొందించడానికి జిల్లా అధికారులు కార్యాచరణ చేపట్టగా ఈ పంచాయతీకి సైతం అశ్వారావుపేట నగర పంచాయతీలో విలీనం చేయాలని పంచాయతీ తీర్మాణం చేయడం గమనార్హం.

అరకొర నిధులు, విద్యుత్ కొరత వేధిస్తున్నాయి



చిన్ని పంచాయతీ కావడంతో పన్నులు రూపంతో అల్ప ఆదాయం, ప్రభుత్వం ఇచ్చే అరకొర నిధులు అభివృద్ధి పరంగా వేధిస్తున్నాయి. ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చే గ్రాంట్ విద్యుత్ చార్జీలు, హరితం హారం, ట్రాక్టర్ నిర్వహణ కే సరిపోతుంది. దీంతో అభివృద్ధికి నిధులు లేక సతమతం అవుతున్నాం. మంచి నీటి సరఫరాకు సైతం తరుచూ సంభవించే విద్యుత్ అంతరాయం అడ్డంకిగా మారింది.

: సర్పంచ్ దుర్గయ్య

ఏజీహెచ్ఎస్ లక్ష్మీనగరంలో ఆయుష్ వైద్యశిబిరం

నవతెలంగాణ-దుమ్ముగూడెం



మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో గల గిరిజన బాలికల వసతి గృహంలో మంగళవారం ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ వైద్య ఆరోగ్య ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రవి నాయక్ ఆదేశాల మేరకు ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యాధికారిణి ఉషారాణి, నర్సాపురం ఆయుష్ వైద్యాధికారిణి జ్యోతిలు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా యోగా పై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కర పుస్తకాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయురాలు ధనసరి నాగమణి, పారా మెడికల్ సిబ్బంది కందుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడటమే విశాక్‌కు ఇచ్చే నివాళి

- విశాక్ 13వ వర్ధంతి సభలో వక్తల పిలుపు

నవతెలంగాణ-భద్రాచలం



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడటమే ఉస్సెల విశాక్‌కు ఇచ్చే నివాళి అని విశాక్ 13వ వర్ధంతి సభలో పలువురు వక్తలు అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ నందు విశాక్ 13వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భముగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి స్తూపం దగ్గర ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ చేశారు. చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే విశాక్ అకాల మరణం చెందినారని, ఆయన మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. పార్టీలో పని చేసేటప్పుడు యువజన సంఘం డీవైఎఫ్ఐలో ఉంటూ అతి చిన్న వయసులోనే 40 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారని అలాగే ఏఎంసీ కాలనీ ఏర్పాటు విషయంలో గాని అభివృద్ధి విషయంలో ఎంతో పాటుపడినరన్నారు. నేడు ఉన్న పాలక ప్రభుత్వాలు బడ్జెట్ల పేర్లతో ప్రజల సంపదనంతా కరిగిస్తున్నారని, ప్రజా వ్యతిరేక పరిపాలన కొన సాగిస్తున్నారని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని కులతత్వాన్ని రెచ్చగొడుతూ కాలం గడుపుతున్నద న్నారు. వుస్సెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వైవి రామారావు, పి.సంతోష్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు, డి.లక్ష్మి, యు.జ్యోతి, కుంజ శీను, జీవనజ్యోతి, శాఖా కార్యదర్శులు అల్లాడి సత్యవతి, కాకా రమణ, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించా

- జాతీయస్థాయిలో 19వ స్థానం సాధించా
- మహిళా కౌన్సిలర్లను అగౌరవపరచానని, భూ కబ్జాలు చేశాననడం అబద్ధం
- అవిశ్వాసం తీర్మానం నోటీస్ ఇవ్వటం బాధాకరం
- నవతెలంగాణతో మున్సిపల్ చైర్మెన్




నవతెలంగాణ-ఇల్లందు

నన్ను నమ్మి గెలిపించి పట్టణ ప్రథమ పౌరుడిగా నిలబెట్టిన ప్రజల కోసం పట్టణ అభివృద్ధికై నిలబడ్డాను. సీఎం కేసీఆర్, రైతు బంధు రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీష్, అజయ్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ సహకారం, ప్రోత్సాహంతో మూడేళ్ల కాలంలో మున్సిపాలిటీని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు నవతెలంగాణతో అన్నారు. కింది స్థాయి నుంచి వచ్చి కష్టపడి ఎదిగి 25 సంవత్సరాలుగా ఇల్లందు పట్టణంలో విద్యాసంస్థలు స్థాపించానని తెలిపారు. అనేకమంది విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేశానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌గా ఇచ్చిన భాధ్యతను రాత్రనక పగలనకా పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ అధికారులని, కార్మికులను సమన్వయం చేసుకుంటూ ఇల్లందు పట్టణాన్ని ఆదర్శంగా రాష్ట్రం మొత్తం ఇల్లందు వైపు చూసేలా చేశానని తెలిపారు. సహకరించిన అందరికీ ధన్యవాదాలు. కొంతమంది మహిళా కౌన్సిలర్లను అగౌరవ పరిచానని, ప్రభుత్వ భూమిని కబ్జా చేశానని ఆరోపణలు చేసి అనేక ఇబ్బందులు పెట్టినా, మానసికంగా కుంగదీసిననూ బ్లాక్ మెయిల్ చేసిననూ నిబద్ధత కలిగిన వ్యక్తిగా నాపై వచ్చిన ఆరోపణలపై అధికారులు 30 రోజుల పాటు నిర్వహించిన విచారణకు పూర్తిగా సహకరించానని తెలిపారు.

రాష్ట్రం ఇల్లందు మున్సిపాలిటీ వైపు చూసేలా చేశాం

అవినీతిని అరికట్టాం

2020-2021 స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో ఇల్లందు పురపాలక సంఘానికి జాతీయస్థాయిలో 19వ స్థానంలో నిలిపా. 2021-2022 స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో ఇల్లందు పట్టణానికి 18వ స్థానం తెచ్చా. జిల్లాస్థాయిలో మూడు సంవత్సరాలు వరుసగా ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు అందుకోవడడంలో కృషి చేశా. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిని చూసి రాష్ట్ర మున్సిపల్, రవాణా శాఖ మంత్రులు కేటీఆర్ పువ్వాడ చేత ప్రశంసలు అందుకొన్నాం. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసేందుకు ఇతర జిల్లాల నుండి ఇల్లందుకు వచ్చేలాగా చేశాం. సీడీఎంఏ కమిషనర్ ఇల్లందు పట్టణానికి వచ్చి అభివృద్ధి పనులు పరిశీలించి అభినందించారు. 26 డే సందర్భంగా ఉత్తమ మున్సిపాలిటీగా కలెక్టర్ చే ప్రశంస పత్రాలు అందుకున్నాము. కష్టపడి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకేనా ఈ అవమానాలు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

మూడేళ్లలో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి

దుర్గంధం వెదజల్లే బుగ్గవాగును ప్రక్షాళన చేశా. బుగ్గ వాగుకు ఆనుకొని ఉన్న 500 ఇండ్లను నీట మునగకుండా కాపాడాం. 24 వార్డులకు 41 వాహనాలు ఇంటింటికీ ప్రతిరోజు చెత్త సేకరించే ఏర్పాటు చేశాం. సేకరించిన



తడి చెత్తను ఎరువుగా మార్చేందుకు రాష్ట్రంలోనే అతిపెద్ద ఎరువు తయారీ కేంద్రాన్ని నిర్మించాం. జిల్లాలోని మొదటి ఫికల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మానవ వ్యర్థాల శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. సెంట్రల్ లైటింగ్ వెలుగులతో నేడు రాత్రి అందాలు ఇల్లందు పట్టణం సొంతం. సంవత్సరాల ఇల్లందు చరిత్రలో మొదటి వాటర్ ఫౌంటెన్ నిర్మించాం. పట్టణంలో ఏ ప్రాంతం కూడా అంధకారంలో ఉండకూడదు అని నూతనంగా 500 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వీధుల్లో లెట్లు వెలిగించాం. 13 సంవత్సరాలు ఖాళీగా పక్కకు పెట్టిన పాత వాహనాన్ని బయటకు తీసి వైకుంఠరథంగా మార్చి ఇల్లందు పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. కాలు కూడా పెట్టడానికి వీలు లేకుండా ఉండే స్మశాన వాటికను సకల వసతుల స్వర్గధామంగా మార్చిన ఘనత సాధించా.

కరోనా మహమ్మారి బారినపడి మరణించిన 38 మంది అంత్రక్రియలు నిర్వహించా. కరోన బారినపడి సతమతమవుతున్న వారి దగ్గరికి వెళ్లి ధైర్యం చెప్పాను. ప్రభుత్వ భూములు పరుల చెంతకు చేరనివ్వకుండా ఇల్లందు మున్సిపాలిటీకి 39 ఎకరాలు సేకరించాం. వారానికి ఒక్కసారి వచ్చే నీటి సరఫరాను రోజు విడిచి రోజు ప్రతి ఇంటికి సరఫరా, పురపాల సంఘానికి ఆదాయ వనరులు పెంచేందుకు వీధి వ్యాపారస్తుల సముదాయములు షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాం.

ప్రభుత్వం నిర్దేశించిన రుసుముతోనే పంపు కనెక్షన్లు, ఆన్ లైన్‌లోనే ఇంటి పర్మిషన్ తీసుకొని ఇల్లు నిర్మించుకోండని, ఇంటి నెంబర్లకు పెన్షన్లకు ఇతరములు ఏ అవసరాల కైనా ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వద్దని ప్రకటించి నడిపించాం. మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఆదుకున్నాం. కార్మికులకు రూ.8,500 జీతం నుండి 12,500 పెంచి మరల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రూ.15,500 పెంచి ప్రతినెల జీతాలు ఇస్తున్నాం. సంవత్సరాల ఇల్లందు చరిత్రలో మున్సిపల్ కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాం. ఈపీఎఫ్ పీఎఫ్ పునరుద్ధరించాం.

పట్టణాన్ని ఇంత అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కొంతమంది కౌన్సిలర్లు అభివృద్ధి జరగడం లేదని నాపై అవిశ్వాసం తీర్మానం కోసం నోటీస్ ఇవ్వటం భాదాకరం. నన్ను నమ్మి పార్టీ ఒప్పచెప్పిన బాధ్యతలను నెరవేర్చే క్రమంలో, నన్ను గెలిపించిన ప్రజల కోసమే ఆలోచించాను తప్ప ఇంకా ఏదో ఆశించి రాజకీయాలకు రాలేదన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే తప్పు అని ప్రశ్నించారు. సహకరించిన ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి, పట్టణ ప్రముఖులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన

నవతెలంగాణ-టేకులపల్లి



మండలంలోని కోయగూడెం, బేతంపూడి, టేకులపల్లి, పెగళ్ళ పాడు, ముక్కంపాడు, చింతోని చిలక తదితర గ్రామాలలో ఆయిల్ ఫామ్ సాగు పై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహనా సదస్సులు మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ మాట్లాడారు. పామాయిల్ దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసుకొనే స్థాయికి చేరాలని ప్రభుత్వము ఎస్టి, ఎస్సీ రైతులకు 100శాతం సబ్సిడీ, మిగతా వారికి 90 శాతం సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాదారుడు పాస్ పుస్తకం కలిగి, బోరు, కరెంటు వసతులు ఉన్న ప్రతి రైతు సాగు చేసుకోవచ్చన్నారు. ఎకరానికి రూ.1140 డీడీ డీహెచ్, ఎస్ఓ భద్రాద్రి కొత్తగూడెం ద్వారా చెల్లించి 57 మొక్కలు పొందవచ్చును అన్నారు. నాలుగో సంవత్సరంలో ఆయిల్ ఫామ్ గెలలు వస్తాయన్నారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు సంవత్సరానికి రూ.4200 చొప్పున రైతు ఖాతాకు జమ చేయబడనున్నాయని తెలిపారు. ఒక ఎకరానికి 57 మొక్కలు, డ్రిప్, ఎరువుల యాజమాన్యం కోసం రూ.50వేల రాయితీ కల్పించబడును అన్నారు. రైతులు వ్యవసాయ ఉద్యాన, ఆయిల్ ఫామ్ కంపెనీ వారిని సంప్రదించాలని తెలిపారు. మండల పరిధిలో అవకాశం ఉన్న రైతులు సద్దునా ఏం చేసుకోవాలని కోరారు. అనంతరం చింతొన్చిలక గ్రామంలో అరికట్ల శ్రీనివాస్‌కు 28 ఎకరాల సాగు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ పట్ల మైనార్టీలు సంతోషంగా ఉన్నారు

- బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అన్వర్

నవతెలంగాణ-కొత్తగూడెం



సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి రూ.2,200 కోట్లు కేటాయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు అన్వర్ అన్నారు. దేశవ్యాప్తంగా రూ.25 కోట్ల మైనార్టీలు ఉండగా వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.3,700 కోట్లు కేటాయిస్తే కేసీఆర్ రూ.2,200 కోట్లు కేటాయించి మైనార్టీల మనసులు దోచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని, బీఆర్ఎస్ స్థాపనతో దేశవ్యాప్తంగా మైనార్టీలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. బడ్జెట్‌లో మైనారిటీలకు ఎక్కువ మొత్తం నిధులు కేటాయించడంపై సీఎం కేసీఆర్‌కి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-మణుగూరు



గత కొంతకాలంగా మణుగూరు, పాల్వంచ సూర్యపేట, ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్న తురపాటి ప్రసాద్ విమ్ బంజర్‌కు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సీసీఎస్ ఇన్స్పెక్టర్ సీఐ వేణు చందర్రావు, ఎస్సై సురేష్, సీఐ ముత్యం రమేష్, ఎస్సై రాజ్ కుమార్, పురుషోత్తం, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు నమ్మదగిన సమాచారంతో మణుగూరులో పట్టుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద ప్రస్తుతానికి రెండు తులాల వెండి, రెండు తులాల బంగారు వస్తువులు రికవరీ చేసామన్నారు. వీటితోపాటు పాల్వంచ, సూర్యాపేట పరిధిలో చేసిన దొంగతనం బంగారపు వస్తువులను సుమారు 10 తులాలను త్వరలోనే రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యక్తిపై వ్యక్తిపై ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హసన్పర్తి, పాల్వంచ, మణుగూరు ఏరియాలలో సుమారు 30 వరకు దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. గతంలో హసన్పర్తి పోలీసు వారు, కాజీపేట పోలీసులు ఇతనిపై పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపించడం జరిగిందన్నారు. జైలు నుండి బయటకు వచ్చాక మళ్లీ పలు దొంగతనాలు చేస్తూ మణుగూరు పోలీసులకు పట్టు పడ్డాడని తెలిపారు.

NOTICE
IN THE COURT OF THE SPL. ASST. AGENTS TO GOVERNMENT AND SUB-DIVISIONAL MAGISTRATE (MOBILE COURT) AT BHADRACHALAM.
O.S. NO. 461/2022

Between :
Edupuganti Tagur Prasad ...Plaintiff
AND
To whom so ever it may concerned ....Defendants

WHEREAS the above named plaintiff have filed the suit for declaration of his rights of over the suit schedule Property.

If anybody having any objection directed to appear in person or through pleader before the aforementioned court on **09-02-2023 at 10.30 AM** in case of making dafault the matter will be heard and determined according to laws.

// By order of the Court//
SONDE MAHESH
Advocate
Bhadrachalam
Bhadradri Kothagudem Dist.
Cell : 8309329324

మహారాజశ్రీ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
ఓ.యస్.నెం.36/2023

బిట్వీన్ :
1) సయ్యద్ గౌసియా బేగం
2) సయ్యద్ సీమ
3) సయ్యద్ అయేష (is being minor Rep. by her mother and natural guardian plaintiff no.1).
......వాదులు

మరియు

1) సయ్యద్ షమీం బేగం, భర్త: అన్-నోస్, వయస్సు: 60 సం॥లు, వృత్తి: గృహిణి
2) సయ్యద్ షబ్బీర్ పాషా, తల్లి: సయ్యద్ షమీం బేగం, వయస్సు: 40సం॥లు, వృత్తి: ఆటో డ్రైవర్
3) సయ్యద్ జలీల్, తల్లి: సయ్యద్ షమీం బేగం, వయస్సు: 39 సం॥లు, వృత్తి: ఆటో డ్రైవర్
4) సయ్యద్ షరీఫా, భర్త: జావీద్, వయస్సు: 36 సం॥లు, వృత్తి: గృహిణి
R/o.9-2-66/1, గట్టాయిగూడెం, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
5) టు హూం సో ఎవర్ ఇట్ మె కన్సర్న్ (సర్వజనులకు) ......ప్రతివాదులు

టు,
ప్రతివాదులు:-
5) టు హూం సో ఎవర్ ఇట్ మె కన్సర్న్ (సర్వజనులకు)

పైన తెలిపిన వాదులు వారసత్వ ధృవీకరణ పత్రం గురించి పైన తెలిపిన న్యాయస్థానం యందు పైన తెలిపిన దావా దాఖలు చేసియున్నారు. అట్టి దావాపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో వారు **ది: 21-03-2023 తేదీన ఉ॥గం॥ 10:30 ని॥లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట వాయిదాకు హాజరై తమ అభ్యంతరములను మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ చెప్పుకోగలరు. లేని ఎడల మీ పరోక్షములోతీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

వాయిదా: 21-03-2023

//కోర్టు వారి అనుమతితో//

కొత్తగూడెం ఇట్లు
06-02-2023. **లక్కినేని సత్యనారాయణ**
కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

బలమైన మహిళా శ్రామికశక్తి

సరళా అహూజా... ఇంటి నుండే అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్నారు. ఒకప్పుడు ఫ్యాక్టరీలో కుట్టు పనిచేసిన ఈమె ఢిల్లీలోని తన ఇంట్లో షాహీ ఎక్స్‌పోర్ట్స్‌ను ప్రారంభించారు. నేడు ఇది భారతదేశంలో అతిపెద్ద ఎగుమతి సంస్థగా మారింది. అనేక అంతర్జాతీయ క్లయింట్లతో 65శాతం కంటే ఎక్కువ మంది మహిళలు కూడిన బలమైన శ్రామికశక్తిని కలిగి ఉంది. దీని ఎదుగుదల కోసం ఆమె చేసిన శ్రమ, కృషి గురించి నేటి మానవిలో...



స్ఫూర్తి

షాహీ ఎక్స్‌పోర్ట్స్ భారతదేశపు అతిపెద్ద దుస్తులు తయారీ సంస్థ. 1970ల ప్రారంభంలో దాని వ్యవస్థాపకురాలు సరళా అహూజా ఇంటి నుండి తాత్కాలిక యూనిట్‌గా ఇది ప్రారంభమైంది. నేడు 1,15,000 ఉద్యోగుల శ్రామిక శక్తిని కలిగి ఉంది. భారతదేశం అంతటా 51 కర్మాగారాల నుండి ఈ సంవత్సరం రూ. 8,244 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. అంతర్జాతీయ స్థాయిలో పెద్ద బ్రాండ్‌లను కలిగి ఉంది. ప్రస్తుతం సుమారుగా రోజుకు 10,000 ఆర్డర్లు పొందుతుంది.

కుట్టు ఆపరేటర్‌గా...

సరళా అహూజా వయసు ఇప్పుడు 86 సంవత్సరాలు. అనారోగ్యం కారణంగా రెండేండ్ల కిందట ఆమె తన పదవి నుండి రిటైర్ అయ్యారు. అయినా కంపెనీ విస్తరణ, అభివృద్ధి, కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉన్నారు. షాహీలో ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్ హెడ్‌గా ఆమె మనవడు అనంత్ అహూజా బాధ్యతలు చూస్తున్నాడు. ప్రస్తుతం ఆమెకు కాస్త జ్ఞాపకశక్తి తగ్గింది. అయినప్పటికీ మహిళల బలమైన వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడంలో, స్థిరమైన భవిష్యత్తు కోసం కృషి చేయడంలో షాహి ప్రణాళికలను ఆమె వివరిస్తుంది. 16 ఏండ్ల వయసులో వివాహం చేసుకున్న సరళ, 22 ఏండ్ల వయసులో ఒక కర్మాగారంలో కుట్టు మిషన్ ఆపరేటర్‌గా పని చేసేవారు. పని, ఇల్లు రెండింటినీ నిర్వహించడం కష్టంగా ఉండడంతో ఒక సంవత్సరం తర్వాత ఆ పని వదిలేశారు

చాలా కష్టపడాల్సి వచ్చింది

"అయితే నాకు ఇంటి నుండి పని చేయడానికి ఆర్డర్‌లు వచ్చాయి. అది నాకు దొరికిన మంచి అవకాశం. అతి తక్కువ కాలంలోనే యుఎస్‌కి ఎగుమతి చేయవల్సి వచ్చింది. ఆ ఆర్డర్‌ల కోసం దాదాపు 15 మంది వర్కర్లను నియమించుకున్నాను" ఆమె చెప్పారు. ఇది అంత సులభం కాదు. పని చేయడం కోసం ఆమె ఇంటికి వస్తున్న కార్మికులు, బయట చాయ్ తాగడం గురించి ఇరుగుపొరుగు వారు నిరంతరం ఫిర్యాదు చేశారు. కానీ కుటుంబం మద్దతుతో వచ్చిన ఆర్డర్‌లను పూర్తి చేయగలిగారు. దీనికోసం సరళ చాలా కష్టపడాల్సి వచ్చింది. షాహీ ఎదుగుదల వేగంగా ఉంది. రూ. 5,000 పెట్టుబడితో ఆమె 1974లో ఢిల్లీలోని రంజిత్ నగర్‌లో షాహీ ఉత్పత్తి యూనిట్‌ను నెలకొల్పారు. రోజుకు దాదాపు 200 ఆర్డర్లతో వ్యాపారం నేరుగా అమెరికా, యూరప్‌లకు నెట్‌వర్క్‌ల ద్వారా ఎగుమతి చేయబడింది. అర్జంట్ ఆర్డర్‌ల కోసం కొన్నిసార్లు అర్ధరాత్రి వరకు కష్టపడి పని చేయడం సరళకి గుర్తుంది.

షాహీ కొనసాగింపు...

ఆమెకు హరీష్, సునీల్ అనే ఇద్దరు కొడుకులు. వీరు కాస్త ఎదిగిన తర్వాత పాఠశాల, కళాశాల నుండి వచ్చి సాయంత్రం పూట తల్లికి సహకరించేవారు. మనవడు అనంత్ మాట్లాడుతూ "90వ దశకంలో మా నాన్న భారతదేశంలో వ్యాపారాన్ని మరింతగా విస్తరింపజేసే బాధ్యత తీసుకున్నారు. దాని దిగుమతులు చూసుకోవడానికి మా మామయ్య యుఎస్‌కి వెళ్లారు. అతి తక్కువ కాలంలోనే ఎగుమతులు బాగా పెరిగాయి" అన్నారు. షాహికి మొదటి నుండి మహిళతో కూడిన బలమైన శ్రామికశక్తి ఉంది. ఇది తీను మనస్ఫూర్తిగా తీసుకున్న నిర్ణయమని సరళ చెప్పారు.

మురికి వాడలకు వెళ్ళి

"నేను సమీపంలోని మురికివాడల్లోని ఇళ్లకు వెళ్లి నా దగ్గర పని చేయమని మహిళలను ప్రోత్సహించాను. ఇల్లు లేకుండా వీధుల్లో నివసిస్తున్న మహిళలు ఎందరో ఉన్నారు. నాతో కలిసి పని చేయండి మీ పిల్లలకు మంచి విద్య జీవితాన్ని అందించండి అంటూ వారికి అవగాహన కల్పించాను" అంటూ ఆమె అప్పటి రోజులు ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో స్థానికులు చాలాసార్లు ఆమెను బెదిరించారు. కానీ అవేవీ ఆమెపై పని చేయలేదు. నేడు షాహీ తన 1,15,000 బలమైన వర్క్‌ఫోర్స్‌లో 77,000 మంది మహిళలను కలిగి ఉంది. "లడ్కే షైతాన్ హోతే హైన్ (మగవారు చెడ్డవారు కావచ్చు)". వారు తమ స్త్రీలను కొట్టి వారి డబ్బు మొత్తాన్ని ఎత్తుకుపోయేరు. వాస్తవానికి 22 ఏండ్ల కిందట బెంగళూరులోని తన ఫ్యాక్టరీ ప్రాంగణంలో షాహీ మొదటిసారిగా ఏటీఎంని కలిగి ఉందని అనంత్ పంచుకున్నారు. మహిళలు నేరుగా వారి జీతాలను వారి ఖాతాల్లో జమ చేసుకోవచ్చు. వారి సంపాదనపై నియంత్రణ కలిగి ఉంటారు. అనంత్ 2012లో వ్యాపారంలో చేరాడు. పని అభివృద్ధి, విభిన్న అంశాల పట్ల ఆసక్తి ఎక్కువ.

మహిళలకు లైఫ్ స్కిల్స్ ప్రోగ్రామ్

2007లో షాహి మహిళా శ్రామిక శక్తి కోసం సరళ చూపిన మార్గంతో స్ఫూర్తి పొంది వారి కోసం వ్యక్తిగత జీవిత నైపుణ్యాల కార్యక్రమం, వ్యక్తిగత అభివృద్ధి, కెరీర్ మెరుగుదల (P.A.C.E.) కోసం పైలట్ చేసిన మొదటి కంపెనీగా షాహీ అవతరించింది. ఇది కమ్యూనికేషన్, టైమ్ మేనేజ్‌మెంట్, నిర్ణయాధికారం, సమస్య పరిష్కారం, కార్యాలయంలో వారంవారీ గ్రూప్ సెషన్ల ద్వారా ఆర్థిక అక్షరాస్యత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 75,000 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. షాహి తన P.A.C.E. స్థాయిని పెంచడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ కూడా. దాని ఫ్యాక్టరీలకు మించి మహిళలకు శిక్షణ ఇస్తుంది. ఇది గురుగ్రామ్‌లోని టెక్స్ ఫాస్టెనర్స్ జిప్పర్ ఫ్యాక్టరీలో కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం కార్మికులు మెరుగ్గా పని చేయడంలో సహాయపడిందని అనంత్ అంటున్నారు. ఉత్పాదకత పెరుగుదలకు దారితీసింది. షాహీలో తన కుమారులు, మనవళ్ల పని పట్ల తాను చాలా సంతోషంగా ఉన్నానని సరళ చెబుతున్నారు. ఆమె రెండేండ్ల కిందటి వరకు ప్రతిరోజూ ఫరీదాబాద్ ఫ్యాక్టరీని సందర్శించేవారు. కానీ అనారోగ్యం కారణంగా పదవీ విరమణ చేయాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం షాహీ రీసైక్లింగ్ దుస్తులపై దృష్టిపెట్టింది. సానుకూల పర్యావరణ ప్రభావాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. హానికరమైన రసాయనాల స్థానంలో ప్రత్యామ్నాయాలను వెదుకుతుంది. అలాగే మన్నికను పెంచడంపై దృష్టి పెట్టింది. ఒకసారి వాడి పాడైపోయిన తర్వాత ఆ ఉత్పత్తిలో ఉపయోగించిన పదార్థాల విలువ కోల్పోకుండా భద్రపరచబడుతుంది. తిరిగి మళ్ళీ పనిలోకి తీసుకురాబడుతుంది.

పర్యావరణ హితంగా...

"వనరులతో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి, వ్యర్థాలను బాగా ఉపయోగించుకోవడానికి, మరింత రీసైకిల్ చేయడానికి ఇది ఒక పెద్ద అవకాశం.



రీసైక్లింగ్ దుస్తులను తయారుచేసే ప్రతి ప్రక్రియ పర్యావరణ అనుకూలమైనది. ఇది పూర్తిగా జీవఅధోకరణం చెందుతుంది" అని అనంత్ చెప్పారు. అనంత్ సోదరుడైన ఆనంద్ అహూజా షాహీ రిటైల్ విస్తరణను నిర్వహిస్తున్నారు. ఇందులో భారతదేశంలో 35 నైక్ స్టోర్‌లు ఉన్నాయి. "మేము స్కేల్‌లో ప్రభావాన్ని కొనసాగించాలనుకుంటున్నాం. కార్మికులకు మంచి జీవితాలను ఇవ్వాలనుకుంటున్నాం. నాన్న వ్యాపారాన్ని చూసుకుంటున్నప్పుడు ఇంత పరిమాణంలో కంపెనీని నడుపుతున్న మహిళా పారిశ్రామికవేత్త మరొకరు లేరు. ఆ ఘనత కేవలం నానమ్మకే దక్కుతుంది. షాహీని నిర్మించడానికి ఆమె చాలా కష్టపడి పని చేసారు. దీన్ని ఇలాగే కొనసాగేలా చూడడం మా బాధ్యత, కర్తవ్యం" అన్నారు అనంత్.

– సలీమ

ఈ లక్షణాలుంటే...

వర్కింగ్ ఉమెన్

ఏ రంగంలోనైనా రాణిస్తున్న వారిని చూసినప్పుడు స్ఫూర్తి పొందడం సహజం. 'నేనూ అలా సాధించాలి' అనీ అనుకుంటుంటాం. మీరూ ఆ జాబితాలోని వారేనా? అయితే ఈ లక్షణాలను పెంపొందించుకోండి.. తిరుగులేని నాయకురాలవుతారు అంటున్నారు నిపుణులు.



- సాధారణంగా మహిళలకు ఎదుటివారిని కదిపి, మాట్లాడే స్వభావం ఎక్కువ. ఎవరితోనైనా ఇట్టే కలిసిపోగలరు. అయితే ఆఫీసు విషయానికి వచ్చేసరికే నోరు కట్టేసుకుంటారు. 'ఎందుకులే, ఏమనుకుంటారో' అని ఆగిపోతుంటారు. ఆ తీరే సరి కాదు. ఆలోచనలను ఇతరులతో పంచుకోవాలి. అప్పుడే మీ నైపుణ్యాలు, సామర్థ్యాలను ఇతరులు గుర్తించగలుగుతారు.
- నాయకులవ్వాలంటే ఎప్పటికప్పుడు కొత్తగా ఆలోచించాలి. నూతన పద్ధతుల గురించి తెలుసుకోవాలి, అనుసరించాలి. లాభ, నష్టాలను బేరీజు వేయడమే కాదు.. వాటి గురించి ఇతరులతోనూ చర్చించాలి. తీసుకునే ప్రతి నిర్ణయం సంస్థ లక్ష్యాలు, తోటివారి సమర్థత ఆధారంగా సాగేలా చూసుకోవాలి.
- నాయకులుగా మారాలంటే తోటివారితో సత్సంబంధాలు, బలమైన స్నేహితులుండాలి. నెట్‌వర్క్ పరిధినీ పెంచుకోవాలి. ఆఫీసన్నాక రాజకీయాలూ సాధారణమే. వాటిని తట్టుకోవడంలోనూ వీరు అండగా ఉంటారు. అలా కాకుండా 'నేను, నా' అనుకుంటూ సాగినా, స్వీయలాభం కోసమే చూసినా ముందుకు సాగలేరు. 'మన' అనుకొని బాధ్యత తీసుకోవాలి. కష్టానికి ముందుండాలి అప్పుడే 'లీడర్' అవ్వగలరు. తోటి మహిళలతో సానుకూల వాతావరణం ఏర్పరచుకోండి. వాళ్లకు తోడ్పాటునిస్తే.. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. మంచి నాయకురాలవ్వాలంటే ఈ మూడు నైపుణ్యాలు ఉన్నాయేమో చెక్ చేసుకోండి. అవసరమైతే నేర్చుకోండి. వీటితోపాటు నిర్ణయాలపై గట్టిగా నిలబడటం, రిస్క్ తీసుకోవడం కూడా అవసరం.

ఔషధ గుణాలు ఎన్నో...

ఆరోగ్యం

గమనించాలే కానీ చాలా రకాల ఔషధాలు మన పెరట్లోనే ఉంటాయి. అందులో మేలైనది కలబంద. దీంట్లో ఇతర పదార్థాలు కలిపితే తేలికగా బరువెలా తగ్గొచ్చో నిపుణుల సూచనలు తెలుసుకుందామా!



- రెండు చెంచాల కలబందని ఒక గ్లాసు నీళ్లలో, మూడుచెంచాల నిమ్మరసంతో కలిపి రోజూ ఉదయం పరగడుపున తీసుకోవాలి. ఇది తాగాక గంట వరకూ ఇంకేమీ తీసుకోకూడదు. అలా చేస్తే శరీరంలో ఉన్న మలినాలు తొలగిపోతాయి. పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. గ్యాస్ట్రిక్ ఇబ్బందులు ఉన్నవారు క్రమం తప్పకుండా తీసుకుంటే సమస్య అదుపులోకి వస్తుంది.
- కలబంద గుజ్జుని అల్లంతో కలిపి రోజూ ఒక గ్లాసు మధ్యాహ్న సమయంలో తీసుకోవాలి. అల్లంలోని యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఒత్తిడిని అదుపుచేస్తాయి. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి శరీరంలో తేమ నిల్వ ఉండేలా చేస్తాయి. ఈ గుణాలన్నీ కలబందతో కలిసినప్పుడు శరీరంలోని కొవ్వు తేలికగా కరిగిపోతుంది. కాలేయం, కిడ్నీ సంబంధిత సమస్యలూ దరిచేరవు.
- స్ట్రాబెర్రీలు శరీరంలోని మలినాలను తొలగిస్తాయి. వీటిని కలబంద, కమలా రసంతో కలిపి తాగితే...ఆరోగ్యకరంగా బరువు తగ్గొచ్చు. ఈ రెండింటిలోనూ తక్కువ కెలొరీలు ఉండటం వల్ల మధుమేహం ఉన్నవారూ తీసుకోవచ్చు.
- అయితే గర్భిణులు, చర్మ వ్యాధులున్నవారు, పాలిచ్చే తల్లులు... కలబంద తీసుకోకపోవడమే మంచిది. సాధారణ వ్యక్తులు కూడా ఈ రసం తీసుకోవటం వల్ల ఏమైనా సమస్యలొస్తే వెంటనే వైద్యులని సంప్రదించాలి. రోజూ ఒక గ్లాసు నీటిలో రెండు చెంచాల కలబంద రసాన్ని మాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

అదానీ మోసాలను విచారించాలి

- అదానీ-మోడీ పొత్తు బట్టబయలు :

రాజ్యసభలో సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్



న్యూఢిల్లీ: అదానీ మోసాలపై విచారణ చేయాల్సిన అవసరం ఉన్నదని సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మోడీ-అదానీ పొత్తును బట్టబయలు చేశారు. అదానీ నల్లధనం లావాదేవీలు, స్టాక్ ఫ్రాడ్‌లో ప్రభుత్వం భాగస్వామిగా ఉన్నదనీ, అందుకే జేపీసీ విచారణకు సిద్ధంగా లేదని విమర్శించారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ అదానీ మోసాలపై విచారణ అవసరమన్నారు. అదానీ ఆవు కంటే గొప్ప పవిత్రమైన ఆవు అయ్యాడనీ, నల్లధనాన్ని కాపాడేందుకు జాతీయత ముసుగు వేసుకున్నారని ధ్వజమెత్తారు. హిండెన్‌బర్గ్ నివేదికపై స్పందించడానికి వచ్చిన అదానీ అధికారి జాతీయ జెండా ముందు మాట్లాడారనీ, దేశభక్తిని కాపాడాలని పిలుపునిచ్చారని అన్నారు. అలా చెప్పిన గొప్ప వ్యక్తి ఆస్ట్రేలియా పౌరుడనీ, అదానీ బ్లాక్ మనీ డీల్ కొత్తది కాదని విమర్శించారు. గతంలో పనామా, ప్యారడైజ్, పండోర పేపర్లు విడుదలయ్యాయనీ, వీటిలో రెండు మనీలాండరింగ్ పేపర్ కంపెనీలకు సంబంధించినవి ఉన్నాయని అన్నారు. అందులో అదానీ సన్నిహితుడి పేరు కూడా ఉన్నదనీ, 1989లో ఒక వ్యాపారవేత్తతో కుమ్మక్కై ప్రభుత్వం పడిపోయిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వాన్ని అదానీ కూల్చేస్తాడనీ, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందనడానికి అదానీ ఎఫ్‌పీవో ఉపసంహరణే నిదర్శనమని పేర్కొన్నారు.

కేరళలో బీజేపీ అత్యాశే..

కేరళలో ఐదు లోక్‌సభ సీట్లు గెలుచుకోవాలన్న బీజేపీ కోరిక అదానీ అత్యాశ లాంటిదని జాన్ బ్రిట్టాస్ ఎద్దేవా చేశారు. కేరళలో బీజేపీని గెలిపించాలని ప్రకాశ్ జవదేకర్ బయలుదేరారనీ, ఆయన బూట్లు మాయమవడమే తప్ప మరో గత్యంతరం లేదని బ్రిట్టాస్ అన్నారు. కేరళను సోమాలియా అని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆరోపించిన వారు ఇప్పుడు సీట్ల కోసం పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళ సంస్కృతిని కూడా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

మోడీ-అదానీ బంధమేంటీ..!

(మొదటిపేజీ తరువాయి)

సాధిస్తున్నారు? ఎన్నడూ ఎందుకు విఫలమవడం లేదు? ఏమిటి ఆ మాయాజాలం? ఏమిటి ఈ సంబంధం? అని వారు తనను అడిగారన్నారు. మోడీ, అదానీ ఓ విమానంలో ప్రయాణిస్తున్నట్లు కనిపించే ఫొటోను ఆయన ప్రదర్శించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకునీ, ఇటువంటి పోస్టర్లు సభ గౌరవానికి తగినవి కాదన్నారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ, ఇది కేవలం ఓ ఫొటో అనీ, పోస్టర్ కాదని అన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) విషయంలో రాజకీయాలు చేస్తున్నారని మోడీ ఆరోపించారనీ, అయితే అదానీకి కాంట్రాక్టులు ఇచ్చారనేది నిజమని పేర్కొన్నారు.

రక్షణరంగంలో అనుభవంలేకపోయినా...

రక్షణ రంగంలో అదానీకి అనుభవం లేకపోయినా నాలుగు డిఫెన్స్ కాంట్రాక్టులను అప్పగించారన్నారు. అదానీ ఎన్నడూ డ్రోన్లను తయారు చేయలేదనీ, హెచ్‌ఏఎల్ వాటిని తయారు చేసిందని చెప్పారు. మోడీ ఇజ్రాయెల్ వెళ్లిన తరువాతే.. అదానీకి ఆ కాంట్రాక్టు దక్కిందని అన్నారు.

నాడు అదానీ విమానంలో..నేడు మోడీ విమానంలో...

ఒకప్పుడు అదానీ విమానంలో మోడీ ప్రయాణించేవారనీ, ఇప్పుడు మోడీ విమానంలో అదానీ ప్రయాణిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం అంతకు ముందు గుజరాత్‌కు సంబంధించినదనీ, ఆ తరువాత భారత దేశానికి సంబంధించినది అయిందనీ, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి చేరిందని అన్నారు. గడచిన ఇరవయ్యేండ్లలో బీజేపీకి అదానీ ఎంత విరాళాల రూపంలో ఇచ్చారనీ, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎంత ముట్టజెప్పారని నిలదీశారు.

శ్రీలంకలోనూ..

2022లో శ్రీలంక పార్లమెంటరీ కమిటీతో ఆ దేశ విద్యుత్తు బోర్డు చైర్మెన్ మాట్లాడుతూ విండ్ పవర్ ప్రాజెక్టును అదానీకి ఇవ్వాలని ప్రధాని మోడీ తనపై ఒత్తిడి తీసుకొచ్చారని శ్రీలంక దేశాధ్యక్షుడు రాజపక్స చెప్పినట్టు తెలిపారన్నారు. ఇది మన దేశ విదేశాంగ విధానం కాదనీ, ఇది కేవలం అదానీ వ్యాపారం కోసం విధానమని దుయ్యబట్టారు. ప్రధాని మోడీ ఆస్ట్రేలియా వెళ్తారనీ, మాయ చేసినట్టు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అదానీకి 1 బిలియన్ డాలర్ల రుణం ఇస్తుందని అన్నారు. ఆ తరువాత మోడీ బంగ్లాదేశ్ వెళ్తారనీ, అదానీతో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డ్ 25 ఏండ్ల కాంట్రాక్టు కుదుర్చుకుంటుందని అన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచనతోనే అగ్నివీరులు..

అగ్నివీరుల నియామక పథకం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఆలోచనల నుంచి వచ్చిందని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్లు తనతో చెప్పారన్నారు. ఆయుధాలను ఉపయోగించడంలో వేలాది మందికి శిక్షణ ఇస్తున్నామని, నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో వారు సాధారణ పౌరులుగా సమాజంలోకి వస్తున్నారని వారు తనకు చెప్పారన్నారు. ఈ ఆలోచన వెనుక జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఉన్నారని కూడా వారు చెప్పారన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి రాష్ట్రపతి ప్రసంగంలో లేవన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రజలు తనకు చెప్పిన సమస్యలేవీ ఈ ప్రసంగంలో కనిపించలేదన్నారు.

అదానీ అంశంపై అట్టుడికిన రాజ్యసభ...
ప్రతిపక్షాల వాకౌట్

అదానీ వ్యవహారం చర్చకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోడాన్ని రాజ్యసభ అట్టుడికింది. మోడీ సర్కారు తీరును వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభ గంటపాటు వాయిదా పడింది. అంతకుముందు ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో 16 ప్రతిపక్షాలు భేటీ అయ్యాయి. ఆప్, బీఆర్‌ఎస్ మినహా మిగిలిన పార్టీలన్నీ పార్లమెంట్ వ్యవహారాల్లో పాల్గొనడానికి అంగీకరించాయి. ఈ సమావేశంలో కాంగ్రెస్, డీఎంకే, సమాజ్ వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్ (యునైటెడ్), సీపీఐ(ఎం), సీపీఐ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శివసేన, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, కేరళ కాంగ్రెస్, విడుతలై చిరుతైగల్ కట్చి తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు. దీంతో ఉభయ సభల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది.

లోక్‌సభలో సతీ సహగమన వ్యాఖ్యలపై దుమారం

లోక్‌సభలో సతీ సహగమన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో చర్చను చేపట్టారు. బీజేపీ ఎంపీ చంద్రప్రకాశ్ జోషి రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీ సహగమనం ఆచారాన్ని కీర్తిస్తూ వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా దుమారం చెలరేగింది. ఆ సమయంలో డీఎంకే ఎంపీ ఎ రాజా, సిపి జోషి కుర్చీ వైపు పరిగెత్తుకుంటూ వెళ్లారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు.

బడ్జెట్‌లో కేరళకు అన్యాయం

- సీపీఐ(ఎం), సీపీఐ ఎంపీల ధర్నా



కేంద్ర బడ్జెట్‌లో కేరళకు అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం), సీపీఐ ఎంపీలు ధర్నా చేపట్టారు. పార్లమెంట్ ఆవరణంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వామపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. కేరళ పట్ల వివక్షత తగదని సీపీఐ(ఎం) పార్లమెంటరీ పార్టీ నేత ఎలమారం కరీం విమర్శించారు.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల హవా

న్యూఢిల్లీ : దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించిన జేఈఈ మెయిన్ తొలి విడత ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. ఎన్‌టీఏ విడుదల చేసిన పేపర్ -1 (బీఈ/బీటెక్) ఫలితాల్లో టాప్ -20 విద్యార్థుల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే ఐదుగురు ఉన్నారు. దేశవ్యాప్తంగా 20మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా.. ఆ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన

వావిలాల చిద్విలాస్ రెడ్డి, దుగ్గినేని వెంకట యుగేశ్, గుత్తికొండ అభిరామ్, బిక్కిన అభినవ్ చౌదరి, అభినీత్ మాజేటి నిలిచి తమ సత్తాను చాటుకున్నారు.

20మందికి 100 పర్సంటైల్.. టాపర్ల జాబితా ఇదే..

ఈ ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు వివిధ తేదీల్లో జరిగిన జేఈఈ మెయిన్- 2023 తొలి విడత పరీక్షలు రాసేందుకు దేశ వ్యాప్తంగా దాదాపు ఎనిమిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే. ఏప్రిల్ 6 నుంచి 12వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరగనున్నాయి. తొలి విడత రాసిన విద్యార్థులు.. రెండో విడతకు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్ష తర్వాత ఎన్‌టీఏ ఆల్ ఇండియా ర్యాంకుల్ని ప్రకటిస్తుంది. ఆ తర్వాత విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రవేశాల ప్రక్రియను చేపట్టనున్నారు.

సీతారామ పూర్తయ్యేనా...?

(మొదటిపేజీ తరువాయి)

నీటిని ఎత్తిపోసేలా డిజైన్ చేశారు. 9,000 క్యూసెక్కుల ప్రవాహంతో ప్రతి వానాకాలం సీజన్‌లో 70.40 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మూడు జిల్లాల్లో 3,28,853 ఎకరాల నూతన ఆయకట్టు, 3,45,534 ఎకరాల నాగార్జునసాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేసేలా ప్రతిపాదించారు. నాలుగు పంపుహౌస్‌ల ద్వారా నీటిని ఎత్తిపోస్తారు. ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతాంగానికి ఎకరానికి రూ.8 లక్షల నుంచి రూ.18లక్షల వరకు అవార్డు ప్రకటించారు. ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్ సమీపంలో ఉన్న నిర్వాసిత రైతులకు రూ.18లక్షల పరిహారంగా చెల్లించాలని నిర్ధారించారు. ఇంకా పలువురు రైతులకు ఈ పరిహారం అందలేదు. ఖమ్మం జిల్లాలో కొత్త ఆయకట్టు 1,62,083 ఎకరాలు కాగా ఎన్నెస్పీ కెనాల్‌తో స్థిరీకరించే ఆయకట్టు 2,96,925 ఎకరాలు, మొత్తం 4,59,008 ఎకరాలకు జిల్లాలో నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో కొత్త ఆయకట్టు 9,196 ఎకరాలు, స్థిరీకరించే ఆయకట్టు 5,674 ఎకరాలుగా మొత్తం 14,870 ఎకరాలుగా ప్రతిపాదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు పూర్తయిన పనులు ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో మాత్రం స్తబ్దుగా కొనసాగుతున్నాయి.



ఈ ఏడాదిలో పూర్తవడం కష్టమే..!

బడ్జెట్‌లో ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నట్టుగా ఈ ఏడాది సీతారామ ఎత్తిపోతల పథకం పనులు పూర్తవడం కష్టమేనని నీటిపారుదలశాఖ నిపుణులు చెబుతున్నారు. ఎంత శరవేగంగా పనులు చేపట్టినా ఈ ఏడాది ప్రాజెక్టు అందుబాటులోకి రాకపోవచ్చుంటున్నారు. కొన్ని ప్యాకేజీల్లో పనులు ఇంకా ప్రారంభించనే లేదు. 13, 14 ప్యాకేజీల్లో పనులు మొదలు పెట్టలేదు. 15, 16 ప్యాకేజీల్లో అక్కడక్కడా మొదలయ్యాయి. ఈ ప్యాకేజీలో 250 మందికి పైగా రైతులకు చెందిన 1012 ఎకరాలకు రూ.150 కోట్ల వరకు పరిహారం చెల్లించాల్సి ఉంది. ఈ ప్యాకేజీలో అండర్ టన్నెల్ నిర్మాణం చేపట్టేందుకు ఇంజనీరింగ్ నిపుణులు సూచన చేశారు. ప్రస్తుతం ఈ ఫైల్ సీఎం కేసీఆర్ దగ్గర పెండింగ్‌లో ఉంది. పరిహారం కోసం పలు సందర్భాల్లో నిర్వాసిత రైతులు రోడ్డెక్కారు. పూర్తిస్థాయిలో పరిహారం కూడా అందని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు ఏడాదిలో అందుబాటులోకి రావడం దాదాపు అసాధ్యమే. ఎంత శరవేగంగా పనులు చేపట్టినా ఏడాదికి పైనే సమయం పట్టే ఆస్కారం ఉంది. ప్రస్తుతం పనులు కొనసాగుతున్న తీరును బట్టి చూస్తే ఇంకో రెండు, మూడేండ్లయినా అందుబాటులోకి రాకపోవచ్చని ప్రభుత్వ యంత్రాంగం నుంచి వినిపిస్తున్న మాట.

పరిహారం చెల్లించాలి..

– కొప్పుల రామిరెడ్డి, బీరోలు నిర్వాసితుడు



సీతారామ ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం ఎకరానికి రూ.18.50 లక్షలుగా నిర్ధారించారు. వాస్తవానికి ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే ఇవి ఏమాత్రం సరిపోవు. ఈ పరిహారం కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో నిర్వాసితులందరూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఏడాదిన్నర కిందట పరిహారం కోసం కలెక్టర్‌ను కలిస్తే వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. పర్సంటేజీ తీసుకుని కొందరు రైతులకు పరిహారం ఇచ్చిన ఉదంతాలు ఉన్నాయి. కొంతకాలంగా టన్నెల్ ప్రతిపాదన ముందుకు వచ్చింది. సొరంగం వస్తుందో.. రాదో తెలియదు. కానీ భూమి సేకరించి పరిహారం ఇవ్వకపోవడంతో మేము అవస్థలు పడుతున్నాం.

మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి



(మొదటిపేజీ తరువాయి)

దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్మించే సమయంలో కొన్ని పెద్ద సంస్థలకు బాధ్యతలు అప్పజెప్పిందని, ఈ సమయంలో కార్మికులకు ఆయా సంస్థలే వేతనాలు చెల్లిస్తున్నాయని చెప్పారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిర్వహణ నిమిత్తం ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకున్న సంస్థలు కార్మికులకు మాత్రం తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల్లో పని చేసే కార్మికుల స్థితిగతులను పట్టించుకునేందుకు మంత్రులకు ఎవరికీ బాధ్యతలు లేకపోవటంతో ముఖ్యమంత్రే స్వయంగా చూడటం వల్ల.. ఆయనకు సమస్యలను వివరించే అవకాశం రావడం లేదని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణ, వాటి నిర్వహణ బాధ్యతలను బడా పారిశ్రామికవేత్తలకు అప్పజెప్పడంతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కార్మికుల విషయమై సంబంధిత అధికారులను ఎన్ని పర్యాయాలు అడిగినా సమస్యలు పరిష్కారం కానందున ఈ ధర్నా చేయాల్సి వచ్చిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్, పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు, లైన్ పెట్రోల్ అలవెన్స్, ద్విచక్ర వాహనాల అందజేయడం.. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలన్న డిమాండ్లపై వెంటనే స్పందించి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే మార్చి నెలలో 48 గంటల నిరవధిక సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు రాము, మహేష్, కుమార్, శ్రీనివాస్, బుట్టో తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో అగ్రగామిగా తెలంగాణ

అంతర్జాతీయ క్రీడా యవనికపై ఇటీవల తెలంగాణ క్రీడాకారులు గొప్ప ఫలితాలు రాబడుతున్నారు. మనోళ్లు దేశం గర్వపడే ప్రదర్శనలు కనబరుస్తున్నారు. బాక్సింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, ఫెన్సింగ్, టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, స్విమ్మింగ్, కబడ్డీ సహా పలు క్రీడాంశాల్లో తెలంగాణ క్రీడాకారులు దూసుకుపోతున్నారు. తెలంగాణ క్రీడాకారుల అద్వితీయ ప్రదర్శన, క్షేత్రస్థాయిలో క్రీడాభివృద్ధితో భారత క్రీడారంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని శాట్స్ చైర్మెన్ ఈడిగ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఇటీవల తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్‌గా బాధ్యతలు తీసుకున్న ఆంజనేయగౌడ్‌తో తెలంగాణలో క్రీడల అభివృద్ధి, బడ్జెట్‌లో క్రీడలకు కేటాయింపులు, తెలంగాణలో కోచింగ్ వ్యవస్థ సహా పలు అంశాలపై 'నవతెలంగాణ క్రీడాప్రతినిధి' ముచ్చటించారు. శాట్స్ చైర్మెన్‌తో ముఖాముఖి విశేషాలు..

నవతెలంగాణ-హైదరాబాద్

- క్రీడల అభివృద్ధి పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి
- గ్రామీణ క్రీడాకారులకు గొప్ప మద్దతు
- బడ్జెట్‌లో క్రీడలకు సముచిత కేటాయింపులు

శాట్స్ చైర్మెన్ ఈడిగ ఆంజనేయ గౌడ్





• రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడలకు కేటాయింపుల పట్ల మీ స్పందన?

సీఎం కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడలకు పెద్ద పీట వేశారు. గత ఏడాది బడ్జెట్‌తో పోల్చితే రూ. 53.79 కోట్లు అధికంగా నిధులు కేటాయించారు. 29 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు కలిగిన దేశంలో ఖేలో ఇండియా క్రీడలకు రూ.1000 కోట్లు కేటాయించారు. అది ఖేలో ఇండియా కాదు, కూల్చే ఇండియా. మూడు క్రీడా పాఠశాలలకు రూ.23.83 కోట్లు, స్టేడియాల ఆధునీకరణకు రూ.30 కోట్లు నిధులు కేటాయింపులు చేశారు. తెలంగాణలో క్రీడా స్వర్ణయుగం తీసుకురావడానికి బడ్జెట్‌లో భారీ ఎత్తున నిధులు ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రీడలకు రూ.5-6 కోట్లు అధికంగా కేటాయించేందుకు ఆపసోపాలు పడేవారు. ఇప్పుడు మన రాష్ట్రంలో ఏకంగా ఒకేసారి రూ.53.79 కోట్లు అధికంగా నిధులు ఇచ్చారు. క్రీడారంగం అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం.

• గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి ప్రణాళికలు?

క్షేత్రస్థాయి నుంచే క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయం. అందుకోసమే గ్రామీణ క్రీడాప్రాంగణాలను అసమాన రీతిలో ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన 12140కి పై గ్రామీణ క్రీడా ప్రాంగణాలు సిద్ధమయ్యాయి. ఓవరాల్‌గా 19 వేల క్రీడా ప్రాంగణాల ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి, గ్రామీణ క్రీడాకారులకు ఆట స్థలాలను అందించే బృహత్తర లక్ష్యంతో ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.45 కోట్లు నిధులు కేటాయించారు. గతంలో గ్రామాల్లో క్రీడలకు అనువైన ప్రదేశం ఉండేది కాదు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటు సాధారణ విషయం కాదు. ప్రభుత్వానికి గొప్ప సంకల్పం ఉన్నప్పుడే ఇది సాధ్యపడుతుంది. ప్రస్తుతం జిల్లా కేంద్రానికి ఓ స్టేడియం అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అన్ని క్రీడలకు ఈ స్టేడియాలు కేంద్రాలుగా నిలుస్తాయి. గ్రామీణ క్రీడాకారులకు ఇవి ఎంతో దన్నుగా నిలుస్తాయి. భవిష్యత్‌లో గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఇది పునాదిగా నిలుస్తుందనే నమ్మకం ఉంది.

• రాష్ట్రంలో కోచింగ్ వ్యవస్థ పటిష్టతకు తీసుకునే చర్యలు?

రాష్ట్రంలో కోచ్‌ల కొరత కొంత వరకు వాస్తవమే. అవసరమైన సందర్భాల్లో నిపుణులైన కోచ్‌లను శాట్స్ ఎప్పటికప్పుడు నియమిస్తూనే ఉంది. జిల్లా స్థాయిలో ఫిజికల్ డైరెక్టర్, పీఈటీల సేవలను సైతం సద్వినియోగం చేసుకుంటున్నాం. కోచ్‌ల అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. మంత్రుల ఉపసంఘం కోచ్‌లు, క్రీడా విధానంపై సమగ్రమైన నివేదిక ఇవ్వనుంది. ఉపసంఘం నివేదికతో కోచ్‌లతో పాటు ఇతర అన్ని సమస్యలకు పరిష్కారం లభించనుంది. తెలంగాణ క్రీడా రంగానికి రాబోయే రోజుల్లో బంగారు భవిష్యత్ ఉంటుంది.

• క్రీడాకారులకు ప్రోత్సాహకాలపై ప్రభుత్వ విధానం?

తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులను గొప్పగా గౌరవిస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు దేశంలో ఎక్కడా లేని విధంగా భారీ నగదు ప్రోత్సాహకాలు, గ్రూప్-1 ఉద్యోగాలు సహా హైదరాబాద్‌లో విలువైన ఇండ్ల స్థలాలు కల్పిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఈ ఏడాది సైతం క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాల నిమిత్తం బడ్జెట్‌లో రూ.15 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ సహాయం అందని క్రీడాకారులు ఎవరైనా ఉంటే కచ్చితంగా శాట్స్ బాధ్యత తీసుకుని భవిష్యత్‌లో ప్రోత్సాహకాలు తప్పకుండా అందేలా చేస్తుంది.

• హైదరాబాద్‌లో స్టేడియాల పట్ల నిర్లక్ష్యంపై ఏమంటారు?

తెలంగాణలో నగరాల విస్తరణకు ముందు క్రీడా వ్యవస్థ హైదరాబాద్‌లో కేంద్రీకృతమైంది. ఇప్పుడు నగరాల విస్తరణ తెలంగాణలో అన్ని జిల్లా కేంద్రాలకు వ్యాపించింది. నగరం శివారు ప్రాంతాల్లో, జిల్లా కేంద్రాల్లో నూతన స్టేడియాలు సిద్ధమయ్యాయి. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచులు ఎల్బీ స్టేడియం నుంచి ఉప్పల్ స్టేడియానికి తరలిపోయాయి. ఇతర క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలు సైతం ఇప్పుడు జిల్లా కేంద్రాల్లో మెరుగైన సదుపాయాలతో నిర్వహిస్తున్నారు. ఎల్బీ స్టేడియం ఇప్పటికీ మెరుగైన సౌకర్యాలతో ఉంది. చిన్న చిన్న లోపాలు ఏవైనా ఉంటే కచ్చితంగా సరిచేస్తాం. క్రీడాకారులకు అనువైన రీతిలో ఎల్బీ స్టేడియాన్ని తీర్చిదిద్దుతాం.

• శాట్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర పోటీలు నిర్వహిస్తారా?

దేశంలో క్రీడలకు రాష్ట్రం ఆదర్శంగా నిలిచేలా సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆ దిశగా రాష్ట్ర క్రీడా కార్యాచరణ రూపొందిస్తున్నాం. త్వరలోనే అన్ని క్రీడాంశాల్లో రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నాం. శాట్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ శిబిరాలు సైతం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నాం. త్వరలోనే దీనిపై సమగ్ర విధానం తీసుకొస్తాం.

• గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేకంగా ఏం చేస్తారు?

క్రీడలు ఆరోగ్య సమాజానికి పునాది. గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో మేటిగా నిలిపేందుకు తెలంగాణ రాష్ట్రం కృత నిశ్చయంతో ఉంది. అందుకోసం శాట్స్ యంత్రాంగం పని చేస్తుంది. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్లు అమలవుతుంది. గ్రామీణ క్రీడాకారుల్లో స్ఫూర్తి రగిల్చిందుకు ప్రపంచ విజేతలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 'మీట్ ది చాంపియన్' కార్యక్రమం నిర్వహించనున్నాం. భవిష్యత్‌లో గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నాం.

వేలంలో 409 మంది క్రికెటర్లు

ఫిబ్రవరి 13న డబ్ల్యూపీఎల్ ప్లేయర్స్ వేలం



ముంబయి : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆరంభ సీజన్ ప్లేయర్ల వేలంలో 409 మంది క్రికెటర్లు రానున్నారు. ఫిబ్రవరి 13న ముంబయిలోని జియో సెంటర్‌లో క్రికెటర్ల వేలం నిర్వహించనున్నారు. 15 దేశాల నుంచి 409 మంది మహిళా క్రికెటర్లు వేలంలో నిలువనున్నారు. వేలంలో నిలిచేందుకు 1525 మంది క్రికెటర్లు దరఖాస్తు చేసుకోగా బీసీసీఐ 246 భారత, 163 విదేశీ క్రికెటర్లను తుది జాబితాకు ఎంపిక చేసింది. ఐదు ఫ్రాంచైజీలు వేలంలో గరిష్టంగా 90 మంది క్రికెటర్లను ఎంచుకునే అవకాశం ఉంది. వేలంలో ఏడుగురు విదేశీ క్రికెటర్ల ఎంచుకునే వెసులుబాటు ఇవ్వగా, అందులో ఒకరు అసోసియేట్ జట్టు వారై ఉండాలి. ప్రతి ఫ్రాంచైజీ రూ.12 కోట్లు కలిగి ఉంటుంది. రూ.50 లక్షల కనీస ధర జాబితాలో 14 విదేశీ, 10 భారత సహా 24 క్రికెటర్లు చోటుచేసుకున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతీ మంధాన, దీప్తి శర్మ, రేణుక సింగ్, జెమీమా రొడ్రిగస్, షెఫాలీ వర్మ, పూజ వస్త్రాకర్, రిచా ఘోష్, స్నేహ్ రానా, మేఘన సింగ్‌లు రూ.50 లక్షల కనీస ధర జాబితాలో ఉన్నారు. గార్డ్‌నర్, ఎలీసే పెర్రీ, మెగ్ లానింగ్, అలీసా హీలే, జెస్ జొనాసెన్, డార్సీ బ్రౌన్, సోఫీ, సీవర్, డానీ వ్యాట్, సీవర్ బ్రంట్, సోఫీ డెవిన్, సినాలో, డాటిన్, ఫిరిలు సైతం రూ.50 లక్షల కనీస ధర జాబితాలో నిలిచారు. మహిళా క్రికెటర్ల వేలం ప్రక్రియం ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2.30 గంటలకు ఆరంభం కానుంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, అదానీ గ్రూప్, కాప్రి గ్లోబల్‌లు జట్లను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఐదు ఫ్రాంచైజీల వేలంతో బీసీసీఐ రూ.4669.99 కోట్లు ఆర్జించింది. ఆరంభ మహిళల ప్రీమియర్ లీగ్ మార్చి 4-26 వరకు జరుగనుంది. లీగ్‌లో మొత్తం 22 మ్యాచులను ముంబయిలోని బ్రబౌర్న్ స్టేడియం, డివై పాటిల్ స్టేడియంలో నిర్వహించనున్నారు.

మనోళ్లు ఐదుగురు :

మహిళల ప్రీమియర్ లీగ్ ప్లేయర్స్ వేలంలో తెలంగాణ క్రికెటర్లు ఐదుగురు చోటు దక్కించుకున్నారు. ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్ స్టార్స్ గొంగడి త్రిష, యశశ్రీ సహా మమత, ప్రణవి, కోడూరి ఇషితలు వేలంలో నిలిచారు. ఐదుగురు క్రికెటర్లూ రూ.10 లక్షల కనీస ధర జాబితాలో ఉన్నారు.

ముగ్గురు స్పిన్నర్ల ఆలోచన!

నాగ్‌పూర్ టెస్టుపై కెఎల్ రాహుల్



నాగ్‌పూర్ : ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భారత్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే ఆలోచన, ఆసక్తి ఉన్నాయని టీమ్ ఇండియా వైస్ కెప్టెన్ కెఎల్ రాహుల్ అన్నాడు. ఫిబ్రవరి 9న తొలి టెస్టు ఆరంభానికి ముందు కెఎల్ రాహుల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. 'తొలి టెస్టుకు పిచ్ ఎలా ఉంటుందో ఇంకా తెలియదు. మ్యాచ్‌కు ముందు రోజు మాత్రమే ఓ అంచనాకు రాగలం. ప్రస్తుతానికి భారత్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే ఆలోచన ఉంది. స్పిన్ ట్రాక్‌పైనా రివర్స్ స్వింగ్ ప్రభావంపై అప్రమత్తంగానే ఉన్నాం. నాణ్యమైన పేసర్లు రివర్స్ స్వింగ్ ఆయుధంతో దెబ్బకొట్టగలరు. ఆసీస్‌కు నాణ్యమైన పేసర్లున్నారు. అగ్రజట్లతో ఆడినప్పుడు ఎదురయ్యే సవాల్‌ను ఆస్వాదిస్తాం. ఇక తుది జట్టు కూర్పులో 15 మందిని తీసుకోలేం. మ్యాచ్ విన్నర్లనే జట్టులోకి ఎంపిక చేస్తారు. పరిస్థితులు, ప్రత్యర్థి, వేదిక ఆధారంగా తుది 11 మంది ఎంచుకోవాల్సి ఉంటుంది' అని కెఎల్ రాహుల్ అన్నాడు.

ఫెన్సర్ లోకేశ్ స్వర్ణ జోరు

స్విమ్మర్ వ్రితికి సైతం పసిడి



హైదరాబాద్ : ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ క్రీడాకారులు జోరు చూపిస్తున్నారు. ఫెన్సింగ్‌లో వి. లోకేశ్, స్విమ్మింగ్‌లో వ్రితి అగర్వాల్ బంగారు పతకాలు సాధించారు. మెన్స్ ఫెన్సింగ్ ఎప్పీ ఈవెంట్‌లో లోకేశ్ ప్రత్యర్థులను చిత్తు చేశాడు. ఫైనల్లో పశ్చిమ బెంగాల్ ఫెన్సర్ లైశ్రామ్ (సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు, ఆర్మీ)పై 14-15తో సాధికారిక విజయం నమోదు చేశాడు. లైశ్రామ్, నీర్ (హర్యానా), కానెసింగ్ (మణిపూర్) వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు. మహిళల 800 మీటర్ల ఫ్రీ స్టయిల్ స్విమ్మింగ్‌లో వ్రితి అగర్వాల్ మెరిసింది. 9.35.61 సెకండ్ల టైమింగ్‌తో పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల రోయింగ్ స్కల్ ఈవెంట్‌లో హేమలత ఫైనల్లోకి ప్రవేశించి పతకం ఖాయం చేసుకుంది. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ఐదు స్వర్ణాలు, మూడు రతజాలు, ఆరు కాంస్య పతకాలతో 11వ స్థానంలో కొన సాగుతుంది.బంగారు పతకం సాధించిన వి. లోకేశ్‌ను తెలంగాణ ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి సందీప్ కుమార్ అభినందించారు.

నవచిత్రం

శివరాత్రి స్పెషల్ కానుకగా విడుదల


కిరణ్ అబ్బవరం, సాయిధరమ్ తేజ్

యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం తాజాగా జీఏ2 బ్యానర్‌లో నటిస్తున్న చిత్రం 'వినరో భాగ్యము విష్ణు కథ'. ఈ సినిమా శివరాత్రి స్పెషల్ కానుకగా ఈనెల 17న విడుదల కానుంది. మంగళవారం మేకర్స్ ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో హీరో సాయి ధరమ్ తేజ్ ట్రైలర్‌ను లాంచ్ చేసి, టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'దర్శన (కాశ్మీర పరదేశి) అనే తెలియని అమ్మాయి నుండి వచ్చిన ఫోన్ కాల్ ద్వారా విష్ణు (కిరణ్ అబ్బవరం) విధి మార్చబడింది. అప్పుడు ఆమె అతనిని ఎలా చేరుకుందో, మురళీ శర్మ పోషించిన మరొక పాత్రను నెంబర్ నైబరింగ్ ద్వారా వివరిస్తుంది. ఈ ముక్కోణపు ప్రేమకథలో ప్రేమ, ఎంటర్టైన్మెంట్ మంచి ఆసక్తికరంగా ఉన్నాయి. అదేవిధంగా, విష్ణు తన పొరుగువారితో కనెక్ట్ అయినప్పుడు, అతని జీవితం అస్తవ్యస్తంగా మారుతుంది. ప్రశాంతంగా కంపోజ్‌గా ఉండే విష్ణు లైఫ్ చాలా ఇబ్బందుల్లో పడుతుంది. ఈ ట్రైలర్‌కి బాక్గ్రౌండ్ స్కోర్ తోడై తదుపరి స్థాయికి తీసుకువెళ్లింది. ట్రైలర్‌లోని కొత్త, ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని క్రియేటర్స్ నమ్మకంగా ఉన్నారు. కిరణ్ అబ్బవరం యాక్షన్, రొమాన్స్, కామెడీ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. పండుగకు ఇది సరైన ఎంటర్‌టైనర్ అని చెప్పొచ్చు. జీఏ2 పిక్చర్స్ ఎప్పుడూ విభిన్నమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తుంటాయి. ప్రస్తుతం విష్ణు, అతని కథ గురించి మరింత తెలుసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఉన్నారు. ప్రేక్షకులు, ట్రేడ్ సర్కిల్స్‌లో ఈనెలలో విడుదల కాబోయే అన్ని చిత్రాల కంటే ఎక్కువ ఆదరణ పొందింది' అని చిత్ర బృందం తెలిపింది.

నేడు మహిళలకు ఉచిత ప్రదర్శన



టీనా శిల్పరాజ్, సుహాస్, సుమ

సుహాస్ నటించిన తాజా చిత్రం 'రైటర్ పద్మభూషణ్'. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో టీనా శిల్పరాజ్ కథానాయిక. ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్స్ పై అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈ చిత్రాన్ని జీ.మనోహర్ సమర్పించారు. ఈనెల 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తాజాగా చిత్ర యూనిట్ 'ది స్వీట్ సర్‌ప్రైజ్ రివీల్' అనే కాన్సెప్ట్‌తో ప్రెస్‌మీట్‌ని నిర్వహించింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన యాంకర్ సుమ మాట్లాడుతూ,'ఇంత మంచి కథని తీసుకొచ్చిన శరత్, అనురాగ్, చంద్రుకి, దర్శకుడు ప్రశాంత్‌కి అభినందనలు. సినిమా చాలా బావుంది. దర్శకుడు ప్రశాంత్‌కి అభినందనలు. నేడు (బుధవారం) ఈ సినిమాని మహిళల కోసమని ఒక గిఫ్ట్‌లా ఉచితంగా చూపించబోతున్నారు. ఎవరి కోసం సినిమాని చేశారో వారికి సినిమా చేరాలనే ఉద్దేశంతో ఈ గొప్ప నిర్ణయాన్ని నిర్మాతలు తీసుకున్నారు' అని తెలిపారు.

'బుధవారం మహిళలందరూ విచ్చేసి మా సినిమా చూసి, మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అని హీరో సుహాస్ చెప్పారు.

నిర్మాత అనురాగ్ మాట్లాడుతూ, 'అబ్బాయిలందరూ వారి మదర్, సిస్టర్ వాళ్ళ సర్కిల్‌లో ఉన్న అందరికీ ఇది చెప్పి థియేటర్స్‌కి తీసుకురావాలని రిక్వెస్ట్ చేస్తున్నాం' అని అన్నారు.

అలరించే భిన్నక్రైమ్ థ్రిల్లర్


ఆది సాయికుమార్

హీరో ఆది సాయికుమార్ క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ (సియస్ఐ) ఆఫీసర్‌గా క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'సీఎస్ఐ సనాతన్'. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో చిత్రం పై అంచనాలు బాగా పెరిగాయి. విక్రమ్ అనే ప్రముఖ యువ పారిశ్రామికవేత్త హత్య కేసును ఛేదించేందుకు రంగంలోకి దిగిన క్రైమ్ సీన్ ఆఫీసర్‌గా ఆది సాయికుమార్ ఇంటెన్స్ పర్మార్మెన్స్‌తో, గ్రిప్పింగ్ సన్నివేశాలు ఉండనున్నాయి. ఉత్కంఠభరితంగా సాగనున్న ఈ చిత్రానికి శివశంకర్ దేవ్ దర్శకత్వం వహించగా, చాగంటి ప్రొడక్షన్ బ్యానర్‌లో ఈ సినిమా నిర్మితమైంది. మార్చి 10న థియేటర్లలో విడుదలవనున్న ఈ సినిమా విజయంపై నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు.

ఆదిసాయికుమార్, మిషా నారంగ్, ఆలీ రెజా, నందిని రాయ్, తాకర్ పొన్నప్ప, మధు సూదన్, వాసంతి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జి. శేఖర్, మ్యూజిక్: అనీష్ సోలోమాన్, నిర్మాత: అజయ్ శ్రీనివాస్.

కవలలు హీరోలుగా సినిమా ప్రారంభం


రామకృష్ణ, హరికృష్ణ

కవలలు హీరోలుగా ఓ కొత్త సినిమా రాబోతోంది. టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ ప్రారంభోత్సవం సందర్భంగా తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ చిత్రానికి శ్రీకారం చుట్టారు.

నిజ జీవితంలోని కవలలు రామకృష్ణ, హరికృష్ణ హీరోలుగా నటిస్తున్న చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ,'టాలీవుడ్‌లో మాకంటూ ఓ స్థానం ఏర్పచుకునేందుకు ఈ సంస్థను ప్రారంభించాం. మా పిల్లలు రామకృష్ణ, హరికృష్ణ ఇద్దరినీ ఈ సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాం. ఆదరించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా కోసం మాస్టర్ మాన్ బద్రీ సపోర్ట్ ఎంతో ఉంది' అని తెలిపారు. ముఖ్య అతిథి స్టంట్ మాన్ బద్రీ మాట్లాడుతూ, 'నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు కొడుకులు నటులుగా ఇండస్ట్రీలో తమకంటూ ఓ స్థానం సంపాదించుకోవాలి' అని అన్నారు. 'ఈ సినిమా ద్వారా మేం హీరోలుగా పరిచయం అవుతున్నాం. చిన్నప్పట్నుంచి నటులం కావాలనే డ్రీమ్ ఉండేది. అది ఇప్పుడు నెరవేరుతోంది. ప్రేక్షకులను మెప్పించేలా మేం నటిస్తాం' అని హీరోలు రామకృష్ణ, హరికృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సంస్థకు సంబంధించిన మెమోంటోలు అందజేసి సత్కరించారు.

దేశం కోసం..


రవీంద్ర గోపాల

రవీంద్ర గోపాల హీరోగా, ఆయన దర్శకత్వంలోనే రూపొందిన చిత్రం 'దేశం కోసం'. ఈ సినిమా నెల 10న విడుదలకి సిద్ధంగా ఉంది. ఈ సినిమాలో రవీంద్రగోపాల ఏకంగా 14 మంది స్వాతంత్ర్య సమర యోధుల పాత్రలు పోషించారు. ఫిలిం ఛాంబర్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హీరో, దర్శకుడు రవీంద్రగోపాల్ మాట్లాడుతూ,'ఇప్పుడున్న జనరేషన్‌కి ఆజాద్ చంద్రశేఖర్‌గా మా బాబుని ఈ చిత్రంలో పరిచయం చేశాను. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు చూసి ఉంటారు. కానీ ఈ చిత్రం చూసి చెప్పండి ఎలా ఉంది అనేది. నా సినిమా నాకు బాగానే ఉంటుంది. కానీ మీరందరూ చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు. ఈ చిత్రం మంచి హిట్ అవ్వాలని డిస్ట్రిబ్యూటర్ శంకర్ కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బావుంది. ఈ టైటిల్ మా గురువు దాసరి కోసం నేను రిజిస్టర్ చేయించిన టైటిల్. కానీ మన రవీంద్ర ఈ టైటిల్ కావాలని అడిగితే, ఇచ్చేశాను' అని చెప్పారు.

ఘనంగా ఐపీఎల్ ప్రీ రిలీజ్ వేడుక


విశ్వ కార్తికేయ, అవంతిక, నితిన్‌నాష్

విశ్వ కార్తికేయ, శరణ్, అవంతిక, అర్చన గౌతమ్ హీరో, హీరోయిన్లుగా తెరకెక్కిన చిత్రం 'ఐపీఎల్'. బీరం వరలక్ష్మి సమర్పణలో అంకిత మీడియా హౌస్ బ్యానర్ పై సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహించగా, బీరం శ్రీనివాస్ నిర్మించారు. ఈ సినిమా ఈనెల 10న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్ గార్డెన్స్‌లో చిత్ర బృందం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత బీరం శ్రీనివాస్ మాట్లాడుతూ, 'మా సినిమాలో నటించిన నటీనటులు, టెక్నీషియన్స్ సహకారంతో సినిమా బాగా వచ్చింది. ఈనెల 10న మా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం' అని తెలిపారు.'ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రిలీజ్‌కి వచ్చాం. మాకు నిర్మాత డిఎస్‌రావు మొదట్నుంచీ మంచి సపోర్ట్ చేశారు. అందరి సహకారంతో సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది. సినిమా ఫలితంపై అందరం ఎంతో నమ్మకంగా ఉన్నాం' అని దర్శకుడు సురేష్ లంకలపల్లి అన్నారు. హీరో నితిన్ నాష్ మాట్లాడుతూ,'క్రికెట్‌లో ఉండే ఒక మంచి టీమ్ మాదిరిగానే మా టీమ్ కూడా. అందరూ సొంత సినిమాలా భావించి చేశారు' అని చెప్పారు. 'ఒక మూవీ పూర్తి చేయడం ఒక టాస్క్ అయితే దాన్ని 200 థియేటర్స్‌లో రిలీజ్ చేయటం మామూలు విషయం కాదు. ఈ సినిమాలోని పాటలు ఇప్పటికే పెద్ద హిట్ కావడానికి కారణం మ్యూజిక్ డైరెక్టర్ వేంగి. క్రికెట్, తీవ్రవాదాన్ని మిక్స్ చేసి దర్శకుడు సురేష్ బాగా తెరకెక్కించారు' అని మరో హీరో విశ్వ కార్తికేయ అన్నారు. హీరోయిన్ అవంతిక మాట్లాడుతూ, 'ఇలాంటి ఓ మంచి సినిమాలో నటించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయంతో నాకు మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

తెలుగులోనూ హెబ్బులి విజయం ఖాయం


సుబ్రమణ్యం, సి.కళ్యాణ్, బాపిరాజు

సిఎమ్‌బి ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎం. మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం 'హెబ్బులి'. ఎస్.కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కిచ్చసుదీప్, అమలాపాల్ నటించిన ఈ చిత్రం కన్నడలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అలాగే బాక్సాఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.

ప్రస్తుతం ఈ చిత్రం తెలుగులో డబ్బింగ్, సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా చిత్ర ఆడియోని నిర్మాతలు ఫిలిమ్ ఛాంబర్‌లో ఘనంగా విడుల చేశారు. చిత్ర ట్రైలర్‌ను నిర్మాత సి.కళ్యాణ్ లాంచ్ చేయగా, మొదటి పాటను ప్రసన్న కుమార్ రిలీజ్ చేశారు. అలాగే మరో నిర్మాత తుమ్మలపల్లి సత్యనారాయణ రెండవ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో నిర్మాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,'కన్నడలో ఈ సినిమా సూపర్ కలెక్షన్లు సాధించింది. దీంతో నేను మంచి ఫ్యాన్సీ రేటు ఇచ్చి కొన్నాను' అని తెలిపారు. 'ఈ సినిమా 'విక్రాంత్ రోణా' కంటే పెద్ద హిట్ కావాలి. ఈనెల 25న రెండు రాష్ట్రాలలో విడుదల చేస్తున్నాం' అని పంపిణీదారుడు బాపిరాజు అన్నారు. వి.రవిచంద్రన్, పి. రవిశంకర్, కబీర్ దుహన్ సింగ్, రవి కిషన్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగిటివ్ రోల్స్‌లో కనిపిస్తారు. ఎ.కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించగా, సౌండ్‌ట్రాక్, ఫిల్మ్ స్కోర్‌ను అర్జున్ జన్య స్వరపరిచారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886